


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :145 గురువారం , సెప్టెంబర్ 11, 2025, పేజీలు -20 వెల :5/-






## ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన

-రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్

-సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్

2

## నేపాల్‌లో చిక్కుకున్న భారత పర్యాటకులు

**పర్యాటకులను కూడా వదలని ఆందోళనకారులు**

నేపాల్‌లో జెన్-జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేటు- ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. పోఖారా ప్రాంతంలో ఉన్న హోటల్ పైనా వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తోన్న 2లో

## నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ

**తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి నేపాల్‌లో అల్లర్లు, రాజకీయ అస్థిరత నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం అక్కడి పౌరులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

## అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం

♦మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్ ♦రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ ♦లంగర్‌హౌజ్‌లో గాందీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం ♦రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ ♦రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సిఎం రేవంత్ 2



## టీజీఎస్‌ఆర్టీసీ వినూత్న సేవా కార్యక్రమం

**యాత్రాదానం పోస్టర్ ని ఆవిష్కరించిన - మంత్రి పొన్నం**



(తెలంగాణ పత్రిక) ప్రతినిధి రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలకు అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పింది . తాజాగా సరికొత్త సేవా కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. సామా జిక బాధ్యతలో భాగంగా యాత్రాదానం అనే వినూత్న కార్యక్రమం చేపట్టింది . వ్యక్తుల పుట్టినరోజులు, వివాహవార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాలు , తదితరప్రత్యేకమైన - మిగతా2లో

## చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి





## ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

**మోడీ, అమిత్ షాలపై ఖర్గే విమర్శలు**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి

భారత రాజ్యాంగాన్ని గానీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దే శం మోడీ, అమిత్‌షా లకు లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ , కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఖర్గే గుజరాత్ లోని జునాగఢ్ కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..'ప్రతిపక్షాల- మిగతా2లో

## జూబ్లీహిల్స్ నుంచే బిఆర్‌ఎస్ జైత్రయాత్ర




**జమీక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి : అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. - మిగతా2లో

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం నివాళి అర్పించిన బిఆర్‌ఎస్ నేత కెటిఆర్

-2లో

## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము



## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలుముమ్మరం

**అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి : ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై → 2లో

## పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి

**అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం**

**గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి :సుప్రీంకోర్టు బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెట్టే అంశాన్ని విచారిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలను



ప్రస్తావించింది. బుధవారం సుప్రీంకోర్టులో ఏప్రిల్ 12న ఇచ్చిన ఉత్తర్వులపై విచారణ జరిగింది. రాష్ట్రాలు రూపొందించి బిల్లును క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను ఇచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు భారత రాజ్యాంగాన్ని ప్రస్తావిస్తూ.. - మిగతా2లో

## నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు

**సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి : నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. 2లో

## మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు



**భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: సీతక్క**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి : మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇందుకు అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి సీతక్క అన్నారు. మరింత ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం - మిగతా2లో

## మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

**భారత్‌తో సుంకాలపై చర్చిస్తామని సూచన**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి : సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు- వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. ఆయన మళ్లీ భారత్‌కు చేరువ కావాలని తపిస్తున్నారు. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు.- మిగతా2లో

## ఎన్నికలయ్యే వరకు నో రెస్ట్..



**డీఎంకే జిల్లా నేతలకు స్టాలిన్ దిశా నిర్దేశం**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి :అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యేవరకూ 'విశ్రాంతి' అనే మాట మరిచి, పార్టీ కోసం ముమ్మరంగా ప్రచారం చేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కార్యదర్శులకు డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన పిలుపునిచ్చారు. మంగళవారం క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కార్యదర్శులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ.. పదేళ్ల అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో పాతాళానికి చేరుకున్న ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో ద్రావిడ తరహా డీఎంకే ప్రభుత్వం విజయం సాధించిందని,-2లో

## అవినీతి సొమ్మును కక్కిస్తాం

**-రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు**

**-మీడియాతో మంత్రి కోమటిరెడ్డి**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి :కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి సొమ్మను రాబడతామని అన్నారు. - మిగతా2లో



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ

-మొదటిపేజీ తరువాయి : నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు, వారి కుటుంబ సభ్యులకు సహాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతానికి, ఏ తెలంగాణ పౌరుడికి గానీ గాయాలు లేదా అదృశ్యమైనట్లు ఎలాంటి నివేదికలు అందలేదు.అయినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ, అలాగే కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ, అక్కడ ఉన్న తమ పౌరుల భద్రతను, అలాగే వారిని సురక్షితంగా వెనక్కి రప్పించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.సహాయం కోసం తెలంగాణ పౌరులు ఈ క్రింది అధికారులను సంప్రదించవచ్చునిసూచించింది. ప్రైవేట్ సెక్రటరీ, రెసిడెంట్ కమిషనర్ లైజన్ హెడ్ వందన. ఫోన్: 91 9871999044. లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ ఫోన్: 91 9643723157. పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సిహెచ్. చక్రవర్తి.. ఫోన్: 91 9949351270. పౌరులందరూ అధికారిక ప్రకటనలను మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని సమాచారాన్ని నమ్మవద్దని, ఇతరులకు పంపవద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తన ప్రజల భద్రత, సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సందర్భంగా పేర్కొంది.

## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

-మొదటిపేజీ తరువాయి : ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ఈనెల 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు- చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు- తెలుస్తోంది.

## నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు

-మొదటిపేజీ తరువాయి :బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్ ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

## మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు

-మొదటిపేజీ తరువాయి :గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు. మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు- తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు. అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా మార్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు ఉంటాయని అన్నారు.

## అవినీతి సొమ్మును కక్కిస్తాం

-మొదటిపేజీ తరువాయి : బిఆర్ఎస్ నేతలు అవినీతిలో రాజ్యమేలారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేసింని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ- రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ - 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు- ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

-మొదటిపేజీ తరువాయి : ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు- వెల్లడించారు. రష్యా నుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీ-వల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీ-లు నిర్వహించారు. ఈ భేటీ- అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకున్నట్లు- ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు.

## ఎన్నికలయ్యే వరకు నో రెస్ట్

-మొదటిపేజీ తరువాయి : నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 11.19 శాతానికి పెరిగిందని, రాష్ట్రాన్ని పారిశ్రామికపరంగా అభివృద్ధి చేసే దిశగా ఇటీవల తాను జరిపిన జర్మనీ, ఇంగ్లండ్ దేశాల పర్యటలో భారీగా పారిశ్రామిక పెట్టుబడులను సమీకరించానని చెప్పారు. విదేశీ పర్యటనలో రూ.15,516 కోట్ల పెట్టుబడులు సమీకరించడంతో పర్యటన 'సూపర్ హిట్' అయ్యిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ట్రిలియన్ డాలర్లకు పెంచాలన్న లక్ష్యాన్ని త్వరగా చేరుకోవాలంటే పెట్టుబడుల సమీకరణ, విదేశీ పర్యటనలు చాలవని?, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగానే జూలై 3న 'ఏకతాటిపై తమిళనాడు' అనే ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

-మొదటిపేజీ తరువాయి : ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

## టీజీఎస్ఆర్టీసీ వినూత్న సేవా కార్యక్రమం

-మొదటిపేజీ తరువాయి : వ్యక్తుల పుట్టినరోజులు,వివాహ వార్షికోత్సవాలు,పండుగలు,ఇతర శుభకార్యాలు,తదితర ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు,నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు,నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు,పర్యాటక ప్రాంతాలకు,విహారయాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.తాజాగా ఈ యాత్రాదానం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆవిష్కరించాడు.ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తో ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ యాత్రదానం కార్యక్రమ నిర్వహణ పేరుతో ప్రత్యేక నిధిని సంస్థ ఏర్పాటు చేసింది.ఎవరైతే ఇలాంటివి చేయాలనుకుంటారో వారు,తగిన మొత్తాన్ని టీ జి ఎస్ ఆర్ టి సి సంస్థకు విరాళంగా అందజేస్తే,వారికి టీజీఎస్ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తుంది.దీనికోసం టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక టూర్ ప్యాకేజీలను కూడా రూపొందించింది.ఈ ప్యాకేజీలో రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు,పర్యాటక స్థలాలను కవర్ చేయనున్నారు.ఇందులో భాగంగా దాతలు చెల్లించే విరాళం మేరకు,కిలోమీటర్ల ఆధారంగా ఏసీ, సూపర్ లగ్జరీ,డీలక్స్,ఎక్స్ ప్రెస్ బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుంది.ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే,టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.దీనికోసం దాతలు సమీపంలో ఉన్న ఆర్టీసీ డిపో అధికారులను సంప్రదించాలి. అనంతరం యాత్రాదానం కింద బస్సులను బుకింగ్ చేసుకోవాలి. ఇతర సమాచారం కోసం ఆర్టీసీ హెల్ప్ లైన్ నంబర్లు 040 69440000 / 040 23450033 కాల్ చేసి టూర్ ప్యాకేజీల వివరాలను తెలుసుకోవచ్చు.

## ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

-మొదటిపేజీ తరువాయి : ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యం ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడడటమే. ప్రజాస్వామ్యంలో పోరాడటం సర్వసాధారణమే. కానీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే మా లక్ష్యం. మహాత్మాగాంధీ, సర్దార్‌వల్లభాయిపటేల్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించిన భూమి ఇది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన ఈ ఇద్దరు మనకు అత్యంత గౌరవనీయులు. వారివల్లే దేశం ఐక్యం ఉంది. కానీ మరో ఇద్దరు వ్యక్తులు మోడీ, అమిత్‌షా మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కానీ కోరుకోవడం లేదు' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నిలపై ఆయన స్పందించారు. 'మాకు మెజారిటీ- లేదు. అయినప్పటికీ మాకు ఉన్నన్ని ఓట్లు- వచ్చాయి' అని ఖర్గే అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని, దీన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు.

## ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన

-మొదటిపేజీ తరువాయి :హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు- మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న భారత పర్యాటకులు

-మొదటిపేజీ తరువాయి :నేపాల్‌లో జెన్-జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేటు- ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్ పైనా వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తోన్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ తనకు సహాయం చేయాలంటూ భారత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దానికి సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఉపాసన గిల్ వాలీబాల్ లీగ్ కోసం నేపాల్ వచ్చారు. నిరసనలతో పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్దపెద్ద కర్రలతో నా వెనకే దూసుకొచ్చారని గిల్ వాపోయారు. వారినుంచి ఎలాగోలా ప్రాణాలు కాపాడుకున్న ఆమె.. సహాయం కోసం భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవని, రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తున్నాయని వెల్లడించారు. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ తగలబెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. అక్కడ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వారంతా తమ పర్యటనను అర్ధంతరంగా ముగించుకొన్నారు. ఇదిలాఉంటే.. చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని అధ్యక్షుడు, ఆర్మీ నిరసనకారులను కోరింది. ప్రస్తుతం అక్కడ ఆర్మీ కర్ఫ్యూ ప్రకటించింది. నేపాల్ వెంబడి ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో భారత్ భద్రతను కట్టుదిట్టం చేసింది.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

-మొదటిపేజీ తరువాయి :తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెను కేటీ-ఆర్ స్మరించుకున్నారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందని కేటీ-ఆర్ తెలిపారు. బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు తెలిపారు.

## జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

-మొదటిపేజీ తరువాయి :ఓటు-కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టు-గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు- ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు- వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

## పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి

-మొదటిపేజీ తరువాయి :ప్రజా ప్రాముఖ్యత లేదా ఏ విధంగానైనా ప్రజల్ని ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరే హక్కును నిర్వచించింది. 'మన రాజ్యాంగం పట్ల మేమే గర్విస్తున్నాము' అని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మన పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో చూడండి, నేపాల్ పరిస్థితిని చూశామని సీజేఐ అన్నారు. నేపాల్‌లో జెన్ జెడ్ యువత చేస్తు హింసాత్మక ఆందోళనల్ని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బంగ్లాదేశ్ కూడా ఇలాంటివే జరిగాయని జస్టిస్ విక్రమ్ నాథ్ జోక్యం చేసుకున్నారు. గతేడాది బంగ్లాదేశ్‌లో హింసాత్మక అల్లర్ల కారణంగా, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. ఒక నెలకు పైగా బిల్లులను రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్లను సమర్థిస్తూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించిన తర్వాత సుప్రీంకోర్టు నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుల్లో 90 శాతం ఒక నెలలోపే గవర్నర్లు క్లియర్ చేస్తారని తుషార్ మెహతా కోర్టుకు వెల్లడించారు. 1970 నుంచి 2025 వరకు 20 బిల్లులు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయని కోర్టుకు తెలియజేశారు. అయితే, ఈ గణాంకాలను తాము పట్టించుకోమని న్యాయమూర్తులు అన్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 7 బిల్లులను రిజర్వ్ చేయడంతో డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశిరచడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు.

## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలుముమ్మరం

-మొదటిపేజీ తరువాయి : ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు-, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి ,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మహిళ చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-పటాన్చెరులో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

గడిలపై గళమెత్తి, తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి



పూలమాలవేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి నామకరణం చేశారని గుర్తు చేశారు. వారి వారసులకు సైతం సముచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనుల అనంతరం పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై అతి త్వరలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, శంకర్, రజక సంఘం అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చారు.. ఐదు లక్షలు అందించారు

**-పటాన్చెరు సత్యసాయి సేవా సమితికి అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్**

**-సత్య సాయి సేవా సమితి సేవలు అభినందనీయం**

**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

శ్రీ సత్య సాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధికి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని.. నవంబర్లో జరగనున్న సత్య సాయిబాబా గురుపూర్ణిమ ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని నియోజకవర్గము నుండి 3000 మంది భక్తులు తరలి వెళ్తున్నారని.. ఇందుకోసం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



తెలిపారు. బుధవారం పటాన్చెరు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల సత్య సాయి బాబా మందిరంలో గురు పూర్ణిమ పురస్కరించుకొని వంద రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అట్టడగు వర్గాల అభివృద్ధికి సత్య సాయి బాబా చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందాయని తెలిపారు. పటాన్చెరులో సత్యసాయి బాబా మందిరం నిర్మాణానికి సైతం గతంలో తాను సంపూర్ణ సహకారం అందించినట్టు గుర్తు చేశారు. సత్య సాయి బాబా సేవ సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోనూ గతంలో ప్రజలకు ప్రత్యేక నీటి ట్యాంకులు నిర్మించి మంచినీటిని అందించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో సత్య సాయిబాబా మందిరాలు నిర్మాణాలకు భూమిని సైతం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సత్యసాయి బాబా సేవాసమితి బాధ్యులు రామి రెడ్డి, వెంకటేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

ముధోల్,10సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని పలువురు వక్తలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో నాయకులు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి



నిదర్శనమన్నారు.ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షులు రోళ్ళ రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న,మాజీ ఎంపీటిసి దేవోజీ భూమేష్ , మాజీ సర్పంచ్ బోయిడి అనిల్, నాయకులు తాటివార్ రమేష్, సతీష్ రెడ్డి,సపటోల్ల పోతన్న, మోహన్ యాదవ్,జీవన్, బత్తినోళ్ళ సాయి, మైత్రి సాయినాథ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరేష్ దర్బార్, రజక సంఘం సభ్యులు మహేష్,నరేష్ ,బాలు,రాము,భోజన్నభీమేష్ ,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు

కొడిమ్యాల, సెప్టెంబర్ 10: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం తిరుమలపూర్ గ్రామ పంచాయతీ వద్ద సోమవారం గ్రామ ప్రజలు మరియు రజకుల సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు చాకలి ఐలమ్మ జీవితం, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ, "తెలంగాణలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక చాకలి ఐలమ్మ. భూమికోసం, భుక్తికోసం, వేట్టిచాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం," అని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించినదిగా వారు గుర్తుచేశారు. ఆమె



తిరుగుబాటు ప్రజా వ్యతిరేక పాలనపై ప్రహారంగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, ఎం.పి.ఓ., కేడి సీసీ వైస్ చైర్మన్ సురేష్ రావు, మాజీ ఎంపీటీసీ మల్లేశ్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ నాగెల్లి నర్సయ్య, వార్డు మెంబర్



వెంకటేష్, వోడ్నాల సాయి హనుమాన్ కమిటీ అధ్యక్షుడు మల్యాల మల్లేశం, కో-ఆప్షన్ సభ్యుడు అంజయ్య, గ్రామ పెద్దలు ధర్మపురి ఒడ్నాల మల్లేశం, శ్రీను గౌడ్, మల్యాల శ్రీను, ఎడమలపెల్లి కిట్టు తదితరులు పాల్గొన్నారు.రజక కుల సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

# నిమజ్జనం కారణం వల్ల ఉపాధ్యాయులకు సన్మానం

**-సీనియర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ అఫ్సర్ పాషా**

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్ట్ సెప్టెంబర్ 10

జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సయ్యద్ అఫ్సర్ పాషా ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుల్లో, క్రీడలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిస్తున్నారని పాఠశాలకు మంచి పేరు తెస్తున్నరని అయన అభినందించారు. ఇది



పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కృషివల్లే సాధ్యమైందని తెలిపారు విద్యార్థులకు మంచి నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నందుకు ఉపాధ్యాయలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ బషీర్.



బొట్ల నితిన్ కుమార్. జి. రామ్ చందర్ . మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచితులకు మీ వ్యక్తిగత వివరాలు ఇవ్వకండి

**-వాంకిడి ఎస్ఐ దుర్గం.మహేందర్**

వాంకిడి ,సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):-



అపరిచితులకు మీ వ్యక్తిగత వివరాలు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని వాంకిడి ఎస్సై దుర్గం మహేందర్ తెలిపారు. మీ బ్యాంక్ ఖాతాల,పాన్, ఆధార్ కార్డు, ఏటీఎం వంటి వివరాలను వాటికి సంబంధించిన నకలు జిరాక్స్ పత్రాలను కూడా ఇవ్వకూడదని ప్రజలకు సూచించారు. ఇలా చేయడం వల్ల మీ బ్యాంకు లోని నగదు చోరికి గురయ్యే అవకాశం ఉందని మీ భూమికి సంబంధించిన నకిలీ పత్రాలను సృష్టించి ఇబ్బంది పెట్టే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. మీ వ్యక్తిగత వివరాలు ఎవరైనా అడిగితే వెంటనే 100 కు కాల్ చేయాలని, మీ సురక్షనే మా ధ్యేయమని,మండల పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని ఎస్సై దుర్గం మహేందర్ తెలిపారు.

## సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడికి సత్కారం



కూకట్పల్లి సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడాకారుడు కూరపాటి లక్ష్మినారాయణను అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటైన అర్బన్ అథెటిక్స్ గేమ్స్ లో భాగంగా కోట స్కూల్స్, కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ, ఖో ఖో క్రీడాకారులను మరింత ప్రోత్సహించి వారిని రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించేలా తనవంతు కృషి చేస్తానని చెప్పారు. తనను ఆదరించి ఇంత అభిమానం చూపించిన ప్రతిఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అర్బన్ ఎస్.జీ.ఎఫ్ కార్యదర్శి అంతటి శంకరయ్యతోపాటు పలువురు ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు ఈ సందర్భంగా కూరపాటి లక్ష్మీనారాయణను అభినందించారు.

## ఏఎస్పీని కలిసిన సోషల్ వర్కర్ సభ్యులు

ముధోల్,10సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ సోషల్ వర్కర్ అబ్దుల్ రౌఫ్,సభ్యులు బుధవారం భైంసా పట్టణంలోని ఏఎస్పి కార్యాలయంలో ఏఎస్పీ అవినాష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల గణేష్ నిమజ్జనం, ఈద్ మిలాన్ ఉన్ నబీ పండుగలలో ఏఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులచే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును చేపట్టారన్నారు. ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతం చేసినందుకు ఏఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో అబ్దుల్ నవీద్,షేక్ ఫరూఖ్, షేక్ ఇమ్రాన్ తోపాటుతదితరులున్నారు.

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి



ఇల్లంతకుంట సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన రజక సంఘం సభ్యులు.ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ అని. రజాకార్లకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి, రవీందర్, వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ శ్రీను, ప్రధాన కార్యదర్శి దురిశెట్టిలింగం, క్యాషియర్ దుర్చేటి బాలయ్య, అనంతగిరి వినయ్, అంతగిరి హరికృష్ణ, సిరికొండ రాజు, అంతగిరి శ్రీను, లింగంపల్లి అజయ్, సిరికొండ బాలరాజ్ ,సిరికొండ కిట్టు, నగునూరు చందు, పొన్నం శీను సిరికొండ దేవయ్య పొన్నం నాంపల్లి, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ఇల్లంతకుంటలో తీరని యూరియా కష్టాలు




ఇల్లంతకుంట సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రోమోర్ ఫెర్టిలైజర్ దుకాణానికి యూరియా రావడంతో రైతులు ఆధార్ కార్డులు తీసుకొని గంటల తరబడి క్యూలో నిలబడ్డారు. ఒక్కొక్కరికి 2 బస్తాల చొప్పున మాత్రమే అది కూడా పొటాష్ బస్తా ఒకటి తీసుకోవాలని రూల్ పెట్టారు. యూరియా కోసం ఇష్టము లేకున్నా పొటాష్ తీసుకుంటున్నామని పలువురు రైతులు తెలిపారు. యూరియా అందకపోవడంతో పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్థిక సహాయం అందచేత



కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10

ఇటీవల కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన మామిడి పల్లి నరేష్ అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. అతను చాలా పేద కుటుంబానికి చెందినవాడు. ఈ వార్త విన్న గ్రామస్తులు మరియు పరిసరాల ప్రజలు మనస్ఫూర్తిగా సహాయానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంలో బైరదేవ్ యాదవ్ – చింతకుంట విషయాన్ని తెలుసుకొని, ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం మరియు రూ.10,000 నగదు సహాయం చేశారు. ఇలాంటి సందర్భాల్లో సహాయం చేయడం చాలా గొప్ప విషయం. ఈ సహాయం వల్ల ఆ కుటుంబానికి కాస్త ఊరటనిస్తుంది. సమాజంలో ఇలాంటి సహృదయులు ఉండటం నిజంగా మనందరికీ స్ఫూర్తిదాయకం. గ్రామ ప్రజలు అన్నారు.

## జన్నారంలో యూరియా కొరత



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్10(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలో యూరియా కొరత కొనసాగుతుంది. నెలలు గడుస్తున్నా రైతులకు యూరియా అందడం లేదు.కొందరు రైతులు గంటల తరబడి యూరియా కోసం క్యూలైన్లలో నిలబడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రానికి యూరియా రాగా పలు గ్రామాలకు చెందిన రైతులు బుధవారం కార్యాలయం ముందు బారులు తీరారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్లనే యూరియా కష్టాలు ఏర్పడుతున్నాయని క్యూలో నిల్చున్న రైతులు,మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జోరు వానలు కురిసినప్పటికి ఎరువుల కోసం పడరాని పాట్లు పడుతున్నామన్నారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రైతులకు తగినంత యూరియా అందించాలని రైతులు కోరారు.

### వడ్డెర సంఘం అధ్యక్షుడికి
## శ్రీశైలం గౌడ్ అభినందనలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రమేష్ మంజుల్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శాలువా తో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, "వడ్డెర సంఘ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర సంక్షేమం కోసం రమేష్ మంజుల్కర్ కృషి చేయాలని ఆశిస్తున్నామని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంజ శ్రీనివాస్, పెద్ద తిమ్మయ్య, డాన్ శీను, గోపాల్, హనుమయ్యతో పాటు వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

### నిర్మల్ జిల్లాలో బాసర పర్యటన కి వచ్చిన
## రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు

-స్వాగతించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు బుధవారం జిల్లా పర్యటన సందర్భంగా బాసర గెస్ట్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పూల మొక్క అందించి మంత్రిని ఆత్మీయంగా స్వాగతం పలికారు. భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి లు కూడా పూల మొక్కలు అందించి మంత్రిని మర్యాదపూర్వకంగా



ఆహ్వానించారు. అనంతరం పోలీసులు మంత్రికి



గౌరవ వందనం సమర్పించారు.

## నిర్మల్ జిల్లాలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి సెప్టెంబర్ 10 తెలంగాణపత్రిక

బాసర మండలంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. దెబ్బతిన్న పంట లను పూర్తిస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు.



రైతులకు నష్టపరిహారం కోసం తన వంతు కృషి



చేస్తానని హామీ ఇచ్చారు.

## రూ.44.45 కోట్లతో రెండు రిజర్వాయర్లు ప్రారంభం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. ఆ క్రమంలో మొత్తం రూ.44 కోట్లు 45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రెండు రిజర్వాయర్లను మంగళవారం ప్రజల సొత్తుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం నిర్వహించారు.అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధంకొమ్ము శ్రీకృష్ణ బృందావన్ కాలనీలో రూ.11 కోట్లు 32 లక్షలతో 2 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల GLSR రిజర్వాయర్ నిర్మించబడింది. ఈ రిజర్వాయర్ పూర్తిగా ఆటోమేటెడ్ సిస్టమ్‌తో ఉండగా, పరిసర ప్రాంతాల్లోని వందలాది కుటుంబాలకు తాగునీటి సరఫరా



నిరంతరాయంగా అందేలా ఏర్పాట్లు చేశారు.అదేవిధంగా, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్‌లో రూ.33 కోట్లు 13 లక్షల అంచనా వ్యయంతో 2 మిలియన్ లీటర్ల ELSR, 4 మిలియన్ లీటర్ల GLSR రిజర్వాయర్లు, ఆధునిక పంప్ హౌస్, విస్తృతమైన పైపులైన్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఈ పనులను హైదరాబాద్



మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్ (HMWSSB) ఆధ్వర్యంలో పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రజలు ఈ రిజర్వాయర్ల నిర్మాణంతో దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న నీటి సమస్యకు ఇప్పుడు పరిష్కారం లభించనుందని హర్షం వ్యక్తం చేశారు.

## రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ వర్ధంతి

-ముఖ్య అతిథిగా రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య

-చేతి వృతి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. తొర్రూరు మండల రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు నిమ్మల సోమయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, చేతి వృతి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిమ్మల సోమయ్య మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ఓ అగ్రగామి యోధురాలు,ఆమె జీవితం విప్లవ కాంతితో




నిండిపోయింది అని అన్నారు. 1919లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురంలో జన్మించిన ఐలమ్మ, వ్యవసాయం చేస్తూనే దొరల పెత్తనానికి వ్యతిరేకంగా గళమెత్తారని గుర్తు చేశారు.ఈ భూమి నాది,పంట నాది,దొర ఎవడు తీసుకెళ్లడానికి..? అని గుండెజ్వాలగా రైతాంగానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ ఇల్లు పాలకుర్తిలో ఉద్యమ కార్యకలాపాలకు కేంద్రంగా మారిందన్నారు.భర్త, కుమారులు జైలు పాలైనా వెనక్కి తగ్గకుండా కుటుంబాన్ని మొత్తం ఉద్యమానికి అంకితం చేసిన మహనీయురాలు అని కొనియాడారు.పాలకుర్తిలో ఐలమ్మను బాలనాగమ్మ గా పిలిచేవారని, 1985 సెప్టెంబర్ 10న ఆమె మరణించినా పోరాట స్ఫూర్తి, ఆత్మస్థైర్యం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ అధ్యక్షుడు చింతల మధు, మండల కార్యదర్శి పొడగంటి శేఖర్,పట్టణ కార్యదర్శి చింతల రాజు,పట్టణ ఉపాధ్యక్షుడు ఓరుగంటి ప్రవీణ్,జిల్లా నాయకులు ఓరుగంటి సైదులు,రాపోలు సుదర్శనం,మచ్చ యాకయ్య,మండల నాయకులు మడిపెద్ది కార్తీక్,ప్రవీణ్,మచ్చ దేవేందర్,ఓరుగంటి సాగర్,శ్రీను,కృష్ణ, నాగరాజు,సుధాకర్,ప్రజా సంఘాల నాయకులు,పూర్ణ చందర్,ఉపేందర్,నారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నీలం మధు ముదిరాజ్

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

తెలంగాణ తొలి భూపోరాట వీరవనిత, నిజాం రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు చిట్కుల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి.మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ చరిత్రలో ఐలమ్మ పోరాటం వెలకట్టలేనిది. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ" అని కొనియాడారు. అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ గ్రామంలో



ప్రతిష్ఠించామని, ఐలమ్మ ఆశయాలను భావితరాలకు చాటిచెప్పాలన్నదే ఉద్దేశమని గుర్తు చేశారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కులగణన చేసి, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో రెండు బిల్లులను



ఏకగ్రీవంగా ఆమోదించిందని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి వెంకటేష్, సత్తయ్య, బాబు, కిషోర్, మాజీ PACS చైర్మన్ నారాయణరెడ్డి, ఆంజనేయులు, అశోక్, లింగం, లక్ష్మణ్, ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు

కన్నాయిగూడెం తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 10,(జిల్లా బ్యూరో)

ములుగు జిల్లా, కన్నాయిగూడెం, మండలంలో బుధవారం ఈరోజున మంత్రివర్యులు సీతక్క, ఆదేశాల మేరకు ములుగు డీసీసీ అధ్యక్షుడు,పైడకుల అశోక్,మరియు యువనేత సూర్య గార్ల సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం,గ్రామ పరిధిలో కన్నాయిగూడెం మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు 1.పీర్ల సతీష్ కుమార్, ఐలాపూర్,3000/రూ :
2.కుమ్మరి లక్ష్మి, బుట్టాయిగూడెం, 32000/రూ :3.గోస్కులా రంజిత్, చింతగూడెం, 62500/రూ :



4.బోట సమ్మక్క, లక్ష్మీపూర్,29000/రూ : 5.పోహేట్టి వంశీ, తుపాకులగూడెం,22500/రూ :6.పుల్సే యశోద, తుపాకులగూడెం,18000.... గల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు.

ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, మండల ఇంచార్జి.జాడిరాంబాబు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిదరీ సుమన్, పీర్ల భాస్కర్, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సునార్కని సాంభశివ, యూత్ కాంగ్రెస్ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు, కుమ్మరివెంకట్,బుట్టాయిగూడెం గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు జనగాం వసంతరావు,మండల యూత్ నాయకులు, దుర్గం జనార్దన్, కుమ్మరి కుమార్,జనగాం రామ్మూర్తి, కుమ్మరి సడవాలి తదితరులు పాల్గొన్నారు,

# విధులకు హాజరుకాని అంగన్వాడీ టీచర్ ను బదిలీ చేయాలి

వాంకిడి ,సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక ):-

వాంకిడి మండలంలోని చిన్న బెండార గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ ఇరుగపు లక్ష్మి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం మండల కాంగ్రెస్ యువ నాయకుడు దీపక్ ముండే తో కలిసి సిడిపిఓ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ సండే మల్లు మాట్లాడుతూ... సంబంధిత అంగన్వాడీ టీచర్ ఏప్రిల్ నెల నుంచి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని ఇప్పటి వరకు ఒక్కరోజు కూడా



కోడి గుడ్లు , పౌష్టికాహారం ఇవ్వ లేదని, ఈ విషయాన్ని పలుమార్లు అంగన్వాడి టీచర్ ను నిలదీయడంతో నాపై (గ్రామ పటేల్ ) మరియు గ్రామస్తుల పై కోపాన్ని ప్రదర్శించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. విధులకు హాజరు కాని అంగన్వాడి



టీచర్ మా గ్రామానికి అవసరం లేదని సత్వరమే సంబంధిత అధికారులు స్పందించి, టీచర్ ను గ్రామం నుంచి బదిలీ చేసి వేరే టీచర్ ను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నీటి బిల్లుల మోతతో కేసీఆర్ నగర్ ప్రజలు అవస్థలు









-నీటి బిల్లుల మోతతో కేసీఆర్ నగర్ ప్రజలు అవస్థలు

పటాన్‌చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు కేసీఆర్ నగర్ నివాసితులు నీటి బిల్లుల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెలనెలా రావాల్సిన బిల్లులు ఒకేసారి వసూలు చేయడంతో, ప్రజలు ఒక్కసారిగా కంగుతిన్నారు. గతంలో ఉచితంగా నీటిని వినియోగించిన నివాసితులు, ఇప్పుడు జలమండలి అధికారులు విధిస్తున్న లక్షల్లో, కోట్లలో బిల్లులు కట్టాల్సిన పరిస్థితి రావడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ యువనాయకుడు బాలగౌని సాయిచరణ్ గౌడ్ మాట్లాడుతూ – "మీటర్లు అమర్చకుండానే ఇష్టానుసారంగా బిల్లులు వసూలు చేయడం విడ్డూరం. కేసీఆర్ నగర్ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. లేకపోతే ఆందోళనలు తప్పవు" అని హెచ్చరించారు. కేసీఆర్ నగర్ అధ్యక్షుడు సయ్యద్ సద్దాం మాట్లాడుతూ – "డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్నామని ఇలాంటి భారాలు మోపడం అన్యాయం. వేలకు వేలు బిల్లులు వస్తుంటే మేము ఎలా కట్టాలి? బయట రెంటు ఇళ్లు తీసుకోవడం మేలని అనిపిస్తోంది. ప్రభుత్వం మాకు ఇళ్లు ఇచ్చి సౌకర్యాలు లేకుండా ఇబ్బందులు పెడుతోంది. ఇది ఎలాంటి సంక్షేమం?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ప్రభుత్వంపై పలు సమస్యలను ప్రస్తావించారు.



సమీప పాఠశాలల్లో అడ్మిషన్లు దొరకకపోవడం, రేషన్ షాప్ లేకపోవడం, ఒక్క అంబులెన్స్ మాత్రమే ఉండడంతో అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు వెళ్లడంలో ఇబ్బందులు, మౌలిక సదుపాయాల లేమి. "డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చి, నీటి బిల్లులు, ఇతర ఇబ్బందులు మోపడం సరైంది కాదు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలి" అని ప్రజలు విన్నవిస్తున్నారు.

# గోకారం,చంద్రాయన్ పల్లి రిజర్వాయర్ కొరకు డంపింగ్ చేసిన ఇసుకను రాత్రి సమయంలో తరలిస్తున్న ఇసుక మాఫియా



-అధికారుల, రాజకీయ నాయకుల అండ దండలతోనే అక్రమంగా తరలిస్తున్న ఇసుక
-గోలి శ్రీనివాస్ రెడ్డి అనుచరులమంటూ గ్రామస్తులు బెదిరించిన దుండగులు

తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల లోనీ గోకారం చంద్రాయన్ పల్లి రిజర్వాయర్ సమీపంలో గోకార రిజర్వాయర్ కోసం ఆరు సంవత్సరాల నుంచి చంద్రాయన్ పల్లి శివారులో ఇసుక డంపింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రిజర్వాయర్ పనులు మధ్యలో ఆగిపోవడం వల్ల రిజర్వాయర్ సంబంధించిన సిబ్బంది ఇసుక డంపింగ్ దగ్గర లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంతమంది అధికారుల,రాజకీయ నాయకుల అండదండతో ఇసుక మాఫియా సంబంధించిన దుండగులు చాలా రోజుల నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా రాత్రి వేళలో ఇసుకను జెసిబి పుట్టిప్పల సహాయంతో గోకారం రిజర్వాయర్ డంపింగ్ యార్డ్ నుంచి హైదరాబాద్కు అక్రమంగా తరలిస్తున్నారు. ఇది



గమనించిన చంద్రాయన్ పల్లి గ్రామస్తులు కాపు కాసి మంగళవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో జెసిపి సహాయంతో లారీలోకి ఇసుకను తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకోవడం జరిగింది. గ్రామస్తులపై ఇసుక మాఫియా సంబంధించిన దుండగులు గ్రామస్తులపై తిరిగి వారిపై దుర్భాసంగా బూతులు తిడుతూ ఎదురుదాడి చేయడం జరిగింది. ఇందులో పెద్దాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రాజశేఖర్, శ్రీను, గోవర్ధన్ దౌర్జన్యంగా దాడి చేసి పోలీసు వారికి ఫోన్ చేస్తాం అంటే గ్రామస్తుల ఫోన్లు లాక్కొని పోలీసులకు మామూలు ఉన్నాయి ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి మేము టిఆర్ఎస్ నాయకులు బోన శ్రీనివాస్ రెడ్డి అనుచరులను అని చెప్పి కారులో కొంతమంది వచ్చి దౌర్జనంగా మాట్లాడే వాహనాలను తీసుకెళ్లడం జరిగింది అంటూ గ్రామస్తులు వాపోయారు. ఇసుకను తరలిస్తున్న లారీ నెంబర్ TG



07U2628, అలాగే TS30T7777 లారీ మరియు జెసిపి కి నెంబర్ లేదు, కారు నెంబర్ TS 31E8558 గళా కారులో నుంచి ఆరుగురు, జెసిపి లారీ డ్రైవర్లతో కలిసి మొత్తం 12 మంది దాకా వచ్చి దౌర్జన్యంగా లారీలను తీసుకెళ్లారు. వారిపై అధికారులు పోలీసు ఇబ్బందులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. చాలా రోజులు ఆక్రమంగా ఇసుకను తరలిస్తుంటే ఈ గోకారం రిజర్వాయర్ని ప్రభుత్వం పట్టించుకోవట్లేదు ఏమో అని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో గోకారం రిజర్వాయర్ని పట్టించుకోలేదు. ఇప్పటికైనా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వాయర్ పనులు మొదలు పెట్టాలని గ్రామస్తులు తెలంగాణ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,కల్వకుర్తి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని గోకారం చంద్రాయన్ పల్లి కోరుకుంటున్నారు.

## ఓల్డ్ రామచంద్రపురంలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 10

రామచంద్రపురం డివిజన్‌లోని ఓల్డ్ రామచంద్రపురంలో స్థానికులు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి నూతన చర్యలు ప్రారంభమయ్యాయి. సుమారు 15 సంవత్సరాల క్రితం వేసిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ కారణంగా వర్షం నీటి మాదిరిగా డ్రైనేజీ నీరు ఇళ్ల ముందు పొంగిపొర్లుతూ, బస్తీలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు బస్తీ దర్శన్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ సంబంధిత జలమండలి అధికారులతో కలిసి పర్యటించి, నిధుల మంజూరుకు కృషి చేశారు. ఈ క్రమంలో సుమారు ?14 లక్షల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు జలమండలి డీజీఎం శివకృష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "త్వరలోనే సీసీ రోడ్డును కూడా వేయించి, స్థానికులు వచ్చే కొన్ని సంవత్సరాల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటాం" అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కావాలి నగేష్, నవీన్ గౌడ్, మైనారిటీ అధ్యక్షులు హబీబ్ జానీ, అప్పల భాస్కర్, చిగురు శ్రీను, సంతోష్, రఫీక్, రాజేష్, శివకుమార్, రంజీ, రఫీ, శ్రీనివాస్, హన్మంతు, ఎస్ఎస్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదాల మండలంలో ఎంపీటీసీ/జడ్పీటీసీ ఫైనల్ ఓటర్ లిస్ట్ ప్రచురణ



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

గుమ్మడిదాల మండల పరిధిలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఫైనల్ పోలింగ్ స్టేషన్ల జాబితా మరియు ఫైనల్ ఓటర్ లిస్ట్ సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎంపీటీసీ వారీగా ఓటర్ లిస్ట్‌ను ప్రజల పరిశీలన కోసం ప్రచురణ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేస్తూతమ పేర్లు తప్పనిసరిగా ఓటర్ లిస్ట్‌లో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, ప్రజాస్వామ్య హక్కైన ఓటు వినియోగించుకోవాలని సూచించారు.

## వీరనారి ఐలమ్మకు దేవ రుప్పులలో ఘన నివాళి



దేవరుప్పుల, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):

రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని మండల సిపిఎం ఆధ్వర్యంలో దేవరుప్పులలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సభకు అధ్యక్షత ఇంటి వెంకట్ రెడ్డి వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం అయితే చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఐలమ్మ పాత్ర కీలక మన్నారు. దేవరుప్పుల ప్రాంతంలో ధర్మాపురం టాను నాయక్, దర్గా నాయక్, కామారెడ్డి గూడెం షేక్ బందగి, కడవెండి దొడ్డి కొమరయ్య, నీర్మాల కాచం కృష్ణమూర్తి కడవెండి నల్ల నరసింహులు,ఈ ప్రాంతంలో ఆరోజుల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సందర్భంగా పదివేల ఎకరాల భూమిని పంచడం జరిగిందన్నారు. పోరాటం జరుగుతున్న క్రమంలో ఈ ప్రాంతంలో దొరలను, జాగేదారులను ఈ ప్రాంతంలో లేకుండా తరిమి కొట్టారన్నారు. అప్పుడు ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు విముక్తి జరిగిందన్నారు. తెలంగాణ పోరాటం సెప్టెంబర్ 17 రోజున ఈ ప్రాంత ప్రజలు ఈ ప్రాంతంలో మల్లు స్వరాజ్యం, భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వం వహించారన్నారు . నాటి నుండి నేటి వరకు కూడా ఈ ప్రాంతంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా మిగిలిపోయాయన్నారు. భూ సమస్యలు ఇప్పటికి కూడా కొనసాగుతా ఉన్నాయన్నారు. సమస్యలన్నిటికీ పాలకవర్గం శుద్ధ శుద్ధితో పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాసర్ల యాదిరెడ్డి, రెడ్డి రాజుల నారాయణ, ఐలాపురం నరసమ్మ,జాటోత్ శీను నాయక్, భీమ్లా నాయక్, గోడిశాల రాములు, జాటోత్ చక్రు, జాటోత్ కోటిరాం, ఫుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఘనంగా సాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు



తెలంగాణ పత్రిక

చారకొండ మండల కేంద్రంలో తెలంగాణ స్తూపం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చేసిన సేవలను తలుచుకుంటూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పగడాల యాదయ్య, పగడాల పాపయ్య,పగడాల శంకరయ్య, పగడాల లెనిన్, పగడాల జగదీష్, పగడాల ఆంజనేయులు, కీసరి ఆంజనేయులు, వివిధ పార్టీ నాయకులు అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జమ్మికింది బలరాం గౌడ్, ప్రశాంత్ శర్మ, శ్రీను గౌడ్, గణేష్ గౌడ్, గజ్జ కొండలయ్య గౌడ్, దయపు బాలయ్య గౌడ్, శివ గౌడ్, గోరేటి శివ, రాములు, కుంభం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజా సమస్యల పరిష్కారమే నా సంకల్పం: ఎమ్మెల్సీ రాజు"



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పష్టం చేశారు. అనంతరం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ఐహెచ్ఆర్ఎల్ఎస్ సి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు బద్దం సబితారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు, మహిళలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, లైటింగ్ వంటి పలు స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు భరోసా ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి అవసరాలను తీర్చడం ద్వారానే పార్టీ బలపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోజ్, దుర్గా ప్రసాద్, ప్రవీణ్ రెడ్డి, కిషోర్, రంజిత్ రెడ్డి, ప్రసాద్, షేక్ జలీల్, పల్లవి, అనూష , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే మండలంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనాలకు నిధుల మంజూరు

వాంకిడి,సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం లోని వాంకిడి కలాన్, సరాండి ,ఖమాన,కనార్ గాం గ్రామాలకు సంబంధించిన ఎస్సీ కమ్యూనిటీ భవనాల నిధుల గురించి చీఫ్ ఇంజనీర్ పిఆర్ నుండి సరైన అంచనాలతో తుది లేఖను జిల్లా పాలనాధికారి నుండి కమిషనర్ ఎస్సి డిడి హైదరాబాద్ కు సమర్పించినట్లు జిల్లా చీఫ్ ఇంజనీర్ కృష్ణ నాయక్ వాంకిడి అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు తన కార్యాలయం లో తెలిపారు. సంబంధిత కమ్యూనిటీ భవనాలకు త్వరలోనే నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్ వెల్లడించారు. కాంగ్రెస్ యువ నాయకుడు ముండె దీపక్, సమాజ అధ్యక్షులు ఉప్రే రాజేశ్వర్, శ్యామ్ రావు లహుజి దుర్గే , నాగ్ సేన్, సురేష్ అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగి రచ్చ మల్లయ్య అనారోగ్యంతో మృతి

- నివాళులర్పించిన BRS జిల్లా పార్టీ నాయకులు

-పల్లా సుందర్ రామ్ రెడ్డి

దేవరుప్పుల, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):



మండలం లోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ రచ్చ ఎల్లప్ప తండ్రి, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి రచ్చ మల్లయ్య (74) గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక దేహానికి బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొందిన నాటి నుండి మల్లయ్య విధులకు హాజరయ్యే వారన్నారు. దేవరుప్పుల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అటెండర్ గా పని చేస్తూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎవరు వచ్చిన అధికారులకు ప్రజలకు మంచి సహాయ సహకారాలు అందించి ఎందరో మన్ననలు పొందిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నర్సింహులు, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, సీనియర్ నాయకులు కత్తుల సోమిరెడ్డి, కూతాటి నరసింహులు, మేకపోతుల రవి, నోముల వీరన్న, గడ్డం రాజు, వడ్లకొండ పద్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా పై ఆందోళన చెందొద్దు

- రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి
- చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్

తెలంగాణ పత్రిక:



పత్రిక సమావేశంలో చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, రైతులు యూరియా పై ఎలాంటి ఆందోళన చెందొద్దని అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మండలంలోని రైతులు పంట సాగు ఎక్కువగా చేశారని చెప్పారు. గత ఏడాది 4650 బస్తాలు 209 మెట్రిక్ టన్నులు యూరియ సరఫరా చేయడం జరిగిందని, ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారం వరకు 6250 బస్తాలు 281 మెట్రిక్ టన్నులు వచ్చిందని వివరించారు. మండలంలో ఎలాంటి యూరియా కొరత లేదని, కొంత ఆన్లైన్ కారణంగా యూరియా సరఫరా ఆలస్యం అవుతుందని చెప్పారు . నానో యూరియా పై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్నారని, నానో యూరియా వల్ల మంచి ఫలితాలు వస్తుందని చెప్పారు. రైతుల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో సీఈవో భూత్పూర్ వెంకటయ్య, సిబ్బంది భీమయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

-బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో..

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10.





కోటగిరి మండల కేంద్రంలో బుధవారం భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు తెల్ల రవికుమార్ మాట్లాడుతూ..... సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర మరువలేనిదని కొనియాడారు రజాకారులకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటాలు నేటి తరానికి ఉద్యమ స్ఫూర్తిని నింపుతాయని కొనియాడారు. చాకలి ఐలమ్మ ను వీర వనితగా గుర్తించి ఆమె పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి తెలియజేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీది అని గుర్తు చేశారు చాకలి ఐలమ్మ పాఠ్యాంశాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చి భావితరాలకు తెలిసేలా చేయడం జరిగింది అన్నారు బడుగు బలహీన వర్గాలు ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోరీ కిషన్ సమీర్ కప్ప సంతోష్ తెల్ల చిన్న అరవింద్ అంబటి గంగా ప్రసాద్ గౌడ్ పప్పుల యోగేష్ మేత్రి గంగాధర్ రజక సంఘం మండల అధ్యక్షుడు ప్యాట్ల పెంటయ్య, కాశీరం మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యల నివారణకు సమాజం ముందుకు రావాలి

మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10:



ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ఆత్మహత్యల బారిన పడుతున్నారని, ఇది ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందని, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి తెలిపారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశారు. ఆత్మహత్యలను అరికట్టడంలో కుటుంబం, స్నేహితులు, వైద్యులు, సమాజం అందరూ బాధ్యతగా ముందుకు రావాలని పున్నారెడ్డి పిలుపునిచ్చారు. ఒత్తిడిలో ఉన్న వారి సమస్యలను శ్రద్ధగా వినడం, అర్థం చేసుకోవడం, సానుభూతి చూపడం ఎంతో ముఖ్యమని అన్నారు. "మానసిక ఆరోగ్య సమస్యలు సిగ్గుపడవలసినవి కావని, సహాయం కోరడం బలహీనత కాదు, అది ఒక ధైర్యం" అని పున్నారెడ్డి స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, కష్టాల్లో ఉన్నవారికి తోడ్పడితేనే ఆత్మహత్యల సంఖ్య తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# సెర్ప్ అమలు చేస్తున్న పథకాలు లక్ష్యంగా పని చేయాలి







-గ్రామీణ పేదరిక నిర్మూలన సమస్త అమలు చేస్తున్న పథకాలు నిరుపేదలు పేదలు దరికి చేర్పించవలసిన బాధ్యత సిబ్బందిపై ఉంది.

-డిఆర్డిఏ ఎపిడీ జాదవ్ గోవిందరావు.

తెలంగాణ పత్రిక- బోథ్ ఆర్ సి-10 సెప్టెంబర్:-

గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద పేద మహిళా సంఘాలను ఆర్థికంగా రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ అమలు చేస్తున్న నిరుపేదల దరికి చేర్పించి వారికి ఫలాలు అందే విధంగా చూడవలసిన బాధ్యత క్షేత్రస్థాయిలో పనిచేసే వివో ఏ సి సిలదేనని అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్. ఇంద్రవెల్లి. శ్యాంపూర్ మండలాల సమాఖ్య కార్యాలయంలో సీసీలు వివోఏలతో సిరప్ అమలు చేస్తున్న అన్ని పథకాలపై రివ్యూ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎపిడి గోవిందరావు మాట్లాడుతూ. అమలు చేస్తున్న అమలు చేసి ప్రగతి సాధించడంలో చాలా వెనుకబడి ఉందని. క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి ఒక్క వివోఏ నుంచి సిసి ఏపి ఎం వరకు ఇష్టపడి కష్టపడి పని చేస్తేనే మన ముందు ఉన్నారు లక్ష్యాన్ని సాధించవచ్చు అని అన్నారు. అనంతరం ఏ జెండా వారిగా బ్యాంకు లింకేజీ మండి బకాయిలు మండల సమాఖ్యలకు సంబంధించిన జనరల్ ఈ ఐ ఎఫ్ ఈ గ్రేట్ ఎస్ విఇపి సిఐఎఫ్ రిక్వైరీ స్త్రీనిధి మొండి బకాయిలు ఫామ్ నాన్ ఫామ్ అమలు చేస్తున్న నీవు వారిగా బ్యాంకు లింకు టార్గెట్ అచీవ్మెంట్ ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్రూప్ నూతన వృద్ధాల సంఘాలు, కిషోర్ బాలికా సంఘాలు వికలాంగుల సంఘాలు సంఘంలో చేర్పించి వారికి ఆరు నెలల అనంతరం బ్యాంకు నుంచి రుణాలు వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. చాలా గ్రామ సంఘాలలో ఇప్పటివరకు లింకేజ్ కానీ గ్రామ సంఘాలు చాలా ఉన్నాయ్ అని ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభమై ఆరు గడువు పూర్తి పూర్తి కావడానికి కేవలం 20 రోజులు మాత్రమే ఉందని. గత ఆరు నెలల్లో చాలా గ్రామ సంఘాలలో అసలు ఒక సంఘాన్ని కూడా బ్యాంకు లింకేజీ ఇప్పించడంలో వివో ఏలు అసహనం వ్యక్తం చేశారు. చాలామంది వివో ఏలు పనిపై దృష్టి సారించలేదని. ఇకనుంచైనా పేదరిక నిర్మూలన సమస్త నిరుపేదలకు అమలు కోసం ప్రతి పథకాలపై సీసీలు వివో ఏలు దృష్టి సారించి ఇచ్చిన లక్ష్యాన్ని చేయాలని కోరారు. ఈ మూడు మండలాల రివ్యూ సమావేశంలో బ్యాంకు లింకేజీ డిపిఎం సుగంధ ఫామ్ డి పి ఎం బి శోభారాణి ఉట్నూర్ షాంపూరే మండల సమాఖ్య ఏపిఎం రాథోడ్ రామారావు ఇంద్రవెల్లి ఏపీఎం మంజుల ఎస్ వి ఈ పి ఏపిఎం మాధవ్ స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ చిరంజీవి. సీసీలు అకౌంటెంట్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ. వర్ధంతి వేడుకలు

-మండల అధ్యక్షుడు ప్యాట్ల పెంటయ్య ఆధ్వర్యంలో.....

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10.





కోటగిరి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు ప్యాట్ల పెంటయ్య ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్యాట్ల పెంటయ్య, మాట్లాడుతూ..... భూమి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువని కొనియాడారు. చిట్యాల చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో తెలంగాణ దొరలపై తిరుగుబాటు చేసిన వీరనరి ధైర్యశాలి వీరవా వనిత, అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె చేసిన పోరాటం మరువలేమాన్నరు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగు జాడలలో నడుస్తున్నరు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్ల మధు బిజెపి మండల అధ్యక్షులు వేముల నవీన్ మాజీ ఉపాధ్యక్షుడు డి. కాశిరాం, మేత్రి సత్యనారాయణ, సాయిబాబా, వివిధ గ్రామాల రజక సంఘ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

-నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈగల్, నార్కోటిక్ ,ఎన్ఫోర్స్మెంట్ వింగ్,ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

-ఫార్మా, కెమికల్ పరిశ్రమల పేరిట డ్రగ్స్ దందాకు పాల్పడుతున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

-ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ డిమాండ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్ సి - 10:-

చాప కింద నీరులా ప్రవహిస్తున్న డ్రగ్స్ దందా కోట్ల రూపాయల మాఫియాగా ఎదుగుతుంటే డ్రగ్స్ నిర్మూలన కోసమే ఏర్పడిన ఈగల్, నార్కోటిక్ ,ఎన్ఫోర్స్మెంట్ వింగ్,ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వంటి సంస్థలు ఏం చేస్తున్నాయని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ ప్రశ్నించారు. ఇటీవల చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో కోట్లు విలువ చేసే డ్రగ్స్, సంబంధిత కెమికల్స్ పట్టుబడటం సిగ్గు చేటు అని, డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలను నిర్మూలించాలని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరిశ్రమలలో ప్రభుత్వం తక్షణమే విస్తృత తనిఖీలు చేపట్టాలని, డ్రగ్స్ తయారు చేస్తున్న, సరఫరా చేస్తున్న దుర్మార్గులపై కఠిన చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జగ్జీవన్ రావు చౌరస్తాలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మెస్రం భాస్కర్ మాట్లాడుతూ షహీద్ భగత్ సింగ్ సెప్టెంబర్ 28న మన దేశంలో జన్మించారని, దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా, భవిష్యత్తు తరాల కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి వీరోచిత పోరాటాలు చేసి వీరమరణం పొందరన్నారు. కానీ, భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ్య ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. విద్యార్థులకు,యువతకు ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత చెడు మార్గాలను,చెడు అలవాట్లను విడనాడాలని, అందుకే భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా స్టాప్ డ్రగ్స్ -స్టార్ట్ స్పోర్ట్స్ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు, ఇందులో భాగంగానే ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా అతి తక్కువ సమయంలో యువకులను లోబరచుకొని, యువతను నిర్వీర్యం చేసే డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన వ్యక్తులు, కుటుంబాలు తద్వారా సమాజమే సంక్షోభానికి గురవుతుందని, వీటిపట్ల కఠినంగా వ్యవహరించి డ్రగ్స్ నిర్మూలనలో తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదేనని వారు డిమాండ్ చేశారు. చర్లపల్లిలోని వాగ్దేవి ల్యాబ్ యాజమాన్యాన్ని ప్రధాన నిందితుడు శ్రీనివాస్, విజయ్ ఓలేటి, తానాజి పట్వారీ తదితరులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. రాష్ట్రంలో అనుమతి లేని కెమికల్ ,ఫార్మా ఇతర కంపెనీలపై దృష్టి పెట్టాలని అనుమతి లేని ఫ్యాక్టరీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు చేసుకోవడానికి రెంట్ లకు, లీజుకు ఇస్తున్న యజమానులు బాధ్యతను మరువకుండా ఆయా పరిశ్రమల్లో ఏమి తయారు చేస్తున్నారో ముందుగా పరిశీలించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ ను అరికట్టడంలో చొరవ చూపిస్తున్నా ఆయా శాఖల అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అటువంటి అధికారులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడవి దిబంగర్, మెస్రం విలాస్, బబ్లూ, శ్రీదర్, పోచన్న, సురేష్, బాబా, తదితరులు పాల్గొన్నారు

# మోడీ, బీజేపీ - ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్తంగా జరుగుతున్న చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర!

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

డాక్టర్ ఆర్.ఎస్. రత్నాకర్ (నేషనల్ ప్రెసిడెంట్, మాల మహానాడు - రాక్స్) మీడియా సమావేశంలో మాట్లాడుతూ: మిత్రులారా, అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్‌గా మొదట పంజాబ్, హర్యానాలో అమలు చేసినది కాంగ్రెస్ ప్రభుత్వం. విత్తనం కాంగ్రెస్ వేసినా, దీన్ని దేశమంతా విస్తరింపజేసింది మన మోడీ సాబ్. ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే లాభం జరుగుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఈ లాభాలను ఎలా పంచుతారు మోడీ ?తెలుగు రాష్ట్రాల్లో ఉన్న 59 ఎస్సీ కులాలకు కేవలం 4 సీట్లు ఎలా పంచుతారు చంద్రబాబు, రేవంత్ రెడ్డి? ఇది దళిత ఐక్యతపై కుట్ర కాదా? చంద్రబాబు, రేవంత్ రెడ్డి మౌనం: చంద్రబాబు మాల వర్గంపై ఆధారపడి ఎదిగినా, మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఇప్పటికీ స్పందించలేదు.



రేవంత్ రెడ్డి సహా అన్ని రాజకీయ పార్టీలు మాల వర్గాన్ని టార్గెట్ చేస్తున్నాయి. మాల నాయకుల వైఫల్యం: చెంచాగిరికి అలవాటు పడ్డ నాయకులు పార్టీలకు విశ్వాసం చూపుతున్నారే తప్ప జాతి పట్ల విశ్వాసం చూపడం లేదు. రిజర్వేషన్ల లాభం పొందిన మాల ఉద్యోగులు కూడా జాతి సమస్యలపై మౌనం వహిస్తున్నారు. మిత్రులారా, ఎస్సీ వర్గీకరణ చట్టాలు పూర్తయ్యాయనుకోవద్దు. ప్రజలు తలచుకుంటే ప్రజాస్వామ్యంలో ఏ చట్టాన్నైనా వెనక్కి తీసుకోవాల్సిందే. ఈ రోజు తెలుగు రాష్ట్రాల్లో మాల వర్గం ఎన్నడూ ఎదుర్కొనని గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. మన కులం ఉనికే ప్రమాదంలో ఉంది. ఇకనైనా కళ్ళు తెరచి బయటకు రండి. మా పోరాటానికి మద్దతు ఇవ్వండి. శాంతియుత పోరాటానికి సిద్ధం అవ్వాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: గడ్డం సత్యనారాయణ - జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మాల మహానాడు బల్లెం లక్ష్మణ్ - తెలంగాణ కన్వీనర్ నెల్లి సూరిబాబు కామా ప్రభాకర్ - తెలంగాణ జనరల్ సెక్రటరీ కనికెళ్ల నాని తదితరులు ఇట్లు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్, MBBS, LLB, MA (J)నేషనల్ ప్రెసిడెంట్, మాల మహానాడు - రాక్స్

# గ్రూప్ 1 అవకతవకలపై హైకోర్టు తీర్పు - BRS పార్టీ స్పందన

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఈ రోజు తెలంగాణ హైకోర్టు గ్రూప్ 1 అవకతవకలపై కీలక తీర్పు ఇచ్చింది. 8 నెలల్లో రీ వాల్యుయేషన్ చేయాలి, లేదా రీ ఎగ్జామ్ పెట్టాల్సిందే అని సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ తీర్పు పై స్పందిస్తూ తెలంగాణ భవన్‌లో BRS ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు. ఏనుగుల రాకేష్ రెడ్డి ముఖ్య వ్యాఖ్యలు: రీ వాల్యుయేషన్ కాదు - రీ ఎగ్జామ్ తప్పనిసరి. నిజాయితీగా పరీక్ష రాసిన అభ్యర్థులకు BRS అండగా ఉంటుంది. దేశంలో అత్యంత కీలకమైన గ్రూప్ 1లోనే గోల్‌మాల్ జరిగితే, రేవంత్ రెడ్డి పై దేశద్రోహం కేసు ఎందుకు పెట్టద్దు? అవకతవకలపై ప్రశ్నిస్తే -నాకు పరువునష్టం నోటీసులు ఇచ్చారు.కౌశిక్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టారు. ఇప్పుడు హైకోర్టు తీర్పు ఇచ్చాక, కాంగ్రెస్ ఏం చేస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలను బ్యాక్‌డోర్‌లో వేలం వేసుకుంది. హైకోర్టు తీర్పు = పలు వర్గాల విజయం గ్రూప్ 1 అభ్యర్థుల విజయం కాంగ్రెస్ నయవంచనకు తట్టుకొని నిలిచిన నిరుద్యోగ యువత విజయం పిల్లలకు ఉద్యోగాలు రావాలని ఎదురు చూసిన తల్లిదండ్రుల విజయం అశోక్‌నగర్‌లో ఏళ్ల తరబడి కష్టపడి చదివే పేద



విద్యార్థుల విజయం కాంగ్రెస్ అరాచకాలకు అడ్డుగోడలా నిలిచిన BRS పార్టీ విజయం రేవంత్ రెడ్డి అక్రమాలకు ప్రతిఘటించిన కేటీఆర్, హరీష్ రావు విజయం రాకేష్ రెడ్డి మరిన్ని వ్యాఖ్యలు న్యాయసూత్రం: 100 నేరస్తులు తప్పించుకున్నా ఒక నిర్దోషికి శిక్ష పడకూడదు. హైకోర్టు తీర్పు దీన్ని నిరూపించింది. నకిలీ ఇంజనీరు వంతెన కడితే కూలిపోతుంది. నకిలీ డాక్టర్ ప్రాణాలు తీస్తాడు, అలాంటిది నకిలీ గ్రూప్ 1 ఆఫీసర్ తయారైతే సమాజమే నాశనం అవుతుంది. ఉద్యోగం అనేది ప్రతి నిరుద్యోగి కల. పరీక్షలు పూర్తిగా పారదర్శకంగా ఉండాలి. కానీ కాంగ్రెస్ అంటే = స్కామ్‌ల ప్రభుత్వం. గ్రూప్ 1లో గోల్‌మాల్ ఉదాహరణలు: 21,075 మంది పరీక్ష రాసినా, 21,085 ఫలితాలు ప్రకటించారు. పక్కపక్కనే కూర్చున్న వారికి ఒకే మార్కులు వచ్చాయి. మహిళలకు ప్రత్యేక సెంటర్లు పెట్టి, కోటి ఉమెన్స్ కాలేజీలో అబ్బాయిలను అనుమతించలేదు (ఇంతకు ముందు అక్కడ పురుషులు పరీక్షలు రాశారు). మెయిన్స్‌కు హాల్‌టికెట్ ఇవ్వకుండా, ప్రిలిమ్స్ హాల్‌టికెట్ ఇచ్చారు. తెలుగు మీడియం విద్యార్థులపై ఘోర అన్యాయం జరిగింది. ఈ అవకతవకలపై ప్రశ్నిస్తే టీజీపీఎస్సీ నోటీసులు ఇచ్చింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో టీజీపీఎస్సీ బొమ్మ పడింది. ప్రశ్న: ఇప్పుడు కేసు ఎవరిపై పెట్టాలి? రేవంత్ రెడ్డి మీదనా? లేక టీజీపీఎస్సీ చైర్మన్ మీదనా? కేసీఆర్ గారు పేద, మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేస్తూ తీసుకొచ్చిన జీవో 55 ను రద్దు చేసి, జీవో 29 తెచ్చి అన్యాయం చేశారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో కూడా ఇలాంటిదే జరిగింది. రీ వాల్యుయేషన్ పెడితే 50% పాతవాళ్లకే ఉద్యోగాలు వస్తాయి. అదే తప్పు మళ్ళీ జరగకూడదు. గ్రూప్ 1ను రద్దు చేసి, రీ ఎగ్జామ్ పెట్టాలి. చివరి మాట ఈ పోరాటంలో మీడియా పాత్ర విశేషం. BRS పార్టీ బాధితులకు అండగా ఉంటుంది. కాంగ్రెస్ అవినీతిని నిలువరించేందుకు, నిరుద్యోగ యువతకు న్యాయం చేయడానికి ముందుకి వస్తుంది.

# సత్తుపల్లిలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

సత్తుపల్లి, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పట్టణంలో రజక కమ్యూనిటీ హాల్ లో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ ఆమె పోరాట పటిమను స్మరించుకున్నారు. తెలంగాణ వీరనారి ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ధ్యేయంగా వెట్టిచాకిరి విముక్తిని పారద్రోలి, భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన ధీశాలి మన చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె ఆశయాల సాధనకు నేటి యువత అడుగులు వేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.. అనంతరం దోబి ఘాట్ నందు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షులు విరివాడ నాగభూషణం, నిమ్మటూరి రామకృష్ణ, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సత్తుపల్లి పట్టణ రజక సంఘం నాయకులు, మున్సిపల్ కమిషనర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు..

# క్రికెట్ మైదానం ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసిన

-మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు





వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్, 10(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో క్రికెట్ మైదానం ఏర్పాటు పనుల శంకుస్థాపన ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ అధికారి డి.వి. శ్రీనివాస రావు, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలు కీలకమని పేర్కొన్నారు. విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించుకోవడంలో, క్రమశిక్షణ, జట్టు భావన, ధైర్యం పెంపొందించుకోవడంలో క్రీడల ప్రాధాన్యం అపారమని ఆయన తెలిపారు.పోలీస్ శాఖలోని యువ సిబ్బంది ప్రతిభను వెలికితీయడానికి మరియు క్రీడా పోటీలను నిర్వహించేందుకు ఈ క్రికెట్ మైదానం అనుకూలంగా ఉపయోగపడుతుందని ఎస్పీ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా పోలీస్ కుటుంబ సభ్యులు కూడా ఈ మైదానాన్ని వినియోగించుకునే అవకాశం కల్పించబడుతుందని చెప్పారు. భవిష్యత్తులో ఇతర ఆటల కోసం కూడా వేదికలు ఏర్పాటు చేయాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ మెదక్ డియస్పి శ్రీ ప్రసన్న కుమార్ , రాజశేఖరరెడ్డి, సందీప్ రెడ్డి , ఆర్ శైలందర్ , రామకృష్ణ, ఆర్ఎస్.ఐ నరేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దిశెట్టికి అరుదైన గౌరవం

-భారతీయ యువ సేవ సంఘ్ జాతీయ యువ మోర్చా అధ్యక్షులుగా మద్దిశెట్టి నియామకం

సత్తుపల్లి, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)



యువశక్తి దేశ భవిష్యత్తుకు పునాది అని విశ్వసించే భారతీయ యువ సేవా సంఘ్, న్యూ ఢిల్లీ తరఫున, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఒక మహత్తర నియామకాన్ని సగర్వంగా ప్రకటిస్తున్నట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి భారతీయ యువ సేవా సంఘ్ డా. అడ్వ. సౌరవ్ దాస్ తెలిపారు. మా సంస్థ, భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మంత్రిత్వ శాఖలతో అనుబంధంగా మరియు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సిద్ధాంతాలతో పనిచేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. మా జాతీయ అధ్యక్షులు, ఎస్. భరణి బాలకృష్ణన్ ఆదేశానుసారం, మద్దిశెట్టి సామేలు ని జాతీయ యువ మోర్చా జాతీయ అధ్యక్షులు గా నియమించినట్లు తెలియజేయుటకు ఎంతో ఆనందిస్తున్నాము అన్నారు. సమాజ సేవ, యువజనుల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారతీయ యువ సేవా సంఘ్ కుటుంబంలోకి మద్దిశెట్టి సామేలు కి సాదర స్వాగతం అన్నారు. వారి అపారమైన అనుభవం, నిబద్ధత సంస్థ లక్ష్యాలను చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము అన్నారు. యువజన కార్యక్రమాలను నిర్వహించడం, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం మరియు స్థానిక కార్యక్రమాలలో ప్రాతినిధ్యం వహించడం చేస్తారు అన్నారు. ఈ నియామకం ద్వారా తెలంగాణలో యువజనుల సాధికారత మరియు దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆశిస్తోంది అన్నారు. దేశం కోసం యువత - యువత ద్వారా దేశం" అనే నినాదంతో మేము ముందుకు సాగుతున్నాము అన్నారు. "సత్యమేవ జయతే" ఈ మహత్తర ప్రయాణంలో మద్దిశెట్టి సామేలు కి మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అన్నారు.ం

# బర్త్ డే వేడుకకు హాజరైన రసమయి



ఇల్లంతకుంట సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మాజీ ఎంపీటీసీ సభ్యుడు,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఒగ్గు నర్సయ్య యాదవ్ మనుమడు బర్త్ డే వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్దం వేణు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, పెద్ద లింగాపూర్ మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్ , గొడుగు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# శాంతిభద్రతలకు భంగం కలిగించిన ఇద్దరి పై కేసు నమోదు

**- ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్ గణేష్**

ముస్తాబాద్ సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక)



ముస్తాబాద్ మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో గల ఐకేపీ సెంటర్ భూమి సమస్యపై గ్రామస్తులు రోడ్డు పై ధర్నా నిర్వహించడంతో గ్రామంలో శాంతి భద్రతలకు భంగం కలిగిందని ఈ సందర్భ ంగా రెండు కేసులు నమోదు చేశామని ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుటకు,అనవసర సంఘటనలు జరగకుండా ఉండేందుకు CrPC సెక్షన్ 144 (BNSS 163) అమలు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలు పరిరక్షిం చడానికి తగిన బందో బస్తు ఏర్పాటు చేసి కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నామని, పరిస్థితి అదుపులో ఉందని ఎస్ఐ గణేష్ తెలిపారు.

## పురపాలక కమిషనర్ కి నీటి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించిన అజ్మత్ అలీ



నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ :10 ( తెలంగాణ దినపత్రిక)

నర్సాపూర్ పట్టణంలోని ఆరవ ఏడవ వార్డులో నీ ఖాజి గల్లీ లో గత మూడు రోజుల నుండి మిషన్ భగీరథ త్రాగునీరు రాక మరియు అక్కడున్న రెండు బోర్లు చెడిపో యి ఉన్న దృశ ఇరవార్డులోని ప్రజలు నీటి పెద్దటితో ఇబ్బంది పడుతున్న దృశ బుధవారం నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ అజ్మత్ అలీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇలియాస్ ఖాన్ ఈరోజు పురపాలక కమిషనర్ గారికి ఒక వినతిపత్రం ద్వారా నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## హనుమకొండ జిల్లా తెలంగాణ పోరాట చాకలి ఐలమ్మ



తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 10

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్ బాలసముద్రంలోని బీఆర్ఎస్



పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్య క్రమాన్ని బుధవారం రోజున నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు అని కొనియాడారు చాకలి ఐలమ్మ పీడిత వర్గాల ప్రతీక అని అన్నారు అన్యాయాన్ని ఎదురించిన వీరవనిత తెలిపారు కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు సల్వాజీ రవీందర్ రావు, నాయీముద్దీన్, హరి రమాదేవి, రఘు, యాదగిరి, మూటిక రాజు, కోటేశ్వర్ రావు, జానకి రాములు, దేవమ్మ, శ్రీకాంత్ చారి,మహేష్, వీరస్వామి, అఫ్జల్, ఖలీల్, రాజ్ కుమార్, కోటి లింగం, శ్రీధర్ రావు, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

తెలంగాణ పత్రిక సెప్టెంబర్10

సంగారెడ్డి పట్టణంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ – తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ ఒక మహోన్నతమైన స్థానాన్ని సంపాదించారు. ఆమె పోరాట స్ఫూర్తి, ధైర్యం ఈ తరానికి ఆదర్శం. తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి,



వర్ధంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవడం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ సందర్భముగా టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ – చాకలి ఐలమ్మ తొలి భూ పోరాటానికి నాంది పలికిన సాహసవనిత. రజాకర్ల అరాచకాలకు ఎదురొడ్డి ఎర్రజెండా పట్టి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు. అలాగే, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల హైదరాబాదులోని కోఠి ఉమెన్స్ కాలేజీని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా అమ్మాయిలకు ఉన్నత విద్యలో కొత్త అవకాశాలు కల్పించిందని చెప్పారు. చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, జిల్లా టీజీవో అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్, సంగారెడ్డి తహసీల్దార్ జయరాం, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష్, వెనుకబడిన తరగతుల జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్, జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు, రజక సంఘ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు ,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వెల్మకన్న గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 10 (తెలంగాణ దినపత్రిక)

కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో జన్మించిన చాకలి ఐలమ్మ ఆనాడు 1940లో నిజాం నిరంకుశ పాలనలో దొరలు దేశ్ పాండేలు, భూస్వాములు, పెత్తందారులు, నిజాం రాజుకు కప్పం కడుతూ గ్రామాల పై అధికారం చలయించేవారని, ప్రజలను వివిధ రకాల పన్నులను వసూలు చేస్తూ ప్రజలను పీడించి వెట్టిచాకిరి చేయించే వారని మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు. ఆనాటి రజాకారుల ఆగడాలను వారి దౌర్జన్యాలను ఎదిరించి పేద బడుగు వర్గాలను కాపాడి చిన్నచిన్న వర్గాల మీదికి వారు దండిస్తూ వస్తుంటే ఎదురించి పోరాడిన వీరనారి మన చాకలి



ఐలమ్మ, అని నిజాం రజాకార్లను తరిమి కొట్టిన వీర నారి చాకలి ఐలమ్మ గారు 1985 లో తనువు చాలించిన రోజని నేటికి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జోహార్ లు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్న గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, Dr శివ కుమార్, రజక సంఘం అధ్యక్షుడు మల్లేశం,



సభ్యులు చాకలి శేకరయ్య, నర్సింలు, వంపు బిక్షపతి, చిన్న బిక్షపతి, పెద్ద బిక్షపతి, మెంబర్ వెంకటేశ్, శేకులు, యాదయ్య , గ్రామస్తులు జాజాల వినోద్, కర్రోల నర్సింలు, గూడు, సాయి గౌడ్, జహంగీర్, శ్రీనివాస్, వెంకటయ్య, ఆశా వర్కర్ లు గ్రామ రజక సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ అని రజాకార్లకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిందన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గూడెపు రవి, పట్టణ అధ్యక్షులు గూడెపు బాలభూది, ఉపాధ్యక్షులు దీటి నర్సింలు,



కోశాధికారి కే రమేష్, ప్రధాన కార్యదర్శి ఎం అశోక్, ముఖ్య అతిథులుగా నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, గ్రామ పురోహితులు రాచర్ల



పార్థసారథి శర్మ, మాజీ ఎంపిటీసీలు ఏగదండి స్వామి, కోటయ్య గారి రవీందర్ రెడ్డి, నాయకులు అశోక్, రాజు, మీను తో పాటు ఇతర నాయకులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

**- రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు పుట్టం పురుషోత్తం పటేల్**

**- మున్నూరు కాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తా..**

**- స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపులు సత్తా చాటాలి**

**- రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్ పటేల్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలం లో మున్నూరు కాపు సభ్యత్వ నమోదు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు గంభీరావుపేట మండలానికి చెందిన రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ తెలంగాణలోనే వంద సభ్యత్వాలు మొట్టమొదలుగా పూర్తి చేసి హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో అందజే శారు అనంతరం రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్ మాట్లాడుతూ మొదటగా సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు, రాష్ట్రంలో లోని మన మున్నూరు కాపులను ఏకతాటిపై తీసుకురావాలని రానున్న స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపుల సత్తా చాటాలని దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు, మున్నూ రుకాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. మున్నూ రుకాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తానని మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి. మండల రాష్ట్ర జనాభాలో 24 శాతం ఉన్న



మున్నూరు కాపు కులస్థులు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో మగ్గుతు న్నారని అన్నారు. బీసీల్లో అన్ని కులాలకు కార్పొరేషన్లు పెట్టి వేలకోట్ల రూపాయల ఆర్థికసాయం చేస్తుండగా మున్నూరుకాపులకు ఆర్థికసాయం లేదని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో కాపులలం దరినీ ఏకతాటిపై తీసుకొస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పురుషోత్తం పటేల్ తో పాటు, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మ పటేల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్, గంభీరావు పేట ఆదర్శ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు సిరిపురపు రవి పటేల్, చత్రపతి శివాజీ మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ పటేల్, వేషాల చిన్న రామచంద్రం పటేల్, కొట్టె వెంకటేష్ పటేల్, కమటం శ్రీలత పటేల్, శైలజ పటేల్ తోపాటు కుల బాంధవులు పాల్గొన్నారు



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వారికివే మా నివాళులు

– రజక సంగం ఆధ్వర్యంలో నివాళులర్పించిన నాయకులు, ప్రజలు

కొడిమ్యాల, సెప్టెంబర్ 10: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండల కేంద్రంలో రజకులు సంగం సభ్యులు ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 40.వ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆమెకు ఘన నివాళులు అర్పించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చాకలి ఐలమ్మ త్యాగాలను, పోరాటాలను స్మరించుకున్నారు.నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యతిరేక తిరుగుబాటుకు ప్రతీకగా "తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చారిత్రాత్మకమైనది. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఆమె.భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత. ఆమె చేసిన తిరుగుబాటు ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తింది,"అని తెలిపారు. రజక సంగం సభ్యులు మాట్లాడుతూ,"ఐలమ్మ పోరాట చరిత్ర భావితరాలకు



తెలిసేలా చేయాలన్న ఉద్దేశంతో వర్ధంతిని ప్రతి సంవత్సరం జరుపుతున్నాం. ఆమె బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీక," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ రజక కుల సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొలన్ హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10:

జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 10–సీ లోని విజయ కో–ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ కమిటీ (ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ) ఎన్నికల్లో కొలన్ హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. మంగళవారం కాలనీ కల్చరల్ సెంటర్ హాల్‌లో జరిగిన ఎన్నికల్లో కొలను హన్మంత్ రెడ్డి ప్యానెల్ తరఫున పోటీ చేసిన 11 మందిలో 10 మంది విజయం సాధించారు. ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీలో నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి విజయం సాధించారు. మాజీ మంత్రి రెడ్యానాయక్‌పై గెలుపొందారు. మహిళా విభాగంలో వి. సీతామాధురి, ఓపెన్ క్యాటగిరీలో పి. గాయత్రీలత, కె. ముత్యం రెడ్డి, పి. రవీంద్ర, వై. రంగారావు, ఎం. సురేందర్ రెడ్డి, ఎన్. సూర్యప్రకాశరావు, ఏ. సందీప్ రెడ్డి, కొలన్ హన్మంత్ రెడ్డి గెలిచారు. రంజిత్ రెడ్డి ప్యానెల్‌లో అనుపమరెడ్డి మాత్రమే విజయం సాధించారు. మొత్తం 304 ఓట్లకు గాను 227 ఓట్లు పోలయ్యాయి. హన్మంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి ప్యానెల్‌లు పోటీపడగా, మేనేజింగ్ కమిటీకి 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో చీఫ్ అడ్వైసర్‌గా నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిని,




అధ్యక్షుడిగా కొలన్ హన్మంత్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎన్. సూర్యప్రకాశరావు, జనరల్ సెక్రటరీగా ఏ. సందీప్ రెడ్డి, కోశాధికారిగా వి. సీతామాధురి బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా కె. ముత్యం రెడ్డి, పి. రవీంద్ర, ఎం. సురేందర్ రెడ్డి, పి. గాయత్రీలత, సి. అనుపమరెడ్డి ఎన్నుకోబడ్డారు. ఈ ఎన్నికల్లో సినీ, రాజకీయ ప్రముఖులు ఓటు హక్కును వినియోగించారు.

# గాయత్రి మానసిక దివ్యాంగుల శిక్షణ కేంద్రానికి స్పైరల్ బైండింగ్ మిషన్ విరాళం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం సహకార నగర్ ప్రాంతంలోని గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న మానసిక వికలాంగులైన పిల్లల భవిష్యత్తు కోసం మరో సత్కార్యం చోటు చేసుకుంది. సమాజ సేవ పట్ల అంకితభావం కలిగిన గుడిష్ ఆనంద్, పాల్ సౌమ్య దంపతులు తమ సాయం అందిస్తూ కేంద్రానికి స్పైరల్ బైండింగ్ మిషన్‌ను డొనేట్ చేశారు. ఈ మిషన్ సహాయంతో పిల్లలకు స్పైరల్ బైండింగ్ పనిని ప్రాక్టికల్‌గా నేర్పించి, వారు భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలు పొందే విధంగా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తారని నిర్వాహకులు వెల్లడించారు. వికలాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో నిలబడేలా వృత్తి పరమైన శిక్షణ అవసరం అని, ఈ విరాళం ఆ దిశగా ముఖ్యమైన



ముందడుగు అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో కేంద్ర నిర్వాహకులు మాట్లాడుతూ మానసిక వికలాంగులైన పిల్లలు కూడా ఇతర పిల్లల మాదిరిగానే ప్రతిభ కలిగిన వారే. వారికి సరైన మార్గదర్శకత్వం, అవసరమైన సాధనాలు లభిస్తే వారు జీవితంలో ఎదగగలరు. ఈ స్పైరల్ బైండింగ్ మిషన్ ద్వారా పిల్లలు వృత్తి పరమైన పనులను నేర్చుకుని భవిష్యత్తులో ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారే



అవకాశం ఉంది. ఈ మిషన్‌ను విరాళంగా అందించిన గుడిష్ ఆనంద్, పాల్ సౌమ్యకి మనఃపూర్వక కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సిబ్బంది, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొని దంపతుల సేవా మనోభావాన్ని ప్రశంసిం చారు. ఇలాంటి దాతృత్వం సమాజంలో మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణ కల్పిస్తుందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# విప్లవ నారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి

నేరేడుచర్ల: సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట విప్లవనారి చాకలి ఐలమ్మకు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల జిల్లా అధ్యక్షుడు రాపోలు నవీన్ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిలక రాజు శ్రీను బీసీ జేఏసీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ నేరేడుచర్ల గ్రంధాలయం మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ మరియు పిల్లలమర్రి పుల్లారావు



మాట్లాడుతూ. భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన అసమాన పోరాటాలు నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని విసునూరు రామచంద్రారెడ్డి, చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ఆనాడు సంఘం ఇచ్చిన పిలుపును అందుకొని చేసిన పోరాట ఫలితంగా కౌలు రైతాంగానికి ఎంతో లాభం చేకూరిందని ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం వల్ల పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన ఘన చరిత్ర సాయిధ పోరాట యోధులదని కానీ నేడు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రజలందరూ గమనంలో ఉంచుకోవాలని నేడు యూరియా సరఫరా చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తప్పించుకుని తిరుగుతుందని యూరియా సరఫరా చేయటం చేతకాని వారికి కేంద్రంలో అధికారులు ఉండడం అవసరమా అని వారు ప్రశ్నించారు కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు యల్లబోయిన సింహాద్రి కొదమగుండ్ల నగేష్ ఇంజమూరి వెంకటయ్య అవిరేండ్ల నాగేందర్ అమరారపు పున్నయ్య బత్తిని శ్రీనివాస్ తక్కెళ్ళ నాగార్జున జిలకర రామస్వామి వల్లం కొండ హరిబాబు పిల్లుట్ల వెంకన్న పరికె భరత్ ఏసు మల్ల సతీష్ జంపాల వెంకన్న పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను జరుపుకోవడం శుభపరిణామం : రామకృష్ణగౌడ్

కూకట్‌పల్లి సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని ఫేస్ 2, విజయ్ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటైన వినాయక మండపాలను యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ సందర్శించారు. వినాయక నిమజ్జనం పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, డివిజన్ ప్రజలందరూ కలిసిమెలిసి సోదరభావంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా ఆనందోత్సాహాలతో వైభవంగా జరుపుకోవడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, భక్తులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ముస్తాబాద్ తహసిల్దార్ గా బోయిని రామచంద్రం



ముస్తాబాద్ సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక)

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి నూతన తహసిల్దార్ గా బోయిని రామచంద్రం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ గా విధులు నిర్వర్తించారు.

# పెండింగ్ పనులు పూర్తి చేసి వసతులు మెరుగుపరుస్తాం మందడి



కూకట్‌పల్లి సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి కేపీహెచ్‌బీ కాలనీలోని వివిధ ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు 114 డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. వసంత్ నగర్, 5వ ఫేస్, 6వ ఫేస్ లలో పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన అనంతరం వార్డ్ ఆఫీస్ మరమ్మతులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో కెసిఆర్ సారధ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించు కున్నామని, దాదాపు 80 శాతం పనులు పూర్తి చేసుకోగలిగామని చెప్పారు. పెండింగ్ లో ఉన్న పనులు కూడా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతూరి గోపి, పి.శ్యామలరాజు, నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 11న జిల్లాస్థాయి టీ.ఎల్.ఎం మేళా నిర్వహణ. జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక )

సెప్టెంబర్ 11న జిల్లాస్థాయి టీ.ఎల్.ఎం మేళా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవిబుధవారం ఒక ప్రకటనలో కోరారు.మండల స్థాయిలో జరిగిన టీ.ఎల్.ఎం మేళాలో ప్రతిభ కనబరిచిన 10మంది ఉపాధ్యాయులు (ప్రతి మండలానికి 10 మంది) జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 140 మంది ఉపాధ్యాయులు జిల్లా స్థాయి టీ.ఎల్.ఎం మేళ లో పాల్గొనాలని, జిల్లా స్థాయిలో 8టీ.ఎల్.ఎం లను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుం దన్నారు. మండల స్థాయిలో ఎంపికైన ప్రతి ఉపాధ్యాయులు ఒక టీ.ఎల్.ఎం ను మాత్రమే ప్రదర్శనకు తీసుకు రావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ముమ్మరంగా సాగుతున్న పారిశుధ్య పనులు.

– సహాయ సహకారాలు అందించిన గ్రామ యువకులు



తల్లాడ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10

మండలంలోని నూతన కల్లు గ్రూప్ కమిటీ ఆధ్వర్యంలో. బ్లీచింగ్ మరియు యితర పారిశుధ్య పనులు నిర్వహించిన గ్రామ కమిటీ యువకులు గ్రామంలో జ్వరాలు బాగా వస్తున్నాయి. ఇది గమనించిన గ్రామస్తులు వారి గ్రామం బాగుండాలిని నూతన కల్లు ప్రజాసేవకులం అనే గ్రూప్ ద్వారా సేవ కార్య క్రమాలు జరిపారు. గ్రామంలో బ్లీచింగ్ చల్లుతూ పారిశుధ్యం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు గ్రామం పారిశుధ్యం గ్రామప్రజలందరి బాధ్యత అని యువకులు మాట్లాడారు దోమల నివారణకు. త్వరలో దోమలు మందు కూడా ఈ గ్రూప్ ద్వారా అందుతుంది అని తెలిపారు ఈ కార్య క్రమనికి. అడపా అనీల్ తెనాలి దినేష్, పోలజు వినయ్, వీరబాబు.. గ్రూప్ సభ్యులు సాకారం తో జరిగింది..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## బియ్యం వితరణ చేసిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు



రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక)

సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కుటుంబానికి చెందిన నిరుపేద అయిన దూస రాకేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం రోజు 36వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, ఆకుల సత్య నారాయణ, కొక్కుల నర్సయ్య, అడిగోప్పుల దేవదాస్, దూస ఎల్లప్ప, జగిత్యాల మల్లేశం, సిరిగిరి శేఖర్, గాజెంగి అశోక్, శివరాత్రి రమేష్, గోక లక్ష్మీరాజం, గుంటుక మునేశ్వర్, గోక సురేష్ పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలోని చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు



తెలంగాణ పత్రిక. బోధన్. సెప్టెంబర్ 10

బోధన్ పట్టణంలోని చాకలి ఐలమ్మ బోధన్ రజక సంఘ అధ్యక్ష సభ్యులు చిత్రపటానికి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర మరువలేనిదని ఆమె చేసిన పోరాటాలు కొని ఆడారు చాకలి ఐలమ్మ వీరవనితగా తెలంగాణ ఉద్యమంలో తన ముఖ్యపాత్ర వహించి తెలంగాణ ప్రజలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన తమ ఉద్యమ బాటలో నడిపించిన చాకలి ఐలమ్మ యొక్క చరిత్రను పాఠ్యాంశాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చి భావితరాలకు తెలిసేలా చేసింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న రజక సంఘం అధ్యక్షుడు. మల్లెపూల ప్రభాకర్ మల్లెపూల నారాయణ మాచర్ల యాదగిరి పాలకొండ బాలరాజ్ బొట్టి కాడ శ్రీనివాస్ అశోక్ చింతకిందీ బాబయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి నూతన జి.ఎం.రాధాకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసిన హెచ్.ఎం.స్.నాయకులు.



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

మందమర్రి హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ మర్యాద పూర్వకంగా నూతన జి.ఎం రాధాకృష్ణ ను కలిసి మాట్లాడుతూ మందమర్రి ఏరియాకు నూతనవైభవం తేవాలని ఆర్కే ఓ.సి. ని , కేకే 6గనిని, శ్రావణపల్లి ఓ.సి. లను త్వరితగతిన వచ్చేలా చూడాలని తెలిపారు. అలాగే ప్రొడక్షన్ పెంచేలా కె.కె.ఓ.సి. బొగ్గుఉత్పత్తి పెరిగేలా చూడాలని మందమర్రి కార్మికుల భయాందోళనను పోగొట్టి మందమర్రి ఏరియాకు పునర్వైభవం తేవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి, శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి. బ్రాంచ్ సెక్రటరీ అశోక్ కుమార్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జాగృతి భువన్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బోనాల శ్రీనివాస్, థామస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంగన్వాడి కేంద్రాలకు భూమి పూజ



తంగళ్ళపల్లి సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక)

తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి, బద్దనపల్లి గ్రామాలలో నూతన అంగన్ వాడి కేంద్రాలకు భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి అంగన్వాడి భవనాలకు సుమారు 12 లక్షల రూపాయలు మంజూరు కాబడ్డాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల నరసింగం గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ,డైరెక్టర్లు బాలు,పరుశురాం,అంగన్వాడీ సూపర్వైజర్ సుష్మిత,మండల ఏ ఈ మహేష్,మండల విద్యాధికారి రాజు, నాయకులు లింగాల భూపతి, శ్రీకాంత్ గౌడ్,సుద్దాల శ్రీనివాస్,కళ్లెం మధు, ఎగుర్ల ప్రశాంత్, గుగ్గిళ్ళ అభి, ప్రశాంత్ ,మల్లేష్, ఎల్లయ్య గ్రామ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- ఆలయ టికెట్లు ఇక ఆన్లైన్లో
- ఆలయానికి 500 మీటర్ల పరిధిలో రియల్ ఎస్టేట్ నిషేధం..
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ఆలయాన్ని సందర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక )

ఓదెల శ్రీ.మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అభివృద్ధి కోసం తీసుకునే చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ తో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు అంతకు ముందు ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే కలెక్టర్ కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు తదుపరి ఎమ్మెల్యే, కలెక్టర్ లకు అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూనెలరోజుల్లోగా ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. ఆలయం పరిసరాలలో 500 మీటర్ల లోపు భూములలో నిర్మాణాలు గానీ, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు గాని చేయరాదన్నారు. ఆలయ భవిష్యత్తు అవసరాల కోసం అందరు సహకరించాలని కోరారు. జిల్లాలోని ఈ అతిపెద్ద ఆలయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని, ఆలయ ప్రిన్సెస్ లో రోడ్డు పై సెంట్రల్ లైటింగ్ డివైడర్ లను నిర్మిస్తామన్నారు. ఓదెల ఆలయానికి సంబంధించి అన్ని రకాల టికెట్లను ఇక ఆన్లైన్లో విక్రయించాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఒగ్గు పూజారుల కోసం ఆలయ టికెట్ల పై ఆదాయాన్ని 25 శాతం నుండి 35 శాతానికి పెంచి అందించనున్నట్టు చెప్పారు. ఆలయ అభివృద్ధికి పూర్తి పారదర్శకతో పని చేయాలని ఆయన పాలకమండలికి సూచించారు. ఆలయ అభివృద్ధికి పూర్తి వ్యవస్థీకృత చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తాను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుమన్ రెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈవో, ఆలయ కమిటీ డైరెక్టర్లు మాజీ ప్రజాప్రతి నిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ






ఏటూరునాగారం(ములుగు)సెప్టెంబర్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్

ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేస ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి హాజరైన అధికారులు, సంఘ నాయకులు, ప్రజాప్రతి నిధులు ఆమె వీరోచిత గాథను స్మరించుకున్నారు. బీసీ వెల్ఫేర్ అధికారి తుల రవి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో మహిళా శక్తి ప్రతీకగా నిలిచారు. భూస్వాముల దౌర్జన్యాలకు తలొగ్గ కుండా రైతుల పక్షాన నిలబడి పోరాడారు. ఆమె త్యాగస్ఫూర్తి, ధైర్యసాహసాలు ఇవాళ్టి తరానికి గొప్ప స్ఫూర్తి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం మాకు గర్వకారణం" అని తెలిపారు. అలాగే ఆయన ఐలమ్మ చరిత్రను విద్యార్థులకు పరిచయం చేయాలని, పాఠశాలల్లో ఆమె వీరోచిత పోరాటాలను ప్రత్యేక వ్యాసాల రూపంలో బోధించాలని సూచించారు. రజక సంఘం నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా, తెలంగాణ రైతాంగ పోరాటానికి చిహ్నంగా నిలిచారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది"అని అన్నారు. కార్యక్రమంలో రజక సంఘ నాయకులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, బీసీ సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఐలమ్మను స్ఫూర్తి ప్రదాతగా స్మరించుకోవాలని, ఆమె ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో మణికంట రజక సంఘం అధ్యక్షుడు మరియు చాకలి ఐలమ్మ వర్ధంతిజయంతి కమిటి అధ్యక్షుడు నగరపు రమేష్ మణికంట రజక సంఘం ప్రధాన కార్యదర్శి చాపర్తి రాజు, మణికంట రజక సంఘం కోశాధికారి ఎన్నిండ్ల మహేందర్, ఉపాధ్యక్షుడు పరికిరాల రవి, సహాయ కార్యదర్శి గూడెళ్ళి ఓదెలు, సలహాదారులు నేరెళ్ళ శంకర్, మరియు జాలిగం శ్రీనివాస్ అధ్యక్షుడు మోగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు సారంగ పాణి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, మానస, సాదలు, కుమారస్వామి, ప్రతాప్, మరియు నాల్గోవ తరగతుల ఉద్యోగులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ రెడ్డి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 10

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీళ్ళ బావి సమీపంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు హైదరాబాద్ రాష్ట్రంలో నైజాం సర్కార్ రజాకర్ల నిరంకుశ త్వాన్ని ఎదిరించి పోరాడిన వీర మహిళ చాకలి ఐలమ్మ. ఆనాడు నైజాం ప్రభుత్వంలో రజాకర్ల దాడులు అరాచకాలు ఒకవైపు ఉంటే వారికి అండగా నిలిచే భూస్వామ్య వర్గాలు వారు కూడా సమాజంలోని నిరుపేద వర్గాలు దళితులు బలహీన వర్గాలు అల్ప సంఖ్య వర్గాలు అందరి పై దాడులు చేసే అటువంటివారు. భూ స్వాముల చేతిలో ఉండే అటువంటి వేలాది ఎకరాలు సాగు చేసేది నిరుపేద వర్గాలైనా ఆ భూమిపై ఆధిపత్యం భూస్వామ్య వర్గాలకు ఉండడంతోని చేసిన కష్టానికి కూలి కూడా గిట్టుబాటు అయ్యేది కాదు. అటువంటి పరిస్థితులలో చాకలి ఐలమ్మ నిరుపేద వర్గాల పక్షాన అండగా నిలిచి ఎవరైతే చేస్తారో హక్కులు కల్పింప చేయబడాలి అనే నినాదంతో భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేపట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ అని చెప్పక తప్పదు. అటువంటి రజకబిడ్డ చాకలి ఐలమ్మ ఈరోజు మన మధ్యలో లేకున్నప్పటికీ పోరాట స్ఫూర్తి తెలంగాణకు ఆనాటి నుండే వచ్చింది. ఒకవైపు దేశ స్వాతంత్ర ఉద్యమం ఇంకోవైపు నైజాం వ్యతిరేక పోరాటం రజా కర్ల దాడులు ఎదిరించడం ఇవి అన్నింటిని మనం తట్టుకొని నీలదొక్కుకున్న తదుపరి తెలంగాణ ప్రాంతం హైదరాబాద్ రాష్ట్రం నుండి విడిపోయి ఆంధ్ర రాష్ట్రంలో విలీనం కావడంతో ముందుగా ఉన్నటువంటి నైజాం ఆధిపత్యం పోయి మళ్లీ ఆంధ్ర ప్రాంత వాస్తవ్యుల ఆధిపత్యం వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పాటు కాబడాలి అని ఆలోచన తో చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవడం ఇవాళ ఉద్యమం సఫలికృతమై సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చే ఘనత కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీకి దక్కుతుంది. తెలంగాణ రాష్ట్రాన్ని అయితే ఏర్పాటు చేసుకోగలిగాం తెలంగాణ రాష్ట్రంలో ఆశించిన ఫలాలు పొందడం దానికి అనుగుణంగా మరొక సామాజిక ఉద్యమాన్ని చేపట్టే పరిస్థితి ఆసన్నమవుతుంది అని చెప్పక తప్పదు. సమాజంలో ఉండే నిరుపేద వర్గాలు దళితులు గిరిజనులకు రాజ్యాంగం రక్షణ హక్కులు కల్పింప చేయడం జరుగుతుందో అలాగే సమాజంలోని బలహీన వర్గాలకు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు సూచించిన రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా వారికి రిజర్వేషన్ ప్రత్యేకంగా కల్పించాలని భావన తలంపుతోని రాహుల్ గాంధీ యావత్ దేశంలో పర్యటన చేపట్టి తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వెనుకబాటుతనానికి గురవుతున్న బలహీన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పించబడాలి చట్టాన్ని రూపొందించుకుని ముందుకు పోవడం జరుగుతుంది. రాజకీయంగా కానీ సామాజిక స్ఫూర్తి తో సామాజిక వెనుకబాటు తనానికి గురవుతున్న బలహీనవర్గాలకు అండగా నిలిచే విధంగా రిజర్వేషన్ సౌకర్యాలు కల్పింప చేయాలని ముందుకు పోవడం జరుగుతుందో దాన్ని అడ్డుకోవడం కొరకు నిరంకుశ భూస్వామ్య వర్గాలు అడ్డుచెప్పే ప్రయత్నం చేస్తుంది అయినా కానీ ఆత్మస్థైర్యంతో రాహుల్ గాంధీ నాయకత్వంలో ముందుకు పోతాం. అలాగే నిరుద్యోగ యువతకు సంబంధించినటువంటి ఉద్యోగ అవకాశాల కల్పన ప్రధానం. ఉద్యోగ అవకాశాల కల్పనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకానికి సంబంధించి చేపడుతున్న చర్యలలో కొన్ని లొసుగులు ఆ లొసుగులు మరి వాటిని అధిగమించే విధంగా పారదర్శకంగా అర్హతకు అనుగుణంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పింపచేయడం బాధ్యతగా భావించాలి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ అటానమస్ స్వాతంత్ర సంస్థగా భావించినా గానీ అది ప్రభుత్వ నిబంధన మేరకే అమలు చేయాల్సి ఉంటుంది. ఏ విధమైన అపోహలకు తావు లేకుండా నియామకాలు చేపట్టాల్సిన బాధ్యత పబ్లిక్ సర్వీస్ కమిషన్ పై ఉంటుంది ప్రస్తుతం భిన్న అభిప్రాయం వెలబడుతున్న తరుణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పారదర్శకంగా తీర్చిదిద్దే విధంగా నిరుద్యోగ యువతకు ఒక ఆత్మ విశ్వాసం కలిగించాలి వారి అర్హతకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు ఏ విధమైన పక్షపాతాలు లేకుండా నిష్పక్షపాతంగా వారికి అవకాశం పొందబోతున్న అటువంటి భావన కల్పించబడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతలో విశ్వాసాన్ని నింపే బాధ్యత మనపై ఉంది పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకం చేపట్టే అన్ని కూడా పారదర్శకంగా చేయడం జరుగుతుంది అని ఒక విశ్వాసాన్ని కల్పించే బాధ్యత మనపై ఉంది. చాకలి ఐలమ్మ వర్ధంతి వారు మన అందు లేకున్నా గాని వారి ఆశయాలు వారి ఆలోచన విధానం వారి ధైర్య సాహసాలు ఆనాడు నైజాం ప్రభుత్వం నుండి దాస్య సుంకాలు ఏ విధంగా విడిపించుకోవడం జరిగిందో తెలంగాణ రాష్ట్రాన్ని కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రజల భాగస్వామ్యంతో రాజీవ్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

మందమర్రిలో పటిష్టమైన భద్రత దిశగా ప్రజా భాగస్వామ్యంతో రాజీవ్ నగర్ కాలనీలో 9 సీసీ కెమెరాల ఏర్పాటు, పట్టణంలో నేరాల నియంత్రణే లక్ష్యంగా, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా మందమర్రి పోలీసులు ప్రజల భాగస్వామ్యంతో 9 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. "కమ్యూనిటీ పోలీసింగ్"లో భాగంగా, స్థానిక ప్రజలు మరియు కాలనీ సంక్షేమ సంఘం సహకారంతో రాజీవ్ నగర్ కాలనీలో 9 అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ నిఘా నేత్రాలను మందమర్రి ఎస్సై రాజశేఖర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, "ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని నేర రహిత సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది," అని నొక్కిచెప్పారు. ఇది



పోలీసుల కార్యక్రమం కాదని, ప్రజల చొరవ, సహకారంతో రూపుదిద్దుకున్న విజయవంతమైన ప్రయత్నమని ఆయన కొనియాడారు. రాజీవ్ నగర్ కాలనీ వాసులు చూపిన స్ఫూర్తి అభినందనీయమని ప్రశంసించారు. కాలనీకి 24/7 భద్రతా కవచం కొత్తగా ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాల వ్యవస్థ రాజీవ్ నగర్ కాలనీకి ఒక భద్రతా కవచంలా పనిచేస్తుంది. దీనివల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు: కాలనీలోని ప్రధాన రహదారులు, కూడళ్లపై నిరంతర నిఘా. అనుమానిత వ్యక్తుల కదలికలను పసిగట్టి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం. దొంగతనాలను నివారించడం, నేరస్తులను వేగంగా గుర్తించి పట్టుకోవడం. ఏదైనా సంఘటన జరిగినప్పుడు, రికార్డయిన ఫుటేజ్ ద్వారా బలమైన సాక్ష్యాధారాలు సేకరించడం. కాలనీ వాసులలో భద్రతా భావాన్ని పెంపొందించి, నిర్భయంగా జీవించే వాతావరణాన్ని కల్పించడం. అందరికీ ఆదర్శం. ముందుకు రావాలి రాజీవ్ నగర్ కాలనీ వాసులు చూపిన చైతన్యం పట్టణంలోని ఇతర కాలనీలకు ఆదర్శమని ఎస్సై రాజశేఖర్ అన్నారు. సురక్షితమైన మందమర్రి కోసం, ప్రతి కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కొడిమ్యాల మండలంలో వివో ఏ.ల సమీక్షా సమావేశం

- యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ ముఖ్య అతిథిగా పాల్గొనడం

కొడిమ్యాల, సెప్టెంబర్ 10: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండల కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివో ఏ.ల సమీక్షా సమావేశం విజయ వంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశాని కి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సంజీవ్ ముఖ్య అతిథిగా హాజరై కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అర్హత ఉన్న సంఘాలకు రుణాలు అందేలా చూసుకోవాలని, అవసరమైన అన్ని డాక్యుమెంట్లు సమర్పించి ఎన్.వి .ఏ.లు లేకుండా కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నమో డ్రోన్ పథకానికి సంబంధించిన





వివరాలను కూడా ఆయన పాల్గొన్న వివో ఏ.లతో పంచుకున్నారు. ఇక మండలానికి ఇటీవలే నియమి తులైన ఏపీఎం మల్లేశంను, సీసీలను యూనియన్ బ్యాంక్ వారు శాలువా కప్పి,సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సంజీవ్‌తో పాటు, ఆర్డిఓ గజానన్, గోల్డ్ అప్రైజర్ ముమ్మాడి స్వామి, ఏపీఎం మల్లేశం, సీసీలు శ్రీనివాస్, వీరకుమార్, స్వరూప, కమల కుమారి, మండల సమాఖ్య అధ్యక్షులు పద్మ, మండల సిబ్బంది. అన్ని గ్రామాల వివో ఏ.లు పాల్గొన్నారు.

# దివ్యాంగుల జీవన ప్రమాణాలు పెంపు పై సర్కార్ ప్రత్యేక దృష్టి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

దివ్యాంగుల జీవన ప్రమాణాల పెంపుతోపాటు వారికి జీవనోపాధి కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్టగిరిజన, మైనారిటీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్.ఏం.డి కాలనీ లో స్వాతంత్ర సమర యోధుల ట్రస్టీ ఆధ్వర్యంలో నడుపుతున్న మానసిక వికలాంగుల పాఠశాలలో ఎల్వీ.ప్రసాద్ కంటి ఆసుపత్రి సిద్దిపేటశాఖ వారిచే బుధవారం నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యాంగుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా దివ్యాం గుల జీవన ప్రమాణాలను పెంచడంతోపాటు వారికి జీవనోపాధి కల్పించడం కోసం 50 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు చెప్పారు. ఉదాత్తమైన ఉద్దేశంతో మానసిక వికలాంగుల పాఠశాలను నిర్వహిస్తున్న స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ సభ్యులను మంత్రి అభినందించారు. సేవా భావంతో నిర్వహిస్తున్న ఇలాంటి పాఠశాలలకు ప్రభుత్వ ప్రోత్సాహం తప్ప కుండా ఉంటుందన్నారు. తాను మంత్రినయ్యాక కరీం నగర్‌లోని మానసిక వికలాంగుల పాఠశాలకు





చేయూతనందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి పాఠశాలను పట్టించుకోకపోవడం చాలా బాధాకర మని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడూ ఈ పాఠశాలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. పాఠశాలలో పని చేస్తున్న సిబ్బంది జీత భత్యాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో తనకు చోటు దక్కడం వెనుక మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కృషి ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.దివ్యాంగులను ప్రేమతో ఆదరించాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు దాతలు ముందుకు రావల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మానసిక వికలాంగులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఈ సందర్భంగా మంత్రిని కోరారు. దివ్యాంగుల పాఠశాల ను నిర్వహిస్తున్న సమరయోధుల ట్రస్ట్ ను ఆయన అభినందించారు. దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా ప్రత్యేక నిధులు ఇస్తున్నామని రాష్ట్ర మానసిక వికలాంగులశాఖ డైరెక్టర్ శైలజ చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 వేలకు పైగా దివ్యాంగులు ఉన్నార న్నారు. బాలభరోసా కార్యక్రమంతో ప్రత్యేకంగా సర్వే చేయించి, 5 ఏళ్లలోపు దివ్యాంగులైన పిల్లలను గుర్తించి వారికి సరైన చికిత్స అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమర యోధుల ట్రస్ట్ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ మహాసభ

- మండల అధ్యక్షులు వజ్రమాల, ప్రధాన కార్యదర్శి టి స్వప్న, కోశాధికారి అనసూయ

తెలంగాణ పత్రిక -10 సెప్టెంబర్:-

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజునా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో మండల అధ్యక్షులు వజ్రమాల,ప్రధాన కార్యదర్శి టి స్వప్న, కోశాధికారి అనసూయలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ ఐటియుసి జిల్లా ప్రధాన






కార్యదర్శి సిర్ర దేవేందర్ ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు ఇచ్చోడా మండల ఏఐటీయూసీ కార్యదర్శి కల్లేపల్లి గంగయ్యలు మరియు అంగన్వాడి టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెచంద్రకళ హాజరై ఈ కార్యక్రమం లో విజయవంతం చేశారు.

# జిల్లాస్థాయి ఖో ఖో జట్టుకు ఎంపికైన బచ్పన్ స్కూల్ విద్యార్థులు

యాదాద్రి జిల్లా, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

భువనగిరి పట్టణ కేంద్రంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో అండర్ 14 విద్యార్థుల మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో బచ్పన్ స్కూల్ విద్యార్థులు ఖో-ఖో జట్టులో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనారు .పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థులు ఏ దీక్షిత ,శివాని, ఎండి సిఫా,హరీమ్, డి కుశాల్‌లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల బచ్పన్ స్కూల్ చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి, ప్రిన్సిపల్ బి జోసెఫ్,పిఈటి పొన్నాల హరికృష్ణలు విద్యార్థులను అభినందించారు .ఈ సందర్భంగా చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఆటల యందు కూడా శ్రద్ధ చూపుతున్నామని, విద్యార్థులు చదువులతోపాటు ఆటలలో మంచి ప్రతిభ కనబరిచి రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.



## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ

- విగ్రహం ఆవిష్కరించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 10

చాకలి ఐలమ్మవర్ధంతి సందర్భంగా బండలింగపూర్ గ్రామంలో ఐలమ్మ విగ్రహన్ని ఆవిష్కరించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో అణగారిన వర్గాల ఆత్మగౌరవం, ధైర్యం,పోరాటానికి ప్రతీకగా నిలిచిన విప్లవ నారి చాకలి ఐలమ్మ అని తెలిపారు. భూస్వాముల అణచివేతకు ఎదురొడ్డి, రైతుల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన ఆమె వీరోచిత గాథ ఎప్పటికీ మరువలేనిదని సమానత్వం,న్యాయం కోసం ఆడపిల్ల కూడా అణగరలేదని నిరూపించిన అరుదైన యోధురాలని,చాకలి ఐలమ్మ గారి జీవితం నేటి తరానికి ఆదర్శమని, సమాజంలో సమానత్వం నెలకొల్పడం, బలహీన వర్గాల కోసం ఐలమ్మ పోరాటం మనకు ఎల్లప్పుడూ ప్రేరణనిస్తుంది అని అన్నారు. చాకలి ఐలమ్మ ఆత్మస్ఫూర్తి తరతరాలకు వెలుగునిచ్చే జ్యోతి కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

- మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన చల్లా



ఆత్మకూర్ సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక):

పరకాల నియోజకవర్గం లోని బిఆర్ఎస్ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి ఆపదలో అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఓ ప్రకటనలో అన్నారు. బుధవారం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్న పరకాల మాజీ జడ్పిటిసి సిలివేరు మొగిలిని బుధవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మొగిలి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు.మొగిలి కుటుంబానికి అన్నివిధాల ఆదుకుంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు.

## సంగారెడ్డి ఐలమ్మ జీవితం నేటి యువతకు స్ఫూర్తి

సంగారెడ్డి సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి పట్టణంలోని ఐలమ్మ జీవిత నేటి యువతకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ జీవితం నేటి యువతకు పూర్తి దయకమని టీజీఐ ఐచైర్పర్సన్ నిర్మలారెడ్డి అన్నారు తెలంగాణలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం పూలమాలలు వేసి



నివాళులర్పించారు ఐలమ్మను పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని టీజీఐ ఐ సి పిలుపునిచ్చారు. వీరనారి ఐలమ్మ చేసిన పోరాటంలో ఆమెను గర్వించదగ్గ విషయమని అందరూ తెలుసుకోవాల్సిన విషయమని ఐలమ్మ వర్ధంతి దినోత్సవం వేడుకల్లో నేటి స్ఫూర్తికి యువతకు మేలుకొలుపుగా ఉండాలని తెలియజేశారూ ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్క మహిళ గాని మగవారుగాని ముందడుగు వేసిసమాజంలో జరుగుతున్నటువంటి అరాచకాల పై పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐలమ్మ పుట్టినప్పటి నుంచి విరోచితంగా పోరాట యోగాలుగా నిలిచినటువంటి ఐలమ్మను ప్రస్తుతం ఉన్న ప్రజాస్వామ్య బద్ధంగా ఆమెకు నివాళులు అర్పిస్తున్నామని కొని యాడారు. ఐలమ్మ లాంటి మనసులో ఉంటే తెలంగాణలో మంచి పోరాట యోధులు మరియు ఆమె లాంటి మనసు పూర్తిగా ఉండాలని కోరుకుం టున్నారు. ఏది ఏమైనా ఐలమ్మ గారి పోరాటానికి తెలంగాణ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## గుండాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి.

గుండాల తెలంగాణ పత్రిక ప్రతినిధి: ( యాదాద్రి)

వీరనారి చాకలి ఐలమ్మ 40 వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకార్లను తరిమికొట్టి ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటపాటిమా నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సింగారం ఉప్పలయ్య, సుడిగాల రమేష్, దూదిగాని నాగరాజు, సునీత కొడపర్తి భాస్కర్, కనకయ్య, శేఖర్, వట్టిపల్లి సోమరాజ్, సింగారం రమేష్, నవనీత వెంకన్న నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## యూరియా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఏడిఏ



తుర్కపల్లి, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

రైతులు యూరియా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ శాంతి నిర్మల అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలోని రైతు వేదికలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో యూరియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంధ మల్ల, వీరారెడ్డి పల్లి రెండు సెక్టార్ల రైతులకు యూరియా ఇబ్బందులు లేకుండా యూరియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుర్కపల్లి పిఏసిఎస్ కు దూరంగా ఉన్న గ్రామ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీరారెడ్డిపల్లిలో విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో 220 యూరియా బస్తాలను అందుబాటులో ఉంచినట్లు ప్రతిరోజు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రెండు ఎకరాలకు ఒక్క బస్తా చొప్పున పంపిణీ చేస్తామని, రైతులు ఇబ్బందులకు గురికా వద్దని, రైతులకు సరిపడే యూరియా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఏఈఓ తిరుమలరావు, పిఏసిఎస్ సీఈవో నారా రమేష్, బోరెడ్డి జనార్ధన్, రైతులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయం మాధవరం రంగారావు



కూకట్‌పల్లి సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

వీరవనిత చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని వివేకానందనగర్ 122 డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా డివిజన్ పరిధిలోని ఈనాడుకాలనీలో ఆమె చిత్రపటానికి బుధవారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ, కార్మిక ఉద్యమాల్లో ఆమె త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వంటి పోరాట యోధురాలి వల్లే తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు సాధించగలిగిందని, పేదల కోసం, అణగారిన వర్గాల కోసం ఆమె చేసిన త్యాగాలను ఎప్పటికీ మరవలేమని సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ ఐలమ్మ ఆశయ సాధనకై పాటుపడాలని ఈ సందర్భంగా రంగారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ గా కొలనుపాక సీతారామారావు

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక)

నల్గొండ జిల్లాలో స్పెషల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కే.సీతారామరావును రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ సూర్యపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళ వారం రాష్ట్ర రెవెన్యూ శాఖ జీవో ఎంఎస్ నెంబర్ 377ను విడుదల చేస్తూ సూర్యాపేట జిల్లాలో ఖాళీగా ఉన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ పోస్టులో కే.సీతా రామా రావును బదిలీ పై నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీతారామారావు నల్గొండ జిల్లాలో స్పెషల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## రాములమ్మ దశ దిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

సత్తుపల్లి, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)



దమ్మపేట మండల నాగుపల్లి గ్రామంలో బుధవారం జరిగినపామాయిల్ డివిజనల్ ఆఫీసర్ రాధాకృష్ణ మాతృమూర్తి నాయుడు రాములమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజక వర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కందిమల్ల కృష్ణ రావు, నాగుపల్లి, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆపన్నులకు అభయస్తంగా సీఎంఆర్ఎఫ్

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్10(తెలంగాణ పత్రిక)



ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూర్ మండల పరిషత్ సమావేశమందిరంలో మండలానికి చెందిన 100 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వంద మందికి 19వ విడతలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 33.31లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, తాళ్లపల్లి నరేశ్, మడుపు ప్రేమ్ కుమార్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, కనకం అశోక్, వాల అంజుత్ రావు, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్, కనకం కుమార్, మాతంగి సహదేవ్,ఎన్ బాపురావు, ఏగోళం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ చందా ఇవ్వలేదని కుటుంబాలు బహిష్కరణ

తెలంగాణ పత్రిక బ్యూరో (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 10



జగిత్యాల జిల్లా రూరల్ మండలం కల్లెద గ్రామంలో అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది.గణేష్ చందా ఇవ్వలేదన్న కోపంతో నాలుగు కుంటుంబాలను కుల బహిష్కరణ చేశారు.నలుగురు యువకులు, వారి కుటుంబాలను గ్రామ కుల పెద్దలు బహిష్కరించడం మానవ హక్కుల ఉల్లంఘనగా తీవ్ర చర్చనీయాం శమైంది. ఈ ఘటన గ్రామాన్ని మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురి చేసింది.వివరాల్లోకి వెళితే, గ్రామంలో ఓ కులానికి చెందిన వారు చందాలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిం చారు.గణేష్ విగ్రహం నిమజ్జనం పూర్తయిన ఉత్సవాల నిర్వాహకులు, గ్రామ కుల పెద్దలు గాలి పెల్లి అరుణ్, గంగ లచ్చయ్య, అంజి, సూర్యవంశీలను ఒక్కొక్కరిని రూ.1,116 చందా ఇవ్వాలని డిమాండ్ చేశారు.అయితే ఆ మొత్తం చెల్లించలేదన్న కారణంతో వారిని కుల బహిష్కరణకు గురి చేశారు. ఈ బహిష్కరణ నిర్ణయం ఇంతటితో ఆగలేదు.కుల పెద్దలు మరింత అమానుషంగా వ్యవహరించి గ్రామం లో ఎవరైనా బహిష్కృతులైన ఈ కుటుంబాలతో మాట్లాడినా, పలకరించినా, ఏ రకంగా నైనా సహకరి ంచిన 25 వేల జరిమానా విధిస్తామని బహిరంగంగా చాటింపు వేశారు. డబ్బు శబ్దాలతో ఈ హెచ్చరికను గ్రామమంతా ప్రచారం చేయించారు.ఈ నియమం అక్షరాలా అమలు కావడంతో, బహిష్కరణకు గురైన కుటుంబాలు తీవ్రమైన సామాజిక ఒంటరితనాన్ని ఎదుర్కొంటున్నాయి. గ్రామ పెద్దల నిర్ణయం మానవ హక్కులకు పూర్తిగా విరుద్ధంగా ఉందని,ఇది సమాజంలో నివసించే వారి భవిష్యత్తును అంధకారం లోకి నెడుతుందని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ చర్యల వెనుక ఉన్న ఉద్దేశ్యం, వాటి చట్టబద్ధత పై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్త మవుతోంది. ఆధునిక సమాజంలో ఇలాంటి అమానవీయ ఆచారాలు, కుల బహిష్కరణలు ఎంత వరకు సమంజసమని, వాటిని నియంత్రించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై పెద్ద చర్చ ప్రారంభమైంది. సామాజిక న్యాయం, మానవ హక్కులు, సాంప్రదాయ ఆచారాల మధ్య ఉన్న విభేదాలను ఎత్తి చూపుతోంది. ఈ ఘటన పై అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందోనని స్థానికులు ఎదురు చూస్తున్నారు.

# ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

- గోదావరి పుష్కరాల ఏర్పాట్ల సన్నద్ధత పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్10( తెలంగాణ పత్రిక )



ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గోదావరి పుష్కరాల ఏర్పాట్ల సన్నద్ధత పై అదనపు కలెక్టర్లు డి. వేణు, జే.అరుణ శ్రీలతో కలిసి సంబంధిత అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలను పెద్దపల్లి జిల్లా పరిధిలో ఘనం గా చేసేందుకు పక్కా కార్యాచరణ తయారు చేయాల ని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో గోదావరి నది పుణ్య స్నానాలు ఎక్కడ జరుగుతాయి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్నాన ఘాట్‌ల సంఖ్య, నూతనం గా స్నాన ఘాట్ నిర్మాణ ప్రతిపాదనల తయారీ అంశాల పై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. గతంలో పెద్దపెల్లి జిల్లాలో సుందిళ్ల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, సమ్మక్క సారలమ్మ జాతర గోదావరిఖని, మంథని గౌతమేశ్వర ఆలయం, సమ్మక్క సారలమ్మ జాతర గోలివాడ, ప్రాంతాలలో స్నానాల ఘాట్లతో పుష్కర స్నానాలు జరిగాయని కలెక్టర్ తెలిపారు. గోలివాడ స్నానాల ఘాట్ దెబ్బ తిన్నందున నూతన ఘాట్ నిర్మాణం, గౌతమేశ్వర ఆలయం వద్ద ప్రస్తుతం ఉన్న స్నానాల ఘాట్ కు అదనంగా మరో ఘాట్ సురబండేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. గత పుష్కరాల సమయంలో వచ్చిన భక్తుల సంఖ్య, పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో ఎంత మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారో అంచనా వేస్తూ దానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమా వేశంలో జడ్పీ సీఈవో నరేందర్, గోదావరిఖని ఏసిపి రమేష్, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్డీ పట్టాను అందుకున్న అధ్యాపకులకు ఘనమైన సన్మానం

- ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆచి శ్రీనివాస్

తెలంగాణ పత్రిక- బోథ్ ఆర్ సి -10 సెప్టెంబర్:-





అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేసేటువంటి ఇద్దరు అధ్యాపకులు సరిత రాణి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ రామానంద తీర్థ మరాఠవాడ యూనివర్సిటీ నాందేడ్నుండి కెమిస్ట్రీలో "సింథసిస్ క్యారెక్టరైజేషన్ అండ్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ బయోలాజికల్ యాక్టివిటీస్ ఆఫ్ షిఫ్ట్ బేసిస్ అండ్ దేర్ ట్రాన్సిషన్ మెటల్ కాంప్లెక్స్" అనే అంశంపై డాక్టర్ దిలీప్ కె స్వామి పర్యవేక్షణలో పి హెచ్డి పట్టాను పొందారు. అదేవిధం గా జె. తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ "ఎఫెక్ట్ ఆఫ్ బిస్మత్ ఆక్సైడ్ ఆన్ ఫిజికల్ థర్మల్ స్పెక్ట్రోస్కోపిక్ అండ్ రేడియేషన్ సీలింగ్ ప్రాపర్టీస్ ఆఫ్ బోరేట్ బేసిక్ గ్లాసెస్" అనే అంశంపై ప్రొఫెసర్ ఎం ప్రసాద్ పర్యవేక్షణలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఫిజిక్స్ సబ్జెక్టులో పిహెచ్ డిపట్టాను పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆచి శ్రీనివాస్ మరియు కళాశాల అధ్యాపక బృందం వారిద్దరినీఘనంగా సన్మానించారు.ప్రస్తుతం కళాశాల లో మొత్తము ఏడుగురు అధ్యాపకులకు ఇప్పటివరకు పి హెచ్ డి పట్టా లభించినట్లు అతి త్వరలో మిగతా నలుగురు కూడా పి హెచ్ డి పట్టాలు పొందబోతు న్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# మున్సిపల్ కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పురపాలక సంఘం ఆఫీస్ లో సత్తుపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణం లో 100 రోజుల కార్యాచరణ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత,డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని మున్సిపల్ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కరీంనగర్ దత్త పుత్రుడు విశ్వనాథ

**కరీంనగర్ సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక) :**

సాహితీ క్షేత్రంలో శిఖర స్థాయికి ఎదిగిన జ్ఞానపీఠ పురస్కార గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ కరీంనగర్ జిల్లాకు దత్త పుత్రుడని సాహితీవేత్త గంద్ర లక్ష్మణరావు పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విశ్వనాథ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన, విశ్వనాథకు కరీంనగర్ ప్రాంతంపై ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ప్రాంతీయ సంస్కృతి, భాష, అస్తిత్వాన్ని విశ్వనాథ గౌరవించారని, అందువల్లే ఆయనను సాహితీ లోకం కరీంనగర్ దత్త పుత్రుడిగా భావిస్తోందని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానాచార్యులు ఆచార్య కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ, విశ్వనాథ వంటి మహనీయ సాహితీ వేత్తల వలన కళాశాల సాహిత్య కల్పవృక్షంగా



మారిందని పేర్కొన్నారు. తెలుగు విభాగాధిపతి డా. బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్వనాథ సంప్రదాయంలో విప్లవాత్మక భావాలు కలిగిన వ్యక్తి అన్నారు. అనంతరం విశ్వనాథ సాహిత్య ప్రశ్నావళిలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి నీలం శ్రీనివాస్, పీజీ సమన్వయకర్త మధు రాజేష్, తెలుగు అధ్యాపకులు బూర్ల వేంకటేశ్వర్లు, డా. రాపర్తి శ్రీనివాస్, మెట్టు వేంకటేశ్వర్లు, డా. పాత అశోక్, డా. పుప్పాల చైతన్య, డా.పురస్తుల అనిల్, పొరండ్ల శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో షి టీమ్స్ సైబర్ నేరాలపై అవగాహన

**భిక్నూర్, సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక )**

కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే బిక్కనూర్ సబ్- ఇన్స్పెక్టర్ ఆంజనేయులు సూచన మేరకు భిక్కనూర్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాల ఇలా జాగ్రత్తగా వ్యవహరించాలి ఏదైనా సైబర్ నేరం ఎదురైనప్పుడు ఎవరికి కాల్ చేయాలి అనే విషయాలను క్లుప్తంగా వివరించడం జరిగింది . కేవలం నేరాలే కాకుండా ఆడపిల్లలకి సంబంధించిన సమస్యలు ఉన్నప్పుడు ఎలా ఎదుర్కోవాలి వాటి ఎదుర్కొనే క్రమంలో ఎవరికి ఫోన్ చేయాలి అనే విషయాలు తెలియజేయడం జరిగింది టోల్ ఫ్రీ



నెం. 1930, షి టీమ్స్ నెం 8712686094 అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దని మానవ అక్రమ రవాణ పైరాజేందర్ అవగాహన కల్పించారు మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు బాల్య వివాహాలు మరియు చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలపట్ల బరోసా టీమ్ అవగాహన కల్పించారు యువతి యువకులు తల్లి తండ్రుల మాట వినాలని వారిని గౌరవించాలని సేల్ ఫోన్స్ యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్,రామంచ తిరుపతి,శేషారావు, ప్రభాకర్. సాయిలు పాటల మాటల ద్వారా అవగాహన కల్పించారు కామారెడ్డి షి టీమ్స్ సభ్యులు ప్రవీణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బిక్కనూరు ఏ ఎస్ ఐ నర్సయ్య పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉన్నత పాటశాల హెడ్ మాస్టర్ రాజ గంగారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## భూస్వాముల అన్యాయానికి ఎదురు నిలబడిన వీర వనిత చాకలి ఐలమ్మ - ఎమ్మెల్యే జారె

**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారుఈ సందర్భంగా మాట్లాడుతూ చాకలి ఐలమ్మ గారు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన గొప్ప ఉద్యమకారిణి అని అన్నారు పేద కుటుంబానికి చెందిన ఆమె న్యాయం కోసం భూస్వాముల అన్యాయానికి ఎదురు నిలబడి రైతాంగానికి ధైర్యం నూరిపోసిన మహిళగా చరిత్రలో నిలిచారన్నారు



తనంతట తాను కూలి పని చేస్తూనే పేద కుటుంబాల బాధలు తనవిగా భావించి అణగారిన వర్గాల కోసం పోరాడారన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన త్యాగం ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు భూస్వాముల అణచివేతకు లోనుకాకుండా సాధారణ మహిళ కూడా సమాజంలో మార్పు తీసుకురాగలదని తన జీవితంతో నిరూపించారరు చాకలి ఐలమ్మ పోరాటం వలనే గ్రామీణ ప్రజలకు వారి భూమిపై హక్కులు దక్కాయని అణగారిన వర్గాలకు గౌరవం లభించిందని మహిళల శక్తి ఏ స్థాయిలో మార్పు తీసుకురాగలదో ఆమె చూపిన మార్గమే నేటికీ మనందరికి మార్గదర్శకమని పేర్కొన్నారు ఈ సందర్భంగా నేటి యువత మహిళలు ఐలమ్మ జీవితం వారి సేవలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు

# జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు శంఖుస్థాపన

**- సుడా నిధులు 15 లక్షలతో పనులు**

**ప్రారంభించిన సుడా చైర్మన్,మున్సిపల్ కమీషనర్**

**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్10(తెలంగాణ పత్రిక)**

శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ప్రవేశం ముందు గల జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సుడా వైస్ చైర్మన్,మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పదిహేను లక్షలు సుడా నిధులతో సుందరీకరణ పనులు ఈ రోజు ప్రారంభించామని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీధర్ బాబు



మంత్రిగా పూలే విగ్రహం ఏర్పాటుకు మంజూరు ఇచ్చారని విగ్రహం చుట్టూ సుందరీకరణ చేసి గౌరవించుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. కూడలి సుందరీకరణకు స్థానిక నాయకులు పూలే అభిమానులు ఎప్పటినుండో అడుగుచున్నారని అంతేకాకుండా శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు ఉందని అందుకే ఇచ్చిన హామీ మేరకు సుడా నిధులతో సుందరీకరణ పనులు చేపట్టామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక నాయకులు ఎండి చాంద్,మల్లికార్జున్,వరాల నర్సింగం అస్థాపురం తిరుమల,ఊరడి లత, సుతారి లచ్చన్న,నాగి అశోక్,స్వప్న,శ్రీధర్ రెడ్డి,కిరణ్ రెడ్డి, పెరుక రాజేందర్,వెంకన్న,బూర్గపల్లి రవీందర్,పిట్టల నర్సయ్య,పిఎల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ తెరపైకి పినపాక మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్

**-ప్రపోజల్స్ పంపనున్న తహశీల్దార్**

**-ఆధారం చూపించమంటున్న గోపాలరావుపేట గ్రామస్థులు**

**పినపాక,సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక)**

పినపాక మండలం, గోపాలరావుపేట గ్రామంలో గత సంవత్సరం నవోదయ పాఠశాల నిర్మాణం పేరుతో పచ్చనిపంటపొలాలను సర్వే చేపించి 126 ఎకరాల పంటపొలాలకుస్వాధీన బోర్డులు పెట్టారు. అంతటితో ఆగకుండా ఇన్ని సంవత్సరాలు ఆపోలాలలో సాగుచేసుకున్నందుకు ప్రభుత్వానికి రైతులే తిరిగి డబ్బుచెల్లించాలని. మీరు ఉంటున్న గృహాలు కూడా ప్రభుత్వ స్థలాల్లో కట్టారని మీరు మాట వినకపోతే జేసీబీ లతో కూల కొడతామనే వ్యాఖ్యలు చేసారు అప్పటి తహశీల్దార్ అద్దంకి నరేష్. ప్రజలతో ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా వ్యవహరించడంతో భయభ్రాంతులకు గురైన గోపాలరావుపేట గ్రామప్రజలు పోరాడడంతో కొంత ఉపశమనం లభించింది. రైతులను రాజులం చేస్తామనే ప్రభుత్వాలే రైతుల దెగ్గర ఉన్నది గుంజుకొని ఏ ఆధారం చూపకుండా రైతులను బికారులం చేయడం ఎంతవరకు సబబు. ఉన్నపరిస్తులను ప్రజలకు, ఉన్నతాధికారులకు సవివరంగా వివరించాల్సిన మండలస్థాయి అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం ఎంతవరకు సబబో అర్థం కావడం లేదు, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో ప్రస్తుత తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ స్థల పరిశీలన చేసి, ప్రజలతో



మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ఆవశ్యకతను,గ్రామాభివృద్ధి గురించి వివరించారు. భూములు కోల్పోతున్న రైతుల వివరాలను తెలుసుకొని నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో ఏదైనా ఉపాధి కల్పించుటకొరకు కలెక్టర్ ని కోరతామన్నారు. ఉపాధి కల్పించకపోతే ఊరుకునేది లేదు : గ్రామ ప్రజలు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మా గ్రామంలో నిర్మిస్తామంటే మాకు సంతోషమే. కానీ మా జీవనాధారాన్ని గుంజుకొని ఏ ఉపాధి హామీ కాని, నష్టపరిహారం కాని ఇవ్వకపోతే మేమెట్ల బ్రతికేదని వాపోతున్నారు. ఉపాధి భరోసా ఇవ్వకుండా మాభూములు గుంజుకుంటే మాకు చావే శరణ్యమని, ఎంతవరకైనా పోరాడతామన్నారు. అధికారులు, ప్రభుత్వం మా ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు.

## తంగళ్ళపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక)**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ వీర నారీ చాకలి ఐలమ్మ వర్ధంతి ని పురస్కరించుకొని పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత అని,సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,నాయకులు లింగాల భూపతి, పెద్దూరి తిరుపతి, సుద్దాల శ్రీనివాస్,ఆరేపల్లి బాలు,మైనార్టీ నాయకులు హమీద్,ఎగుర్ల ప్రశాంత్,కిషన్,చెన్న ప్రశాంత్,బండి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## నూతన శారీస్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి పట్టణ పరిధిలోని చింతలపాటి రోడ్‌లో ప్రముఖ జర్నలిస్ట్ మునీర్ నూతన షాహినా కలెక్షన్స్ షాప్ ను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

## మార్చాలలో వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి



**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)**

కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ ఆశయాలను అందరు ముందుకు తీసుకుపోవాలని, ఆమె పోరాట పటిమను, ఉద్యమ స్పూర్తిని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తాండ్ర తిరుపతయ్య, మార్చాల ఆంజనేయులు,శ్రీను,బాలకృష్ణ, అంజి , అనిల్,రాజు,బన్నీ, పవన్, యశ్వంత్, సిద్దు,బాలయ్య,పర్వతాలు తగ్రామస్తులు ఉన్నారు.

## మందమర్రి నూతన జి.ఎం. రాధాకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసిన హెచ్.ఎం.స్.నాయకులు.

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)**



మందమర్రి హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ మర్యాదపూర్వకంగా నూతన జి, ఎం, రాధాకృష్ణ,ను కలిసి మాట్లాడుతూ మందమర్రి ఏరియాకు నూతనవైభవం తేవాలని ఆర్కే ఓ.సి. ని , కేకే 6గనిని, శ్రావణపల్లి ఓ.సి. లను త్వరితగతిన వచ్చేలా చూడాలని తెలిపారు. అలాగే ప్రొడక్షన్ పెంచేలా కె.కె.ఓ.సి. బొగ్గుఉత్పత్తి పెరిగేలా చూడాలని మందమర్రి కార్మికుల భయాందోళనను పోగొట్టి మందమర్రి ఏరియాకు పునర్వైభవం తేవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి , శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి. బ్రాంచ్ సెక్రటరీ అశోక్ కుమార్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జాగృతి భువన్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బోనాల శ్రీనివాస్ , థామస్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక)

మునగాల మండలంలోని సమస్త ఉన్నత పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 5 గురుపూజోత్సవం సందర్భంగా మండలంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారిని నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునగాల నందు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## జన్నారంలో యూరియా కొరత



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్10(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలో యూరియా కొరత కొనసాగుతుంది. నెలలు గడుస్తున్నా రైతులకు యూరియా అందడం లేదు.కొందరు రైతులు గంటల తరబడి యూరియా కోసం క్యూలైన్లలో నిలబడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రానికి యూరియా రాగా పలు గ్రామాలకు చెందిన రైతులు బుధవారం కార్యాలయం ముందు బారులు తీరారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్లనే యూరియా కష్టాలు ఏర్పడుతున్నాయని క్యూలో నిల్చున్న రైతులు,మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జోరు వానలు కురిసినప్పటికి ఎరువుల కోసం పడరాని పాట్లు పడుతున్నామన్నారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రైతులకు తగినంత యూరియా అందించాలని రైతులు కోరారు.

## కల్వకుర్తిలో దొంగలు హల్ చల్

-డబ్బులు ఎరచూపి 2.79 లక్షలతో పరారీ...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



కల్వకుర్తి పట్టణంలోని బ్యాంకులో బంగారు నగలు తకట్టు పెట్టి డబ్బులు తీసుకుని స్వగ్రామానికి వెళ్తుండగా గుర్తు తెలియని దుండగులు డబ్బులు ఎర చూపి బైక్ లో ఉన్న నగదును తీసుకొని పరారీ అయిన సంఘటన మంగళవారం కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది.. పోలీసుల వివరాల ప్రకారం. వంగూరు మండలం ఉల్పరకు చెందిన రెడ్డమోని రాము ఎస్బిఐ బ్యాంక్ లో బంగారం కుదవపెట్టి రూ,2,79,000 లు తీసుకొని ఇంటికి వెళ్తూ పెట్రోల్ పోసుకొనుటకు బంకుకు వెళ్లాడు. మార్గమధ్యలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ముందు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్ పై వెనకాల వస్తూ డబ్బులు క్రింద పడినవి మీ డబ్బులేనా అని ఆయనతో అన్నారు. దీంతో బైక్ ఆపి దిగి చూడగా ఒక వ్యక్తి బైక్ కవర్ లో ఉన్న డబ్బును తీసుకొని పరారీ అయినట్లు బాధితుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.

## ఎం జె పి పాఠశాలలో వైద్య శిబిరం

- వైద్య పరీక్షలు మందుల పంపిణీ
- విద్యార్థులకు శుభ్రత పట్ల అవగాహన




ఆత్మకూరు సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక):

ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంక్రమిస్తున్న దృష్ట్యా ఆత్మకూర్ మండలంలోని పెద్దాపూర్ ఎం జె పి రెసిడెన్షియల్ పాఠశాల యందు బుధవారం ప్రభుత్వ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జ్వరము దగ్గు జలుబు వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా హాస్టల్లోని డార్మెట్రిని కిచెన్ గదులను తనిఖీ నిర్వహించారు. అలాగే చేతులు శుభ్రముగా కడుకొనుట గురించి కొన్ని పద్ధతులను విద్యార్థులకు నేర్పించారు. పిల్లలకు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చికెన్ గున్య రాకుండా దోమతెరలు వాడాలని ఆల్ అవుట్, కాయల్స్ వాడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత , సిహెచ్ఓ జునేది ,సూపర్వైజర్ కే సంపత్, ఏఎన్ఎంలు ఆశాలు ప్రధానోపాధ్యాయురాలు సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా “మిలాద్ ఉన్ నబీ”

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి పట్టణంలోని అల్విజాన్ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మజీదును విద్యుత్ దీపాలతో,సెట్టింగులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాత్రి ప్రత్యేక నమాజు, జాగరణ.. ప్రవక్త మానవాళికి ఆయన ఇచ్చిన సందేశం, జీవితం, సౌభ్రాతృత్వం గురించి వక్తల ఉపన్యాసాలు జరిగాయి. ఈరోజు ఉదయం అల్విజాన్ మజీద్ నుండి మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో పిల్లలు,పెద్దలు,మతపెద్దలు కార్లు,బైకులతో జండాలు పట్టుకుని పట్టణ పురవీధులగుండా భారీ ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం నమాజు సమయానికి ర్యాలీ అల్విజాన్ మజీద్ దగ్గర ముగిసింది.నమాజు అనంతరం..మతపెద్దలు మాట్లాడుతూ..మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన చెప్పిన






భక్తి, ప్రేమ, శాంతి,సహనం, సౌభ్రాతృత్వం గురించి మంచినడవడిక లాంటి సందేశాన్ని ఆచరించాలని అప్పుడే మన జీవితాలకు అర్థం ఉంటుందని ముస్లిం మత పెద్దలు అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా నమాజు అంతరం మజీద్ భద్రపరిచిన మహమ్మద్ ప్రవక్త నూరే ముబారక్ దర్శనానికి ఉంచారు. దర్శించుకున్న ముస్లిం సోదరులు. ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా రక్తదాన్ శుభ్రం ఏర్పాటు చేశారు,సుమారు 2 వందల మంది రక్తం దానం చేశారు. ప్రవక్త జన్మదినం సందర్భంగా మజీదు ప్రాంగణంలో ఆరు వేల మందికి మటన్, చికెన్ బిర్యాని భోజనం వండిపెట్టడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి పేరు పేరున అల్విజాన్ మజీద్ కమిటి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఆ రోడ్డు మార్గం...నరకానికి సుగమం

-సింగరేణి, ఆర్ అండ్ బి శాఖ అధికారుల నిర్లక్ష్యం..

-ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేదు అధికారులకు.

-ఎంత మంది చస్తే రోడ్లు బాగుచేస్తారు,ప్రయాణికుల ఆవేదన.

మణుగూరు సెప్టెంబరు 10, తెలంగాణ పత్రిక.

మణుగూరు బొగ్గు ఖాటా నుండి రామానుజవరం రోడ్డు వైపు ప్రయాణం కొనసాగించాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి.సింగరేణి బొగ్గు, ఇసుక ర్యాంపుల నుండి వెలువడే లారీల మోతలతో ఆదారి నుండి ఐదు కిలోమీటర్ల మేర దుమ్ము ధూళి పొగ లతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక యాక్సిడెంట్లు జరిగి అనేక మంది వికలాంగులుగా ఐనవారు,ప్రాణాలు కోల్పోయిన వారు అనేకమంది బాధితులు నిత్యం మనకు కనిపిస్తూనే ఉంటారు. అయినా సింగరేణి , ఆర్ అండ్ బి శాఖ అధికారులకు కొంచమైనా చీమకుట్టినట్టు లేకపోవడం బాధాకరం. వినాయక చవితి ప్రారంభం కాకముందే రోడ్డు మరమ్మతులు





చేస్తామని సింగరేణి, ఆర్ అండ్ బి శాఖ అధికారులు చెప్పినప్పి, తీరా నిమజ్జనాలు ప్రారంభం అవుతున్నాయని తెలిసి కూడా రోడ్ల మరమ్మత్తులు చేయకుండా, మరమ్మత్తులు చేసినట్లుగా ఉన్నతాధికారులకు ముందే తప్పుడు నివేదికలు ఆర్ అండ్ బి శాఖ, సింగరేణి అధికారులు పంపినట్లు తెలుస్తోంది. గుర్తుతెలియని బొగ్గు లారీ విజయనగరం ప్రధాన రోడ్డుపై అడ్డంగా బొగ్గు చూర కుప్ప పోయడంతో రోడ్డుకి ఇరువైపులా కిలోమీటర్ల దూరం వరకు వాహనాలు నిలిచిన. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా వాహనదారులు రోడ్ కు అడ్డంగా బొగ్గు కుప్ప పోసి.. ట్రాఫిక్ కి ఇబ్బంది కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నిమజ్జనాలు పూర్తయిన తర్వాత నేడు ఆకస్మికంగా నామమాత్రంగా గుంటలు పూడ్చే పనులు చేపట్టారు. సింగరేణి ఆర్ అండ్ బి శాఖ అధికారుల అక్రమాలకు తావు లేకుండా పోతుండడం,వారి వెనుక ఉన్న అభయ హస్తాలు ఎవరివి అన్న సందేహం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యను గురిచేస్తుంది. మణుగూరు నుండి కొండయి గూడెం వరకు రోడ్డు మరమత్తులు పేరిట ఎన్ని బిల్లులు కాజేశారో తెలియాల్సి ఉంది..

# ఇంకా ఖరారు కానీ జడ్పిటిసీ అభ్యర్థి

-పలు పార్టీల నాయకుల మధ్య తర్జన భర్జన..

-పదవిపై కనీసం అవగాహన లేని వారు పోటీలకు దిగుతున్నట్లు తెలుస్తోంది.

-ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న ప్రజలు.

మణుగూరు సెప్టెంబరు10, తెలంగాణ పత్రిక.

జడ్పిటీసీ ఎన్నికలు పార్టీలకు పేద్ద తలనొప్పిగా మారాయి.. అంతో ఇంతో ఖర్చు చేసి ఓట్లు దండుకుంటారు. కానీ ఇంతకీ అభ్యర్థి ఎవరనేది ఆయా పార్టీలకు చిక్కుముడి ప్రశ్నగా మారింది. మండలం మొత్తం ముప్పై వేల జనాభా కలిగిన ఓటర్ల నుండి కనీసం 20వేల ఓట్లు అభ్యర్థి దక్కించుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఎన్నికలు దగ్గర పడుతున్న ఇప్పటివరకు ఆయా పార్టీలు చీమకుట్టినట్లు వ్యవహరిస్తున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. స్థానిక ఎన్నికలు వస్తున్నాయంటే చాలు, జడ్పిటిసి పదవి విధివిధానాలపై కనీస అవగాహన లేని వారు కూడా పోటీలకు దిగుతున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థి వెనకాల కనీసం జనబలం



మెండుగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.అలాంటిది ఏమీ కున్నా జెడ్పీటీసీ గా గెలుస్తా అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు కొందరు నాయకులు.ఇకపోతే అభ్యర్థి వేటలో అధికార పార్టీ,ప్రతి పక్ష పార్టీ నాయకులు అన్వేషణ మొదలు పెట్టారు.ఈ నేపథ్యం లో ఒక సామాజిక సేవ నాయకుడు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతూ జడ్పిటీసీ ఎన్నికల్లో నేను ఖచ్చితంగా గెలుస్తానని తనకు ప్రజల మద్దతు ఉందని ధీమా వ్యక్తం చేస్తుండటంతో మిగతా పార్టీలలో అంతర్మధనం మొదలయ్యింది. పట్టుమంటే వెనకాల పది మంది లేరు, ప్రతి ఒక్కరు నేనే గెలుస్తా నని ధీమా వ్యక్తం చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది.ప్రస్తుతం మణుగూరు జడ్పిటీసీ అభ్యర్థి ఎవరనేది మండల ప్రజలకు ఊహకందని ఆలోచనగా మిగిలిపోయింది. అధికార కాంగ్రెస్ పార్టీ తోపాటు ప్రతిపక్ష పార్టీగా వ్యవహరిసున్న బీఆర్ఎస్ కు ఇప్పటి వరకు అభ్యర్థి లేకపోవడంతో మణుగూరు జడ్పిటీసీ అభ్యర్థి ఎవరన్నది ఆయా పార్టీలు ఇంతవరకు అధికారికంగా ప్రకటించక పోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. బీ అర్ ఎస్ పార్టీ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి వేటలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది.అభ్యర్థి గెలుపు బాటలో విజయదుందుభి మ్రోగించే దిశగా తిరుగులేని అభ్యర్థిని బరిలో గెలుపుతున్నట్లు సమాచారం. ఏది ఏమైె నప్పటికీ అధికార పార్టీ కి చెందిన అభ్యర్థి తప్పకుండా విజయం సాధిస్తారని అధికార పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరవనిత చాకలి ఐలమ్మ - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.బుధవారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.దఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యం. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్మరించుకోవాలి అని, ముఖ్యంగా యువత, మహిళలు ఆమె పోరాటస్ఫూర్తిని అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ చూపిన దారి స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకత్వం కలెక్టర్ తెలిపారు. ఆమె జీవితం నుంచి



తీసుకునే స్ఫూర్తి నేటి తరాలకి మానవ విలువలు, సామాజిక న్యాయం, ధైర్యసాహసాల పాఠం నేర్పుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, బీసీ సంఘ నాయకులు అజిత్ కుమార్, ముదిగొండ రాంబాబు, సర్వేష్, నేరెళ్ల రమేష్, జంగంపల్లి రాజు, దురిశెట్టి కుమార్, విజయలక్ష్మి, కొదుమూరి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి మరియు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో "స్వాస్థ్ నారీ - శ్వశక్త్ పరివార్ అభియాన్"కు సిద్ధం

**-కుటుంబ ఆరోగ్యం కోసం మహిళల ఆరోగ్యమే పునాది - కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 10:( తెలంగాణ పత్రిక)



మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం బలంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "స్వాస్థ్ నారీ %-% శ్వశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు వైద్య శిబిరాలు ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం పల్లె దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులు, బోధనాసుపత్రుల్లో విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహిళలకు సమగ్ర వైద్య సేవలు మహిళలు బీపీ, షుగర్, హృద్రోగాలు, క్యాన్సర్, పిసిఒడి, నెలసరి సమస్యలు వంటి వ్యాధులకు గురవుతున్నారని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ శిబిరాల ద్వారా రోగనిర్ధారణ చేసి, అవసరమైన చికిత్స, మందులు అందజేస్తామని స్పష్టం చేశారు. ఆరోగ్య అవగాహన - ఔషధ మొక్కల ప్రదర్శన ప్రతి ఆరోగ్య మందిరంలో ఔషధ మొక్కలను వాటి పేర్లతో ప్రదర్శించి మహిళలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. యుక్త వయసు మహిళలకు పిసిఒడి, నెలసరి సమస్యలు, మహిళా ఆరోగ్యంపై ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అక్టోబర్ 1న మెగా రక్తదాన శిబిరాలు జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 1న మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పేద మహిళలకు అవకాశం ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొనే పేద మహిళలు ఈ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సాధారణ వైద్య సేవలకు అంతరాయం లేకుండా శిబిరాలు సమన్వయంతో నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు సిబ్బంది - సంఘాల కీలక పాత్ర వైద్య సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఏఎన్ఎంలు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. పోషకాహారం, జీవనశైలి వ్యాధుల నివారణ, ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన కల్పించడం ఈ అభియాన్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు సమీక్ష సమావేశంలో పాల్గొన్నవారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విద్య చందన, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, మున్సిపల్ కమిషనర్లు సుజాత, శ్రీకాంత్, వైద్యులు, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి.**

దుబ్బాక, సెప్టెంబర్10(తెలంగాణ పత్రిక):



దుబ్బాక మండలం తిమ్మాపూర్ లో మొదటి, రెండవ అంగన్వాడి కేంద్రాలను బుధవారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, దుబ్బాక సిడిపిఓ ఎల్లయ్యతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించి, పిల్లల బరువులు, ఎత్తులు తూచి వారి ఎదుగుదలను పర్యవేక్షించారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా భోజనానికి వచ్చిన గర్భిణీ, బాలింతలను భోజనం సౌకర్యాలను, ప్రీ స్కూల్ పిల్లల మానసిక, శారీరక మెరుగుదలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల పిల్లల ఖచ్చితమైన బరువులు తూచి, ఆన్లైన్ మొబైల్ యాప్ లో ఎంటర్ చెయ్యాలని, పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, టార్గెట్ ప్రకారం గృహ సందర్శనలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోశం అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో చాకలిఅయిలమ్మ వర్ధంతి



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక )

స్థానిక వివరాలకు వేలితే పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని కొలనూరు రైల్వే గేట్ వద్ద చాకలిఅయిలమ్మ వర్ధంతినీ పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల పోర0 జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ ఫోటోకు పూలదండ వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన ఉద్యమకారుల సంక్షేమం గురించి అడుగులు వేసి ఉద్యమకారులను ఆదుకుంటామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి మరువలేనిది అని ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తారని ఆశిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కందులఅశోక్ పటేల్,పల్లపుకొమురయ్య, గాజులశివశంకర్, కాసారపు శ్రీనివాస్ గౌడ్ తొట్లరాజకొమురయ్య, ఆసరి కొమురయ్య, కనుకుంట్ల కనకయ్య,మాకోటిలక్ష్మయ్య, మాడుగుల జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**-ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలి-**

**-కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ -**

కోదాడ : సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక)



కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదోన్నతులు పొంది విధులలో చేరిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాల్గొని మాట్లాడుతూ. ఉపాధ్యాయులు పదోన్నతిని అవకాశంగా స్వీకరించి బాధ్యతాయుతంగా అంకితభావంతో పనిచేసే వృత్తిలో రాణించాలని ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పాఠశాల నుండి ఆంగ్ల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు వి .మీనాక్షి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా వనపర్తి జిల్లా జడ్.పి.హెచ్.ఎస్ కొప్పునూరులో విధులలో చేరడం జరిగింది. డిప్టేషన్ మీద పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఎండి. ముక్తార్ ఇంగ్లీష స్కూల్ స్కూల్ అసిస్టెంట్ గా సూర్యాపేట పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరడం జరిగింది. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఎస్. బ్రహ్మానందం జడ్.పి.హెచ్.ఎస్ నేలమర్రిలో చేరడం జరిగింది. పాఠశాల నుండి పదోన్నతుల మీద విధులలో చేరిన ఉపాధ్యాయులకు పూలమాల మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం పాఠశాల పదవ తరగతిలో ప్రథమ స్థానం మార్కులు పొందిన విద్యార్థులకు దాతలు అందించిన గోల్డ్ మెడల్, నగదు బహుమతులను రేఖశ్రీ ,నరేందర్ వారి తల్లిదండ్రులకు బహుకరించడం జరిగింది. పాఠశాల పూర్వ విద్యార్థి ప్రధాన దాత కోటా రామయ్య,ను పాఠశాల బడి బాట ప్రచారానికి తోడ్పాటునందించిన ఆడియో గ్రాఫర్ పూర్వ విద్యార్థి బచ్చల కూర సురేష్ లను ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణ , వీర బ్రహ్మాచారి, ఖాజా మియా పాండురంగ చారి, వేణు కుమార్, రవికుమార్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లెంకి శ్రీనివాస్ రెడ్డి.**

దుబ్బాక, సెప్టెంబర్10 (తెలంగాణ పత్రిక):





దుబ్బాక మండలం తిమ్మాపూర్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన, గుణాత్మకమైన విద్యను అందించాలన్నారు. మెను ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఏక్ ఫెడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, అభినందించారు. అనంతరం డిఈఓ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు బి.పెంటయ్య సౌజన్యంతో 60 వేల రూపాయల విలువైన స్పోర్ట్స్ డ్రెస్ లు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎంఈఓ జోగు ప్రభుదాస్, పెద్దగుండవెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బండి నర్సమ్మ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి కాంతారెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మూల వాగు మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభం



వేములవాడ, సెప్టెంబర్, 10, తెలంగాణ పత్రిక.

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో పనులు ప్రారంభం.కోసాగుతున్న బ్రిడ్జి వద్ద భూమి చదును చేసే ప్రక్రియ.హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.వేములవాడ పట్టణ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్దగల మూలవాగు పై మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయి.బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా మొదటగా పిల్లర్ల వద్ద జెసిబి లతో భూమిని చదును చేసే ప్రక్రియ కొనసాగుతుంది.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో పనులు ప్రారంభం కావడం పట్ల పట్టణ ప్రజలు హర్ష0 వ్యక్తం చేస్తున్నారు.

# భూమి కోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ

**- చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ ఉద్యమించాలి..**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్..**

**- చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..**

హుజురాబాద్ సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)



దొరల పాలనకు చమర గీతం పాడి భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జమ్మికుంట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్ అన్నారు. వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ వద్దగల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం రజాకర్లపై విరోచత పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి మహిళ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహిళ అని మహిళలోకానికి చాకలి ఐలమ్మ ఒక స్ఫూర్తి అని అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించాలని ఆమె వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆలేటి శ్రీరామ్,టిఆర్ఎస్ నియోజకవర్గం యూత్ నాయకులు జెకె, కార్మిక నాయకుడు సామ్రాజ్యం, ద్రావిడ కళామండలి నాయకులు రామంచ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ఆల్ఫా జోలం పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక)



నిజామాబాద్ నగర శివారు అర్స పల్లిలో ఎక్సైజ్ పోలీసులు నిషేధిత ఆల్ఫా జోలం పట్టుకున్నారు.. ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ వి. సోమిరెడ్డి ఆదేశాలతో తనిఖీలు చేపట్టారు.. ఇందులో భాగంగా నిజామాబాద్ పట్టణములోని గోశాల రోడ్డు దారి రూట్ వాచ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా నిజామాబాద్ పట్టణంలోని కోజా కాలనికి చెందిన అబ్దుల్ మాలిక్ దేవని అనే వ్యక్తి తన స్కూటిలో కృత్రిమ కల్లు తయారీలో ఉపయోగించే ఆల్ఫా జోలం రవాణా చేస్తుండగా పట్టుకున్నారు.. 609 గ్రాముల ఆల్ఫా జోలం స్వాదీనం చేసుకున్నట్టు ఎన్ ఫోర్స్ మెంట్ ఏ ఈ ఎస్ విలాస్ తెలిపారు.. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఇన్స్ పెక్టర్ స్వప్న, ఎస్సై రాం కుమార్, హెడ్ కానిస్టేబుల్ లు రాజన్న, నారాయణరెడ్డి, కానిస్టేబుల్ లు హమీద్, శివ, శ్యాంసుందర్ లు పాల్గొన్నారు..

# వీణవంక లో యూరియా కోసం ఉదయాన్నే సొసైటీ ముందు బారులు తీరిన అన్నదాతలు

**-క్యూ లైన్ లో నిలబడిన దొరకని యూరియా..**

**-నిరాశతో వెనుతిరిగిన రైతు సోదరులు..**

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక).





వీణవంక మండల కేంద్రం లోని సొసైటీకి బుధవారం ఉదయం 420 బస్తాల యూరియా లారీ వచ్చిందనే సమాచారం తో ఉదయం సొసైటీ ముందు అన్నదాతలు ఆధార్ కార్డు పట్టుకొని క్యూ లైన్ లో బారులు తీరారు.యూరియా బస్తాలను నర్సింగాపూర్, వీణవంక,రామకృష్ణాపూర్,కనపర్తి,బ్రహ్మణపల్లి, కనపర్తి, పోతిరెడ్డిపల్లి, మల్లన్న పల్లి,వల్బపూర్ గ్రామాలకు సమానంగా పంచడం జరిగింది.క్యూ లైన్ లో ఉన్న వారికి ఒక్కో ఆధార్ కార్డు పై ఒక్కో యూరియా బస్తా ఇస్తామని తెలుపారు. రైతులు కార్యాలయం వద్ద క్యూలైన్ లో గందరగోళం ఏర్పడం తో పోలీసుల పహారాలో యూరియా బస్తాల టోకెన్లు పంపిణీ చేశారు. కానీ, క్యూలైన్లో నిలబడ్డ కొంతమంది రైతులు యూరియా బస్తాలు దొరకగా, నిరాశతో వెనుదిరిగి పోయారు. మార్కెట్ డైరెక్టర్లు చాకచక్యంగా వారి గ్రామాల రైతులకు తరలించడం జరిగిందని,వీణవంక గ్రామ రైతులకు యూరియా దొరకకుండా, మిగతా డైరెక్టర్లు వారి గ్రామాలకు తరలిస్తున్నారని, వీణవంక గ్రామ రైతులు వాపోతున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ధైర్యసాహసాలకు మారు పేరు చాకలి ఐలమ్మ

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ, సెప్టెంబర్, 10, తెలంగాణ పత్రిక.

ధైర్యసాహసాలకు మారు పేరు చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై వారి చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాడిన అగ్రగామి మహిళా యోధురాలని, ఆమె ధైర్యసాహసాలు నేటి తరానికి ప్రేరణనిస్తున్నాయని పేర్కొన్నారు. ఐలమ్మ చూపిన మార్గంలోనే సమాజం ముందుకు సాగాలంటూ తెలిపారు..వారి చేసిన పోరాటాలు గౌరవించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కోటి మహిళ కళాశాలకు వారి పెరు పెట్టి గౌరవించి,వారి కుటుంబ సభ్యులకు రాజకీయంగా గుర్తింపు ఇచ్చిందని పేర్కొన్నారు.ఈ తరం యువత వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకపోవలని సూచించారు.

## తెలంగాణ అంబెద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షుడు రాజీనామా

మంగపేట, సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక )

తెలంగాణ అంబెద్క ర్ సంఘం మండల ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్న ట్లు బానాల సతీష్ బుధవారం ఓ ప్రకట నలో తెలిపారు. మంగపేట మండల కేంద్రంలోని అంబే ద్కర్ భవనం 2025 సెప్టెంబర్ 2 న తెలం గాణ అంబేద్కర్ సం ఘం మండల కమిటీ ఏర్పాటు చేసి ఆ క మిటీలో మండల ఉ పాధ్యక్షునిగ బాణాల సతీష్ అనే నాకు పదవి ఇచ్చారు కానీ ఆ మండల కమిటీ ఆ సంఘం రాష్ట్ర అద్య క్షులు ఏర్పుల శ్రీహరి అనుమతి లేకుండా వేయడంతో ఆ సం ఘంలో పని చేస్తే క్రి మినల్ చర్యలు తీసు కోవటం జరుగుతుం దని రాష్ట్ర కమిటి తె లిపినందున నా ఉ పాద్యక్ష పదవికి రాజీ నామా చేస్తూ నాకు తెలంగాణ అంబేద్క ర్ సంఘం కమిటీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## తెలంగాణ వీర వనిత సాకలి ఐలమ్మ 40 వర్ధంతి



ఆ మనకు సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ లో తెలంగాణ వీర వనిత సాకలి ఐలమ్మ 40 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సంఘ సేవకులు పాపశెట్టి రాము, రజక సంఘం అధ్యక్షుడు నాగిల్ల జగన్, అంజయ్య, నరసింహ, రమేష్ కృష్ణయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పట్టింపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం

**-వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే**

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఎన్నికల్లో అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికలయ్యాక రైతులను, కార్మికులను, ఉద్యోగులను, అన్నివర్గాల ప్రజలను తుంగలో తొక్కిందని మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లపాటు రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడారని, ప్రజలందరినీ మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను తొలగించారని గుర్తు చేశారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డుమీదకు తోసివేసి, యూరియా కోసం గంటల తరబడి లైన్లలో నిలబెట్టే పరిస్థితి తీసుకొచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు చెరో ఎనిమిది మంది ఎంపీలు గెలిచినా, రైతుల కష్టాలు, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, కేంద్రం చేసే పనులకు మాత్రమే ప్రభుత్వం మద్దతుగా నిలుస్తున్నారని మండల అధ్యక్షులు వీరన్న ధ్వజమెత్తారు.తక్షణమే రైతులకు యూరియా అందించాలని, రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

## వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

వేములవాడ, సెప్టెంబర్, 10, తెలంగాణ పత్రిక.



ఈరోజు వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మకి ఘన నివాళులు అర్పించారు.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధిరవనీత,తెలంగాణ సాయుధపోరాటంలో రజాకారుల దోపిడిని ఎదిరించి రోకలి బండను ఎత్తి ఎదిరించి,ఒక్కచెత్తో కోడవలి పట్టి మావోయిస్టుల సిద్ధాంతాన్ని నమ్మిన అలుపెరగని ధైర్యశాలిని,మహిళ ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ ఆనీ బీఆర్ఎస్ సినియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నిమ్మశెట్టి విజయ్,మాజీ సెస్ డైరెక్టర్ రామతిర్థపు రాజులు ఆన్నారు.ప్రజల కోసం భూస్వాములను ఎదిరించి మహిళ ఐనా వెనకడుగు వేయకుండా తన తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ ఆనీ కొనియాడారు. నేటి ప్రజాస్వామ్యంలో ఎక్కడైతే ఆణిచివేతికు నియంతృత్వానికి గురైతే ఆమె చాకలి చూపిన ధైర్యమే స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్,మారం కుమార్, నీలం శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, మాజీ సర్పంచ్ మ్యకల్ శ్రీనివాస్, కృపాల్,మంతె సందీప్,పర్వేజ్, అంజత్ పాషా,అంజయ్య,షాహిద్,దేవరాజు,అరుణ్, పోతు అనిల్,సయ్యద్ బాబా,పులి రవి, రాధా కిషన్,ప్రేమ్ చారీ,రాకేష్,మధు,కలీల్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ తెగింపు పోరాటం నేటితరానికి ప్రేరణ

**-భూమి, భుక్తి, తెలంగాణ విముక్తి కోసం ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుందాం.**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా.**

**-సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలోఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక



కొత్తగూడెం : దొరల పెత్తనానికి ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటాలు నేటి తరానికి ప్రేరణ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక శేషగిరిభవన్లో బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఐలమ్మ చిత్రపతానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భక్తి కోసం, తెలంగాణ విముక్తికోసం చాకలి ఐలమ్మ అలుపెరగని పోరాటాలు చేసిందని, ఆనాటి భూసామ్య వ్యవస్థ, కట్టుబాట్లు, సామాజిక పరిస్థితులపై స్పందించిన ఆమె పెత్తందారి వ్యవస్థపై పోరాటానికి నాందిపలికి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అగ్ర కులాలు, పెత్తందారుల పెత్తనానికి ఎదురునిలిచి పోరాడిన ధీరశాలి ఐలమ్మ అని, నమ్మిన సిద్ధాంతం కోసం తన అఖరి శ్వాస వరకు పోరాటం చేసిందని గుర్తు చేశారు. వెనుకబడిన సమాజానికి వెలుగురేఖ, చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్. కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కె .రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, నేరెళ్ల రమేష్, సత్తెనపల్లి విజయలక్ష్మి, సిపిఐ పట్టణ నాయకులు ఎస్.కె ఖయ్యూం,శాపావట్ రవి, సోమయ్య, కె. రామకృష్ణ, బాజాజు రవి, వినయ్, సోమయ్య, ప్రసాద్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తేవాలి

**-న్యాయవాదుల పై దాడులు చేసిన వారిని శిక్షించాలి**

**-బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి**

వేములవాడ, సెప్టెంబర్, 10, తెలంగాణ పత్రిక.



మేడ్చల్ బార్ అసోసియేషన్ సభ్యుడు అడ్వకేట్ సురేష్ బాబు , ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు జహంగీర్ అలీ లపై ఇటీవల కొందరు గూండాలు జరిపిన దాడిని బుధవారం వేములవాడ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తూ, దాడులకు నిరసనగా కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని తీసుకువచ్చి, వెంటనే అమలు చేయాలని, దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, న్యాయవాదులు గుడిసె సదానందం, రేగుల దేవేందర్, పిట్టల మనోహర్, పెంట రాజు, కమటం అంజయ్య, కొడిమ్యాల పురుషోత్తం పర్లపల్లి అంజయ్య, నక్క దివాకర్, పంపరి శంకరయ్య, గుజ్జే మనోహర్, బీమా మహేష్ బాబు, జనార్ధన్, గుడిపల్లి మహేష్, కనికరపు శ్రీనివాస్, వడ్లకొండ శ్రీకాంత్, పొత్తూరు మల్లేశం, మారు ముఖం అనిల్ కుమార్, తాహెర్ పాషా, హనుమంత రెడ్డి, హరికృష్ణ మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ, సుజాత, సరిత, నయిమా నాసారి పాల్గొన్నారు.

## పల్నాడు Invitational షోటోఖాన్ కరాటే ఛాంపియన్షిప్ 2025: తెలంగాణ విద్యార్థుల ఘన విజయం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక






పల్నాడు జిల్లా దాచేపల్లి తిరుమల ఫంక్షన్ హాల్లో ఘనంగా INVITATIONAL SHOTOKAN KARATE CHAMPIONSHIP 2025 నిర్వహించబడింది. ఈ జాతీయ స్థాయి పోటీలను LK Funakoshi Shotokan Karate-Do Association, AP ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. తెలంగాణ నుంచి Crazy Crew Shotokan Karate Academy of India (CCSKAI), Beeramguda విద్యార్థులు ఈ పోటీలలో ప్రత్యేక విజయం సాధించారు. Black Belt Boys & Girls గ్రాండ్ చాంపియన్‌షిప్‌లో సాయి అవినాష్ (బాయ్స్) మరియు హాసిని (గర్ల్స్) విజేతలుగా నిలిచారు. Kata Demonstration, Kumite (Fight) మరియు Weapon Kata (Nanchaks) విభాగాల్లో పలు విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రోంజ్ పతకాలు పొందారు. సంజిత్, అన్విక్, దత్రిక, సాయి హర్ష, సాయి రిత్విక్, తేజ, మోహన్, వేద సిద్ధార్థ, మోనిత్, కృష్ణిక్ మరియు హాసిని వంటి విద్యార్థులు వారి ప్రతిభను ప్రదర్శించి పతకాలు పొందారు. వీరి గురువులు జి. సంతోష్ రెడ్డి మరియు ఎస్. అనిల్ యాదవ్. ఈ సందర్భంగా RC పురం SHO శ్రీ జి. జగన్నాధ్, DI శ్రీ శ్రీకర్ బాబు, అడ్మిన్ SI రామకృష్ణ మరియు స్థానిక పోలీస్ సిబ్బంది విద్యార్థుల అభినందనలు తెలిపారు. SHO గారు మాట్లాడుతూ, కరాటే వలన పిల్లలలో క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఏ పరిస్థితిలోనైనా వారు తమను తాము రక్షించుకునే శక్తిని సంపాదిస్తారని, అందుకే ప్రతి ఒక్కరు పిల్లలకు ఇలాంటి శారీరక విద్యలను నేర్పించాల్సిందని తెలిపారు. ఈ పోటీలు ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే అవకాశం కలిగిస్తాయని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి తెలంగాణను అగ్రగంగంలో నిలుపుకోవాలని SHO గారు ఆకాంక్షించారు.

## డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో భేటీ అయిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయి - మిత్రబృందం

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10:



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ గారిని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయి తన మిత్రబృందంతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయని, ఈ ఎన్నికలలో పార్టీ విజయమే రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి పునాదిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ స్థాయిలో పార్టీ శక్తిని సమీకరించడం, ప్రతి ఓటరిని చేరుకోవడం, అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత, కార్యకర్తల ఉత్సాహాన్ని పెంపొందించడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, “స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకంగా నిలవాలి. ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తే కాంగ్రెస్ జెండా ఎగురుతుంది. ప్రజా సమస్యలను ఇంటింటికీ తీసుకెళ్లి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలి” అని సూచించారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయి మాట్లాడుతూ, “యువతతో పాటు సీనియర్ నాయకుల మార్గదర్శకత్వంలో సమిష్టిగా పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఘన విజయానికి నడిపిస్తాం” అని ధైర్యవచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 26 వ డివిజన్ అధ్యక్షుడు కాలంగి కనకరాజు, కరాటే వేణు, జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లంకొండ సాయి తేజ, యువజన కాంగ్రెస్ నాయకుడు దుంపటి సందీప్, ఖమ్మం అసెంబ్లీ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులు కుక్కల సంపత్, మల్లెల గాంధీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు. భేటీ అనంతరం నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు ఏకతాటిపై పనిచేయాలని పిలుపునిస్తూ, ఈ ఎన్నికలను కాంగ్రెస్ పునరుద్ధరణ యాత్రలో మైలురాయిగా నిలబెట్టాలని సంకల్పించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# తెగువకు మారుపేరు చిట్యాల ఐలమ్మ...మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య



ఆమనగల్లు సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామ రజక సంఘం అధ్యక్షులు ఎముక రవి ఆధ్వర్యంలో ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి వేడుకలకు సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పి. పాండు గౌడ్, సెక్రెటరీ తిరుపతి గౌడ్ , మాజీ వార్డ్ మెంబర్ కె.రవి గౌడ్, జి.పాండురంగారెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య మాట్లాడుతూ భూమి, భుక్తి విముక్తి కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన యోధురాలు అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ఆమె దిక్సూచి అని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముక్కవోని ధైర్యంతో నడిపించి ,బడుగు బలహీన వర్గాలలో ఐక్యతను, చైతన్యాన్ని నింపిన మహనీయురాలన్నారు. జమీందార్, దేశ్ముఖ్ పెట్టుబడుదారులను తరిమికొట్టి దున్నేవాడిదే భూమి అని గొంతెత్తి చాటిందన్నారు. ఆమె ఆశయ సాధన, లక్ష్యం నేటి యువతకు ఆదర్శప్రాయమని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్లు జి.మహేందర్ స్థానిక నాయకులు ముత్యాల రమేష్, చి. మల్లయ్య , బీరయ్య, సాయి, పి. శ్రీశైలం, సత్యనారాయణ, సత్తయ్య, నాగరాజు, శ్రీను , రజక సంఘం నాయకులు ఎ.గణేష్ , ఎ.మల్లికార్జున్, ఏ .ఈదమయ్య, ఏ.రామకృష్ణ, పి.వెంకటేష్, పి. రామ స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ తెగింపు పోరాటం నేటితరానికి ప్రేరణ

**-భూమి, భుక్తి, తెలంగాణ విముక్తి కోసం ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుందాం.**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా.**

**-సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలోఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి.**



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : దొరల పెత్తనానికి ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటాలు నేటి తరానికి ప్రేరణ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక శేషగిరిభవన్లో బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఐలమ్మ చిత్రపతానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భక్తి కోసం, తెలంగాణ విముక్తికోసం చాకలి ఐలమ్మ అలుపెరగని పోరాటాలు చేసిందని, ఆనాటి భూసామ్య వ్యవస్థ, కట్టుబాట్లు, సామాజిక పరిస్థితులపై స్పందించిన ఆమె పెత్తందారి వ్యవస్థపై పోరాటానికి నాందిపలికి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అగ్ర కులాలు, పెత్తందారుల పెత్తనానికి ఎదురునిలిచి పోరాడిన ధీరశాలి ఐలమ్మ అని, నమ్మిన సిద్ధాంతం కోసం తన అఖరి శ్వాస వరకు పోరాటం చేసిందని గుర్తు చేశారు. వెనుకబడిన సమాజానికి వెలుగురేఖ, చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్. కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కె .రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, నేరెళ్ల రమేష్, సత్తెనపల్లి విజయలక్ష్మి, సిపిఐ పట్టణ నాయకులు ఎస్.కె ఖయ్యూం,శాపావట్ రవి, సోమయ్య, కె. రామకృష్ణ, బాజాజు రవి, వినయ్, సోమయ్య, ప్రసాద్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారులకు వీడ్కోలు

**– తోగుట తహశీల్దార్ శ్రీకాంత్.**



దుబ్బాక, సెప్టెంబర్10(తెలంగాణ పత్రిక):

తొగుట మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసి గ్రామ పాలన అధికారులుగా బదిలీపై వెళ్తున్న రికార్డ్ అసిస్టెంట్ లు బాబు, హరి, జూనియర్ అసిస్టెంట్ లుగా పని చేసిన బాపురెడ్డి, మనెమ్మ, రాణి బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో వీడ్కోలు, అభినందన సభ నిర్వహించారు. అనంతరం శాలువాతో సత్కరించి, మెమొంటోలు అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ చాలా రోజుల నుండి కార్యాలయంలో అనేక సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయాబ్ తహశిల్దార్ శ్రావణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ రాజు, నూతనంగా నియమితులైన గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10





వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ బుధవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాలూరి రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆమనగలు సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా చుక్కపూర్ గ్రామ పంచాయతికి చెందిన కాలూరి రాములు గత వారం రోజుల కిందట పరమపదించిన విషయం చుక్కపూర్ టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసు కొన్ని వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 3000 వేల రూపాయలు మరియు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ మరియు చుక్కాపూర్ ఎంపీటీసీ మాజీ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం చుక్కపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షులు గుమకొండా మల్లా రెడ్డి, చుక్కపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు కాలూరి మలేష్ , బాలయ్య, బాలేష్, మలేష్, కృష్ణ, వీరయా, శ్రీను, చంద్రయ్య, తదితరులు నివాళు లర్పిచ్చినారు

## వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10



వైద్య చికిత్స నిమిత్తం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో అందజేశారు.బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల నాగరాజు ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లగా, అక్కడ బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం రావడంతో స్వదేశానికి తీసుకువచ్చారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఆయన వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయాల్సిందిగా ఆయన భార్య లావణ్య జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను వేడుకుంది.స్పందించిన జిల్లా కలెక్టర్ వైద్య చికిత్స నిమిత్తం 35 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును నాగరాజు భార్య లావణ్య కు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు. తన భర్త వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు లావణ్య కృతజ్ఞతలు తెలిపింది.

# కలెక్టర్ చేతుల మీదుగా కాళోజీ పురస్కారం అందుకున్న సంపత్ రెడ్డి..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక)



తెలుగు భాషాభివృద్ధికి విశిష్ట సేవలందిస్తున్నందుకు వీణవంక ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు )గా పనిచేస్తున్న పెద్ది సంపత్ రెడ్డికి కాళోజీ పురస్కారం లభించింది.తెలంగాణ భాషా దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డిని ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, వీణవంక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## వేములవాడ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

వేములవాడ, సెప్టెంబర్, 10, తెలంగాణ పత్రిక.





వేములవాడ పట్టణంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐల్లమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజకులు మాట్లాడుతూ – చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాడిన అగ్రగామి మహిళా యోధురాలని, ఆమె ధైర్యసాహసాలు నేటి తరానికి ప్రేరణనిస్తున్నాయని పేర్కొన్నారు. ఐలమ్మ చూపిన మార్గంలోనే సమాజం ముందుకు సాగాలంటూ సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థపు రాజు, నిమ్మిశెట్టి విజయ్, గోస్కుల రవి, రజక సంఘం నాయకులు మద్రిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో శాండ్ బజార్ ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 10

ఇసుక బజార్ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.ఇసుక దోపిడీని అరికట్టేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే సాండ్ బజార్లు జిల్లా కేంద్రాలలో ప్రారంభించాలని నిర్ణయించారు.జిల్లా కేంద్రంలోని వాణినగర్ లో ప్రభుత్వ ఖనిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాండ్ బజార్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 41 వర్ధంతి ఐలమ్మ ఆశయాలను సాధన కోసం పనిచేయాలి.




(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వేగినాటి మంగతాయారు దొండేటి సుగుణములు పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో విసునూరు దేశముఖ దొరలను ఎదిరించి బానిసత్వం నుంచి విముక్తి చేసిన యోధురాలని తెలంగాణ లో భూస్వాముల వ్యతిరేకంగా సాగిన మహోద్యమంలో ఉద్యమం కొనసాగించి వీరనారీగా గుర్తింపు పొంది ధరలను గడిగడలాడించిన మహాయోధురాలని వారు కొరియాడారు ఈ కార్యక్రమం లో బోడ రేణుక రావుల నాగలక్ష్మి ఉపేంద్ర శ్రీదేవి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పప్పుల ఉపేందర్ కొమ్ము నాగేశ్వరరావు రాజేషు బాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరిమర్శించిన

**ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండల పరిధిలోని రఘునాధపాలెం గ్రామానికి చెందిన రామడుగు వెంకట్రావు ఏలువారి గూడెం గ్రామానికి మద్దికుంట్ల రాంరెడ్డి కొక్కిరెని గ్రామానికి చెందిన కుసుమ రాములు అనారోగ్య కారణంతో బుధవారం మరణించగా వారి పార్థివ దేహాలను సందర్శించి పూలువేసి నివాళులర్పించిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఓరా వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ సిరిగద్దె ఉపేందర్ గుగ్గిల అంబేద్కర్ షేక్ సైఫుద్దీన్ వెన్నం సుధాకర్ రెడ్డి మిర్యాల విక్రం రెడ్డి నంద్యాల శ్యామ్ సుందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ మద్దికుంట్ల రాంరెడ్డి రామడుగు ప్రభాకర్ రావు నిమ్మల వెంకన్న నిమ్మల సురేష్ పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## వస్త్ర అలంకరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న

-మాజీ శాసనసభ్యులు బొల్లం



మోతె , సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

బుధవారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో గుండాల సైదులు నాగలక్ష్మిల కుమార్తెలు కుమారుడుల నూతన వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గుండాల సైదులు నాగలక్ష్మి ల కుమార్తెలు కుమారుడును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ , రాఘవపురం మాజీ సర్పంచ్లు గుండాల గంగులు , బానోతు వెంకన్న , బానోతు గాంధీ రాఘవపురం మాజీ ఎంపిటిసి మద్ది మధుసూదన్ రెడ్డి , కృష్ణ , సామ ప్రభాకర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు బొర్ర సతీష్ , కనకయ్య , రాము , రాములు , మల్లయ్య , వీరయ్య , మున్నీర్ , తదితరులు పాల్గొన్నారు.

## అనసూయ మృతి బాధాకరం

-పొదిల ప్రదీప్ ను ఓదార్చిన

-కీసర సంతోష్ రెడ్డి



మోతె , సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

బుధవారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో ఇటీవల మరణించిన సీనియర్ న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ మాతృమూర్తి స్వర్గీయ అనసూయ మృతి బాధకరమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పొదిల అనసూయ ముగ్గురు కుమారులు ప్రదీప్ కుమార్ , దిలీప్ కుమార్ , రవీందర్ ,లను పరామర్శించి ప్రగడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రాఘవపురం గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్మల్లు , కారింగుల జానయ్య , కోళ్ల లింగయ్య , కారింగుల మూర్తి , మండవ శ్రీను , కోళ్ల ఉప్పయ్య , దుశర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తీగల వంతెన నిర్మాణం కోసం భారీ యంత్రాలు..మున్నేరు బ్రిడ్జిపై ట్రాఫిక్ ఆంక్షలు: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం కోసం భారీ యంత్రాలను ఉపయోగిస్తున్న నేపథ్యంలో తేది 11:09:2025 నుండి 14:09:2025 వరకు ప్రతిరోజూ ఉదయం 11:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు మున్నేరు పాత వంతెనపై వాహనాల రాకపోకలు నిలుపుదల చేస్తున్నట్లుట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు.కావున ప్రజలందరు ఆయా సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలలో మీ ప్రయాణం కొనసాగించగలరని విజ్ఞప్తి చేశారు.

## దుబ్బాకకు డిజిటల్ లైబ్రరీ తీసుకువస్తా

- జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ కెడం లింగమూర్తి.



దుబ్బాక, సెప్టెంబర్10(తెలంగాణ పత్రిక):

దుబ్బాక పట్టణంలోని లైబ్రరీని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి బుదవారం సందర్శించారు. త్వరలోనే దుబ్బాకకు డిజిటల్ లైబ్రరీని తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు లైబ్రరీని వినియోగించుకొని భవిష్యత్తులో దుబ్బాక ప్రాంతానికి, లైబ్రరీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ ప్రాంత లైబ్రరీ కోసం నిరంతరం కీసరి స్వామి, ప్రయత్నం చేస్తున్నాడని, లైబ్రెరీని రాజు కృషి ఎంతో ఉందన్నారు. తప్పకుండా దుబ్బాక ప్రాంతానికి నూతన లైబ్రరీ నిర్మాణం దగ్గర ఉండి తీసుకువస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసరీ స్వామి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట స్ఫూర్తితో, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ముందుకు సాగాలి

-కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవి పెల్లి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కలెక్టరేట్:-తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్ అన్నారు. బుధవారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కొప్పుల. పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల



మాట్లాడుతూ,భూమి, భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యం. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్మరించుకోవాలి అని, ముఖ్యంగా యువత, మహిళలు ఆమె పోరాటస్ఫూర్తిని అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ చూపిన దారి స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకత్వం చేస్తుందని కొప్పుల తెలిపారు. ఆమె జీవితం నుంచి తీసుకునే స్ఫూర్తి నేటి తరాలకి మానవ విలువలు, సామాజిక న్యాయం, ధైర్యసాహసాల పాఠం నేర్పుతుందని అన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకం

## ..రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మా రెడ్డి

ఆమనగల్లు సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

గ్రామపంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి)అన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఎస్.కె రావ్ ఆడిటోరియంలో 19 రాష్ట్రాలకు చెందిన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పంచాయతీరాజ్ సీనియర్ కన్సల్టెంట్స్ తో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ లో లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి వివరించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ద్వారా సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను, వినోదపు పన్ను, వారాంతపు సంత, వృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి ద్వారా వచ్చె వివిధ ఆదాయ వనరుల



వివరాలు మరియు పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 64 మంది సీనియర్ కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడా చాలా ముఖ్యమని తెలిపినట్లు అన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధి పాలకవర్గం సమిష్టి కృషి మరియు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధికి



దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తదనుగుణంగానే రాష్ట్రానికి ఎన్నో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్ కుమార్ పాల్, అంజన్ కుమార్ బాంజియా,అన్నా దొరై,అజిత్ కుమార్,ఆశాలత,ఉపేందర్ మరియు శ్రీనగర్,జమ్మూకాశ్మీర్, జారండ్,ఉత్తరప్రదేశ్, తమిళనాడు,చత్తీస్గఢ్ వివిధ రాష్ట్రాల కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై కళాజాత




మోటకొండూర్, తెలంగాణ పత్రిక ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో భాగంగా 6 గ్యారంటీల అమలు,మత్తు పదార్థాల నియంత్రణ పై మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సారధి కళాకారులు ఉప్పల శంకరయ్య, సూడి లావణ్య ఎర్రచరణ్ రాజ్ మందుల కృష్ణ భూపతి సిద్దులు యాట సంధ్యా గొల్లపల్లి కిట్టు లింగస్వామి బోనాల నరేందర్ పల్నాటి జ్యోతి పాశం రాములు ఎండి. జహంగీర్ టీ.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం

-సిఎల్ శ్రీనివాస్ యాదవ్



ఆమనగల్లు సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మాదాయాపల్లి గ్రామానికి చెందిన తుడుం శంకరయ్య కొడుకు తుడుం కృష్ణ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 3,000 (మూడువేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానిపరామర్శించి, అంటగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి భాస్కర్, దశరథం, శ్రీశైలం తదితరులుపాల్గొన్నారు.

# అత్యాచారం చేసి హత్య

-నిందితుడికి 20 ఏళ్ల కఠిన జైలు శిక్ష

-రూ. 1.5 లక్షల జరిమానా

సిద్ధిపేట, సెప్టెంబరు 10(తెలంగాణ పత్రిక):

అత్యాచారం జరిపి హత్య చేసిన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 1.5 లక్షల జరిమానా విధిస్తూ సిద్దిపేట ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వై.జయప్రసాద్ బుధవారం తీర్పు చెప్పారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సిద్ధిపేట జిల్లా కోహెడ మండల పరిధిలోని నకిరేకొమ్ముల మధిర గ్రామం పరివేద గ్రామానికి చెందిన గట్టు కృష్ణస్వామి కూతురు(వయసు 21 సంవత్సరాలు) 2012 డిసెంబర్ 17వ తేదీన తెల్లవారుజామున నాలుగు గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికినా ఎలాంటి జాడ కనబడలేదు. మరుసటి రోజు అంటే 2012 డిసెంబర్ 18వ తేదీన పరివేద శివారులోని వెల్దండ సాయిలు పత్తి చేనులో చనిపోయి ఉన్నదని తెలియడంతో గట్టు కృష్ణస్వామి వెళ్లి పరిశీలించాడు. తన కూతురు వేసుకున్న ప్యాంట్ తో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసి చంపినట్లుగా ఉండడంతో కోహెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. అప్పటి హుస్నాబాద్ సీఐ తిరుమలేశ్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. వివిధ కోణాల్లో విచారణ జరిపారు. విచారణలో భాగంగా కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం నవాబు పేట గ్రామానికి చెందిన పింగళి నరేందర్ రెడ్డి(45) అనే నిందితుడిని పట్టుకొని విచారించగా అత్యాచారం చేసి హత్య చేశానని నేరం ఒప్పుకున్నాడు. దీంతో అతడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపారు. తదుపరి పరిశోధన లో భాగంగా హుస్నాబాద్ సీఐ సదన్ కుమార్ సాంకేతిక నివేదికలు(టెక్నికల్ రిపోర్ట్స్) వచ్చిన తర్వాత పరిశోధన పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేశారు. చార్జిషీటు వేయడంతో అప్పటి నుండి సిద్దిపేటలోని ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో విచారణ సాగింది. హుస్నాబాద్ ఏసీపీ సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ గంగరాజు కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను చైతన్య పరిచారు. విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి వై.జయ ప్రసాద్ నిందితుడైన పింగళి నరేందర్ రెడ్డికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1.5 లక్షల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. నిందితుడికి శిక్ష పడేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మ రాములు తన వాదనలు వినిపించారు. సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, కోర్టు కానిస్టేబుల్, శివ ప్రసాద్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాసరెడ్డి, లోకేశ్ కీలక పాత్ర పోషించారని సిద్ధిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరం చేసిన నేరస్తులకు శిక్ష పడినప్పుడే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. నేరస్తులు చట్టం నుండి తప్పించుకోలేరని చెప్పారు. కేసు ఇన్వెస్టిగేషన్ పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందిని అభినందించారు. త్వరలో వారికి నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పలు కుటుంబాలను పరామర్శించిన కొండూరి

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన శివంది పెద్ద లక్ష్మయ్య కొడుకు శివంది రాజు కు ఇటీవల కాలుకు గాయం కావడంతో నేడు వారినీ నాఫ్కాబ్ చైర్మన్ కోడూరు రవీందర్ రావు వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారూ ఆయన అతనికి మరిగైన వైద్యం తీసుకోవాలని తెలుపుతూ దాని కోసం సహాయం అందిస్తానని తెలిపారు అనంతరం కొత్తపల్లి గ్రామంలో జోగి సంతోష్ కుమార్ తండ్రి ఇటీవల మరణించగా నేడు వారి తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ



సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఐలేని నర్సింగరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ రమేష్, సివంది దేవేందర్, మాజీ ఎంపిటిసి ఎగదండి



స్వామి, గోగు లింగం యాదవ్, గంద్యడపు రాజు, గడ్డి హరీష్, ఇరిగి సందీప్ పాపగారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యవారిపేట, రాంపురం, ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం.... డాక్టర్ యోషిత

**వాజేడు తెలంగాణ పత్రిక సెప్టెంబరు 10.**

ఈరోజు పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మాత శిశు సంచార వైద్యాధికారి డాక్టరు యోషిత ,గారి ఆధ్వర్యంలో అయ్యవారిపేట మరియు రాంపురం గ్రామాలలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది అయ్యవారిపేట, గ్రామంలో 40 మందిని రాంపురం ,గ్రామంలో 30 మందికి పరీక్షలు నిర్వహించి చికిత్స చేయడం జరిగినది నలుగురు జరపీడుతులు నమోదు కావడం జరిగినది వారికి ఎటువంటి మలేరియా నిర్ధారణ కాలేదు ఎనిమిది మంది గర్భవతులను పరీక్షించి సుఖ ప్రసవం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు తెలియజేయడం జరిగినది డాక్టరు యోషిత ,మేడం గారు మాట్లాడుతూ వాతావరణ మార్పులు, తేమ వాతావరణం ఉన్నందువలన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ కాశి చల్లార్చిన నీళ్లు తాగుతూ, వేడివేడి ఆహార పదార్థాలు తీసుకుంటూ ఉండవలెనని తెలియజేశారు డెంగ్యూ మలేరియా వంటి కీటక జనిత వ్యాధుల భారి నుంచి రక్షించుకొనుటకు దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మన ఇంటి ఆవాసాలు దోమలకు నివాసాలు కావద్దని తెలియజేయడం జరిగినది జీవనశైలిలో వచ్చిన మార్పుల వలన ముఖ్యముగా ఒత్తిడితో కూడిన జీవన విధానం ఉన్నందువలన అసంక్రమిత వ్యాధులు అయిన బిపి మరియు షుగర్ వ్యాధులు వస్తున్నాయి కనుక ప్రతిరోజు అరగంట



శారీరక శ్రమ ఉండవలెనని, సానుకూల దృక్పథంతో ఉండవలెనని, ప్రతిరోజు ఆరు గంటలు తప్పనిసరి నిద్ర ఉండవలెనని, సమతుల ఆహారం తీసుకోవాలని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో HEO వేణుగోపాలకృష్ణ, PHN సంగీత గారు, నర్సింగ్ ఆఫీసర్ అనూష గారు, శ్రీను గారు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఎస్ ప్రిన్స్ మెడికల్ హాల్ ప్రారంభోత్సవం

**-ప్రారంభికులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 10 .**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎస్ ప్రిన్స్ మెడికల్ హాలును ఘనంగా స్థానిక ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభోత్సవం చేసినారు,మీడియా ద్వారా షాపు ఓనర్ గుండాల శ్రీకాంత్ మాట్లాడుతూ వలిగొండ మండల పరిసర గ్రామాలకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల టాబ్లెట్లు మెడిసిన్ మా షాపులో



లభించునని కస్టమర్లు మండల ప్రజలు గమనించాలని కోరినారు,షాపు ప్రారంభోత్సవంలో మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ మాజీ ఎంపీపీ రమేష్ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి గుండాల సత్యనారాయణ గుండాల శ్రీకాంత్ గుండాల మల్లేశం గుండాల వెంకటేశం గుండాల శ్రీను గుండాల శ్రీనివాస్ గుండాల సాయిరాం గుండాల లావణ్య గంధ మల్ల గోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధ మల్ల నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు బోడిగి నరసింహ మాజీ సర్పంచ్ గంధం మల్ల దానయ్య మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**కామారెడ్డి ,సెప్టెంబర్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలు ఈ నెల 15న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పరిశీలించి, పోలీసు అధికారులకు సూచనలు చేశారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతం, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు, వీ ఐపీ రాకపోకల మార్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం పర్యటనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణ, వీ ఐపీ రాకపోకలు, భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాల్లో సైన్ బోర్డులు, దిశా సూచికలు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి విభాగంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్సై తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులతో సమీక్షా మరియు పథకాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలి

**-తుమ్మల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ అధ్యక్షులు**

**తెలంగాణ పత్రిక వలిగొండ:-సెప్టెంబర్ 10.**

మండల పరిషత్ కార్యాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండల అభివృద్ధి కోసం అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు అధికారులతో పాటు కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతో సమీక్ష నిర్వహించారు కాంగ్రెస్ నాయకులకు ఎలాంటి ప్రోటోకాల్ లేకున్నా వారు సమీక్ష కార్యక్రమంలో పాల్గొనడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించారు ఇది ప్రజాస్వామ్య దేశం చట్టాలను అతిక్రమించి కాంగ్రెస్ నాయకులు సమీక్ష కార్యక్రమంలో పాల్గొనడం దుర్మార్గమైన చర్య గతంలోనూ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ లోను మరియు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ కార్యక్రమంలోను మరియు రేషన్ కార్డుల పంపిణీ లోను సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలోనూ ఎలాంటి అర్హత లేకున్నా కాంగ్రెస్ నాయకులు వీటిని ప్రారంభించడం జరిగింది రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనర్హులు ప్రారంభిస్తే అడ్డుకుంటామని



హెచ్చరించారు ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ ఉన్నవారికే అధికారులు పంపిణీ కార్యక్రమాలు చేయించాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి హెచ్చరించారు

## జిల్లా మేకు దెబ్బ గౌడ సంఘం అధ్యక్షులుగా లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్ నియామకం

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10**



రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్ నియమింపబడ్డారు అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో గౌడ హక్కుల సమస్యలకై నిరంతరం పోరాడుతనని గౌడు కులస్తుల ఐక్యత కోసం ముందుంటానని నా మీద నమ్మకంతో నాకు ఇంత పెద్ద బాధ్యతలు ఉంచినటువంటి రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్ డే

**-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**-సందడి చేసిన విద్యార్థులు**




**సదాశివనగర్, సెప్టెంబర్10(తెలంగాణ పత్రిక):**

సదాశివనగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటపాటలతో విద్యార్థులు హెూరెత్తించారు.ఈ కార్యక్రమానికి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సందర్భంగా మాట్లాడుతూ సెకండియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఫస్ట్ ఇయర్ విద్యార్థులు మంచి మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్‌లను సాధించాలని సూచించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యూసెఫ్,రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ,స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ సింగం శ్రీనివాస్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భూదేవి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## “ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం



**సదాశివనగర్, సెప్టెంబర్10(తెలంగాణ పత్రిక):**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని సదాశివనగర్ మండల రజక సంఘ సభ్యులు అన్నారు.ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఐలమ్మ తెలంగాణ ఉద్యమంలో చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు.మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ఒక నిదర్శమని అన్నారు.రజక సంఘం అధ్యక్షుడు కొత్త ఇంటి నర్సింలు,ఇస్త్రీ రాజయ్య,సభ్యులు పొన్నం రాజయ్య,దుబ్బాక ఆశన్న,బంధాల రాజు,బాయ్కాడి సాయిలు,సాయిలు,జి.రాజయ్య,నడిపొల్ల సాయిలు,పున్నం లింగం,ఉడతల సాయిలు,ఎంపేట సాయిలు,ఏం పేట హనుమాన్లు,ఉడతల గణేష్,నడిపి సాయిలు,నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం బిల్లులివ్వాలని ఎమ్మార్పీఎస్ నేత సంపత్ డిమాండ్

**నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక)**



సీఎం రేవంత్ సారూ.. ఒక్కసారి ఈ విషయంపై దృష్టి పెట్టండి.. బెస్ట్ అవైలబుల్ స్కీ కింద ఏవైతే స్కూల్స్ ఉన్నాయో గత మూడు సంవత్సరాల నుండి వాటికి బిల్స్ రావడం లేదని వెంటనే వాటిని మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ నేత డిచ్ పల్లి మండల అధ్యక్షుడు సంపత్ డిమాండ్ చేశారు.. బిల్లులు రాకపోవడం వల్ల స్కూల్స్ యజమాన్యాలకు పిల్లల తల్లిదండ్రులకు ఇబ్బందికరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వము బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు ఇవ్వలేదనీ గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చి రెండేళ్లు అవుతున్నా ఈ నిధులు రాకపోవడం పట్ల సంపత్ ఆక్షేపించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాకు చెందిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దీనిపైన స్పందించి దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వెంటనే విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే స్కూల్ పిల్లలకు చాలా ఇబ్బందిగా మారుతుందని చెప్పుకొచ్చారు..ది

## సాయుధ పోరాట యోధురాలు, తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

**వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,10(తెలంగాణ పత్రిక):**



వెల్దుర్తి మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం నాయకులు నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూస్వాములపై పోరాటం చేసి భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ రాష్ట్ర విముక్తి కోసం పోరాటం చేసిన యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారుఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సిపిఎం నాయకులు గౌరీ లక్ష్మణ్ ,సాయిలు , బాలయ్య మరియు హమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నూతనకార్యవర్గం ఎన్నిక





**యాదాద్రి, తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

తెలంగాణ సాంస్కృతిక సారథి యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గం ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాచకొండ రంగన్న ప్రధాన కార్యదర్శిగా బోనాల నరేందర్, సహాయ కార్యదర్శి గా రాములు కోశాధికారిగా సూడి లావణ్య ఉపాధ్యక్షులుగా యాట సంధ్య ముఖ్య సలహాదారులుగా జి లింగస్వామి తాటిపాముల శంకర్ ఎం సురేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.ు

## విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదు....బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**ఆమనగల్లు సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక**

విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదు, విద్యార్థులను జీవితాల్లో వెలుగును నింపే ఉపాధ్యాయులు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయల దినోత్సవాని ప్రధానోపాధ్యాయురాలు డా, నసీం సుల్తానా అధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలలతో శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్ధమయ్యేందుకు భోధనోపకరణాలు చాలా ఉపయోగపడతాయన్నారు. సమాజంలో అత్యంత గౌరవప్రదమైనది అందరి మన్ననలు పొందేది ఉపాధ్యాయ ఉద్యోగమేనని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు బడుల్లోనే రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం మండలంలో ఎక్కువ మంది కొత్త ఉపాధ్యాయులే ఉన్నారని వారందరూ ఎంతో ఉత్సాహంగా తమ తమ విధులను నిర్వర్తిస్తున్నారని కొత్తగా వచ్చిన టీచర్లకు కితాబిచ్చారు. ఉపాధ్యాయులు క్రొవ్వొత్తులాంటి వారని, తను కరుగుతూ విద్యార్థి జీవితాల్లో వెలుగును నింపే పవిత్రమైన వృత్తిలో కొనసాగుతు విద్యార్థులకు శ్రద్ధగా బోధించాలని సూచించారు. విద్యతోనే ప్రతి ఒక్కరూ రాణించటం జరుగుతుందని. విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదని ఆయన కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ మాజీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, బిజెపి నాయకులు శేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కేశవులు, శేఖర్ వెంకటరెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రీదేవి, ప్రసూన, పూర్ణమా ఆదర్శరావు, చంద్రకళ నాగజ్యోతి, అనితా, శోభారాణి, బాలక్రిష్ణ, లావణ్య, హాక్రిష్ణ విద్యర్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న జంగమ్మర్రి - మామ్డాపూర్ రోడ్ పునరుద్ధరణ



**కామారెడ్డి ,సెప్టెంబర్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా జంగమ్మర్రి నుండి మామ్డాపూర్ వరకు ఆర్ అండ్ బి రహదారి ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల కారణంగా దెబ్బతింది. రహదారి పైభాగం కొట్టుకుపోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ ఎస్డిఆర్ఎఫ్/ఎన్డిఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో రహదారి మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రాబోయే రోజుల్లో రహదారిని పూర్తిగా పునరుద్ధరించి రాకపోకలకు అనుకూలంగా మార్చే చర్యలను ఆర్ అండ్ బి అధికారులు చేపడుతున్నారు.

# బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

**-పెత్తందార్లకు సింహస్వప్నం..**
**-తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరు కుమార్**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక )**

అణచివేత, దమనకాండలపై ధిక్కార పతాకాన్ని ఎగురవేసిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు..! తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి (చిట్యాల) ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే భూమి కోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం అని కమ్యూనిస్టులు చెప్పే సిద్ధాంతం ఒక కులవృత్తి చేసుకునే మహిళ ద్వారా ఉద్భవించిందంటే నమ్మగలరా? స్త్రీలంటే చిన్నచూపు చూసేవారందరికీ చాకలి ఐలమ్మ పోరాటం కనువిప్పు కలిగించింది. పోలీసులను, దేశ్ముఖ్లను ఎదిరించి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో తన పేరును లిఖించుకున్న వీరమాత చాకలి ఐలమ్మ. ఈ పోరాటం తర్వాతే నిజాంకు, దేశ్ముఖ్ల ఆగడాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం పురుడుపోసుకుంది.భూస్వాములు, పెత్తందార్లకు ఆమె సింహస్వప్నం. దున్నేవాడికే భూమి కావాలని, వెట్టిచాకిరి నుంచి పేదలకు విముక్తి క ల్పించాలని నినదించిన వీరనారి చాకలి ఐలమ్మ. నాటి నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబాటు చేసి ప్రజలను ఉద్యమంలోకి తీసుకొచ్చిన ఐలమ్మ సా యుధ రైతాంగ పోరాటంలో వీరోచితంగా పోరాడింది.ఉమ్మడి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురంలో నిరుపేద చాకలి కుటుంబంలో జన్మించిన ఐలమ్మకు పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో వివాహమైంది.



నాడు కులవృత్తితో పిల్లలను పోషించలేని స్థితిలో మల్లంపల్లికి చెందిన కొండల్రావు తల్లి జయప్రదాదేవి వద్ద బీడు భూమిని కౌలు కు తీసుకొని వ్యవసాయం చేసింది. చాకలి ఐలమ్మ. ఆమె తల్లి ఒరుగంటి మల్లమ్మ, తండ్రి సాయిలు. ఐలమ్మకు చిన్నతనంలోనే పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో బాల్యవివాహం జరిగింది. ఈ దంపతులకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరి కులవృత్తి అయిన బట్టలు ఉతకడం ద్వారా జీవనం సాగించేవారు. అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా వ్యవసాయం చేయాలని ఈ కుటుంబం నిర్ణయించుకుంది. పాలకుర్తి సమీపంలోని మల్లంపల్లికి చెందిన ఉత్తంరాజు జయప్రదాదేవి వద్ద 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సేద్యం చేయడం ప్రారంభించారు ఐలమ్మ దంపతులు. ఉత్తంరాజు జయప్రదాదేవిది దొరల కుటుంబం. అయితే, స్థానికంగా ఉన్న పోలీస్ పటేల్ వీరమనేని శేషగిరిరావు కుటుంబానికి, ఐలమ్మ కుటుంబానికి మధ్య ఘర్షణ తలెత్తింది.అదే సమయంలో ఆ ప్రాంతంలో ఆంధ్ర మహాసభ అనే సంఘం ఏర్పడింది. అందులో ఐలమ్మ సంఘ సభ్యురాలిగా చేరింది. ఇవన్నీ నచ్చని పోలీస్ పటేల్ శేషగిరిరావు, ఐలమ్మను తన పొలంలో పని చేయమని ఒత్తిడి తెచ్చారు. అందుకు ఐలమ్మ నిరాకరించడంతో పటేల్ విస్నూరు దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు. ఐలమ్మకు కమ్యూనిస్టులతో సంబంధాలు ఉన్నాయని రామచంద్రారెడ్డికి పోలీస్ పటేల్ శేషగిరిరావు చెప్పడంతో, ఐలమ్మ కుటుంబంపై, కమ్యూనిస్టు నేతలతోపాటు కేసు పెట్టారు. అయితే న్యాయస్థానం ఈ కేసును కొట్టివేసింది. న్యాయస్థానంలో జరిగిన అవమానంతో రగిలిపోయిన పటేల్ శేషగిరిరావు, దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి.. ఐలమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బకొట్టి లొంగదీసుకోవాలని కుట్ర చేశారు. పోలీస్ పటేల్ సాయంతో రామచంద్రారెడ్డి, ఉత్తంరాజు జయప్రదాదేవి భూమిని తన పేరు మీద రాయించుకుని, భూమి తనదేనని, తన భూమిలో పండించిన ధాన్యాన్ని తీసుకుపోవడానికి తన మనుషులను ఐలమ్మ భూమిలోకి పంపారు. దీంతో ఆగ్రహించిన చాకలి ఐలమ్మ, రామచంద్రారెడ్డి పంపిన గుండాలపై తిరుగుబాటు చేసింది. రోకలిబండ చేత పట్టుకుని ఆ గుండాలను తరిమికొట్టింది. చాకలి ఐలమ్మ రామచంద్రారెడ్డిపై చేసిన తిరుగుబాటు తెలంగాణ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిగా నిలిచింది. ఈ భూపోరాటం మొదలై, సాయుధ పోరాటానికి దారి తీసింది. నిజాం తొత్తులుగా ఉన్నవారి వద్ద నుంచి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగింది. ఈ సంఘటన తర్వాతే 'భూమి కోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం' అనే నినాదం ఉద్భవించింది.

**చాకలి ఐలమ్మ పోరాట ఫలితాలు ఇవే**

ఉత్పత్తి కులంలో పుట్టిన చాకలి ఐలమ్మ ధైర్యంగా విస్నూరు దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డిపై చేసిన భూపోరాటం తెలంగాణ చరిత్రలో మర్చిపోలేని సంఘటనగా నిలిచింది. భూస్వామ్య వ్యవస్థలోని ఓ బలమైన నాయకుడిపై ఒక సామాన్య మహిళ చేసిన పోరాటంగా గుర్తింపు పొందింది. చాకలి ఐలమ్మ ధైర్యంతో అనేకమంది మహిళలు, ఉత్పత్తి కులాల వారు భూపోరాటంలో భాగస్వాములయ్యారు. తెలంగాణ తొలి భూపోరాట వీరురాలిగా చాకలి ఐలమ్మ పేరు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో లిఖితమైంది..చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటం ముగిసిన తర్వాత నిరాడంబర జీవితాన్ని గడిపారు. 10సెప్టెంబర్ 1985న ఆమె మరణించారు. ఆమె జయంతి, వర్ధంతిలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ తెలంగాణ అమరులను గుర్తు చేసుకునేలా ఘనంగా నిర్వహిస్తోంది

# బాసర ఆర్జీయూకేటీ అభివృద్ధికి చర్యలు: మంత్రి జూపల్లి

**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక**

బాసర ట్రిపుల్ ఐటిని (ఆర్జీయూకేటీ) మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం బాసర పర్యటనలో భాగంగా మంత్రి క్యాంపస్ను సందర్శించి, సుమారు రూ.1.7 కోట్ల విలువైన మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు. విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వాలన్నారు. భరతనాట్యం, కూచిపూడి, సంగీతం, సాహిత్యం వంటి విభాగాల్లోనూ విద్యార్థులు రాణించాలని పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటికి అవసరమైన నిధులు సమకూరుస్తామని తెలిపారు. విద్యార్థులకు సమస్యలకు సానుకూలంగా స్పందించిన మంత్రి, పరిష్కరించగలిగిన వాటిని వెంటనే చర్యలు తీసుకుంటానని, మిగతావి సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి







తీసుకెళ్తానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. సమస్యలు సహజం.. అధిగమించాలి. నేటి యువత చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మంత్రి. జీవితంలో ఒడిదొడుకులు సహజమని, విఫలమైతే ఆగిపోవడం కాదు.. మళ్లీ లేచి నిలబడాలంటూ విద్యార్థులను ప్రేరేపించారు. మొబైల్ ఫోన్లలో మునిగితేలుతూ విలువైన సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. పండగలు, ఆటపాటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు. బాసర ట్రిపుల్ ఐటి సాంస్కృతిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.1 కోటి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులతో భోజనం చేసి, కొత్త యూని ఫామ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని విభాగాల్లోనూ నాణ్యమైన విద్య, వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు అగ్రగామి సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలతో దెబ్బతిన్న పాల్వంచమ్మర్రి - జంగమ్మర్రి రోడ్ పునరుద్ధరణ పనులు

**కామారెడ్డి ,సెప్టెంబర్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా పాల్వంచమ్మర్రి నుండి జంగమ్మర్రి వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల కారణంగా దెబ్బతింది. ముఖ్యంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న మోరమ్ కొట్టుకుపోవడంతో రహదారి బలహీనమైంది. వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్, ఎస్డిఆర్ఎఫ్/ఎన్డిఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో రహదారి మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రాబోయే రోజుల్లో రహదారిని పూర్తిగా పునరుద్ధరించి రాకపోకలకు అనుకూలంగా మార్చే చర్యలు అధికారులు చేపట్టారు బుధవారం ఈ పనులను ఈఈ పంచాయతీరాజ్ మోహన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ చర్యల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com